లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్
వైజాగ్ • విజయవాడ • విజయనగరం
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ
తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం
గోపాలపట్నం • ఒంగోలు • నరసారావుపేట
హైదరాబాద్

epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 195, పేజీలు : 12 వెల : 8.00





డబ్బు చాలా విలువైనది.. వృథా చేయకండి!

మార్కెట్‌లోనే అతి తక్కువ తరుగుకు బంగారు నగలు కొనండి.
తరుగులో 1% అధికంగా ఇచ్చినా.. గ్రాముకు రూ.50 వృథా అవుతుంది!

హెచ్చరిక 1

గ్రాముకు రూ.50, 100, 200 తగ్గింపు వంటి ఆఫర్లకు అర్థం ఏంటి?

మోసపోకండి! అన్ని చోట్ల బంగారం ధర ఒకటే. 'గ్రాముకు తగ్గింపు' అని చెప్పి, తరుగును 4% లేదా 5% పెంచి విక్రయించే మోసపూరితమైన పనే ఇది.

హెచ్చరిక 2

ఉచితాలు ఎందుకు ఇస్తున్నారు?

కుక్కర్, ఇంటి వస్తువులు వంటి ఉచితాలను ఇవ్వడానికి కారణం అధిక తరుగు నుంచి మిమ్మల్ని పక్కదోవ పట్టించే ప్రయత్నమే! కానీ, మీ దృష్టిని మరల్చకండి! ఎవరూ ఏదీ ఉచితంగా ఇవ్వరండి! మీ వద్ద డబ్బులు తీసుకునే ఆ ఉచితాలను ఇస్తున్నారు.


వస్తువులు అమ్మేందుకు ప్రకటనలు ఇచ్చేవారి మధ్య, మీరు డబ్బులు ఆదా చేసేందుకు ప్రకటన ఇస్తున్నా.

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

మా వద్ద తరుగు మాత్రమే!
ఏ నగకూ మజూరి లేదు!
ముఖ్యమైన సూచన!

ఇది కేవలం ఓ ప్రకటనగా మాత్రమే అనుకోకండి. ఓ ముఖ్యమైన హెచ్చరికగా భద్రపరచుకోండి. నగలు కొనేటప్పుడు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

స్థలాభావం కారణంగా నగలను చిన్నవిగా చూపించాం. నేరుగా, మరింత స్పష్టంగా చూసేందుకు లలితా జ్యువెల్లరి షోరూంకు మిమ్మల్ని మనసారా ఆహ్వానిస్తున్నాం.




ఇది మా షోరూంలోని నగల శ్రేణిలో ఓ చిన్న భాగం మాత్రమే! మా వద్ద ఉన్న అన్ని రకాల నగలు ఇదేవిధంగా, మార్కెట్‌లోనే తక్కువ తరుగుకు లభిస్తుంది!

లక్షలాది డిజైన్లు!


ఇతర షోరూంవాళ్ల కన్నా మీ డబ్బుకు న్యాయమైన, అధికమైన విలువను కల్పించాలనే విషయంలో నేను చాలా దృఢనిశ్చయంతో ఉన్నా.
తరుగు తక్కువగా ఉన్నప్పుడే, ఇచ్చే డబ్బుకు అధికమైన బంగారం మీకు లభిస్తుంది.
8.99 %
9.99 %
9.99 %
9.99 % Casting Finger Ring
9.99 % Casting Finger Ring
9.99 % Casting Drops
9.99 % Casting
9.99 % Casting
9.99 % Casting
9.99 % Casting
9.99 % Casting
9.99 % Kasu Necklace
9.99 % Kasu Mala
9.99 % Black Beads
9.99 % Black Beads
9.99 % Black Beads
10.99 % Black Beads
10.99 % Black Beads
10.99 % Black Beads
10.99 % Vanki with Precious Stone
10.99 % Vanki with Precious Stone
10.99 % Vanki with Precious Stone
10.99 % Vanki with Precious Stone
10.99 % Vanki with Precious Stone
10.99 %
11.99 % Black Beads
11.99 % Black Beads
11.99 % Udupi Design
11.99 % Udupi Design
11.99 % Udupi Design
11.99 % Udupi Design
12.99 % Black Beads
12.99 %
12.99 %
12.99 %
12.99 %
12.99 %
12.99 %
12.99 %
12.99 %
12.99 %
12.99 %
12.99 %
12.99 % Patchi Work
12.99 % Patchi Work
12.99 % Nagas
15.99 % Precious Ruby Emerald
15.99 % Precious Ruby Emerald
11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!
బంగారం ధర పెరిగినా, తగ్గినా ఆదాయం మీకే!
ఏ నగ అయినా కానీ 100% తరుగు లేదు
ఒకనెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో 50% బోనస్ కలదు
చిన్న వాయిదాలు: రూ.1000 / రూ.1500 / రూ.2000 రూ.2500 / రూ.5000 / రూ.10000
11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!
ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!
100% V.A. లేదు!
5 నుంచి 11 నెలలలోపు ఎప్పుడైనా ఈ పథకాన్ని ముగించుకుని లబ్ధి పొందొచ్చు!
పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
ఇండియాలోనే అతి తక్కువ ధరకు అందిస్తున్నాం.
మరింత అందంగా మెరిసే స్వచ్ఛమైన వజ్రాభరణాలు !
నాణ్యత సర్టిఫికెట్
షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.
కలర్ & క్లారిటి
E-F కలర్‌గ్రేడ్ మరియు VVS క్లారిటి వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.
ఎక్స్ఛేంజ్ పాలసి
వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, నగదుగా, బంగారు నగలుగా అయితే 85% బైబ్యాక్.
90%
వెండి వస్తువులకు తరుగు లేదు!
Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్
www.lalithaajewellery.com
వైజాగ్: 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001.
విజయవాడ: 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133.
విజయనగరం: 68-8-64,64/1,65,66, ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922 - 256123.
రాజమహేంద్రవరం: 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799 / 91331 17666.
కాకినాడ: 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. శ్రీకాకుళం: 8-12-8, గొర్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799.
గోపాలపట్నం: 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550. అనంతపురం: 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
ఒంగోలు: 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405.
నరసారావుపేట: 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123.
BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు!



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అమరావతి : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 195, పేజీలు : 12 వెల : 8.00


ఇదొక 'లంచం..మంచం ప్రభుత్వం': కర్ణాటక మంత్రి

సోనియా గాంధీకి మరోసారి కరోనా

9లో

# 'ఉద్యాన' రైతుకు రెట్టింపు రాబడి



## ● ఫ్రూట్‌బౌల్ ఆఫ్ ఇండియాగా ఆంధ్రా ● మల్బరీ సాగుదారుల సమస్యల పరిష్కారం ● కర్నూలులో ఉల్లిసాగుకు ప్రోత్సాహం

**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యానరంగంలో రైతులను ఆదాయాన్ని పెంచే దిశలో వ్యూహాత్మక చర్యలు చేపట్టినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. కొబ్బరికి మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తామన్నారు. దేశంలోనే పండ్ల సాగులో ఏపీకి అసాధారణ గుర్తింపు ఉందన్నారు. దేశంలో ఆంధ్రాకు ఫ్రూట్‌బౌల్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు ఉందన్నారు. అక్టోబరు నుంచి రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం ఆరంభమగుతుందన్నారు. రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతాంగానికి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని కల్పించే దిశలో ప్రభుత్వం వ్యవసాయం, ఉద్యానపంటల సాగులో విప్లవాత్మక మార్పులను తీసుకుని వస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యతతో కూడిన వ్యవసాయం రంగంలో ఉద్యాన పంటల సాగు కుడా కీలకమైందన్నారు. ఈ పంటల సాగులో అత్యధికంగా సన్న, చిన్నకారు రైతాంగమే ఎక్కువగా ఉన్నారు. కుంటలు, అరకుంటలపై ఆధారపడి సాగుచేసుకునే చిన్నపాటి రైతాంగం ఉన్నవారున్నారు. ఎన్ని అటుపోట్లు ఎదురైన వారు ఈ రంగాన్నే నమ్ముకుని ముందుకు సాగుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉండాలన్నారు. వారితో పాటుగా కౌలు రైతులకు మనం అన్ని విధాలుగా సహకరించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడిసాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్ధతుల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. అగ్రి ఇన్‌ఫ్రాలో భాగంగా రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్ధక ప్రయోజన (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను చేపట్టాల్సివుందన్నారు.

ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ,డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం,గౌడౌన్లు,హార్టికల్చర్ ఇన్‌స్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు,ఈ-మార్కెటింగ్,జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్ర పరిధిలోను సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రమోట్ చేయాలని ఈ సందర్భంగా సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు. మిరపసాగు విస్తీర్ణం గణనీయంగా పెంచడంతో పాటుగా, గిట్టుబాటు ధర కల్పనలో చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్ధతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించే దిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కర్నూలు జిల్లాలో ఉల్లిసాగుకు ప్రోత్సహంతో పాటుగా, మార్కెటింగ్ కల్పించాలన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపా ≫11

# దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** తెలంగాణ కాంగ్రెస్‌లో ముదురుతున్న అంతర్గత కుమ్ములాటలను సర్దుబాటుచేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ రంగంలోకి దిగింది. ఇప్పటికే ఇన్‌ఛార్జిగా మాణిక్కం ఠాగూర్ కొనసాగుతుండగా ఇకపై అధినాయకత్వం దక్షిణాది రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా ప్రియాంక గాంధీని నియమిస్తోంది. త్వరలోనే ఎన్నికలు జరగనున్న కర్ణాటకతోపాటు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా ప్రియాంకగాంధీకి ప్రత్యేక బాధ్యతలుకేటాయిస్తూ నిర్ణయించినట్లు పార్టీ వర్గాలుచెపుతున్నాయి. ఇందుకు సంబంధించి పార్టీపరమైన ప్రకటన సత్వరమే వెలువరించనున్నారు. వచ్చే ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే బిజెపి అధినాయకత్వం తెలంగాణలో పాగావేసేందుకు ప్రణాళికలు అమలుచేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్‌సైతం అప్రమత్తం అయింది. అధికారం నిలబెట్టుకుని హ్యాట్రిక్ సాధించేందుకు టిఆర్‌ఎస్ కసరత్తులుచేస్తుంటే తెలంగాణ ఇచ్చిన పార్టీగా అటు బిజెపి, ఇటు టిఆర్‌ఎస్‌కు గట్టిపోటీ ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది.

దీనితో స్వయంగా ప్రియాంకను రంగంలోకి దించుతోంది. పార్టీలోజోష్ తేవడంతోపాటు సమర్థవంతంగా పార్టీని నడిపిస్తారనే నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరిన కొద్దికాలానికే రేవంత్‌రెడ్డికి పిసిసిచీఫ్ బాధ్యతలు అప్పగించారు. కానీ పార్టీలో జరుగుతున్న పరిణామాలు అధినాయకత్వానికి ఎంతమాత్రం నచ్చడంలేదు. ఈపరిణామాలనేపత్యంలోనేరుగా ప్రియాంక గాంధీ ఎంట్రీ ఇవ్వడంద్వారా తిరిగి పార్టీలో జోష్ వస్తుందనే అంచనాలు పెరిగాయి. కాగా కర్ణాటకలోకూడా అధికారం దక్కించుకోవడం కోసం ఇపుడు కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. అదేసమయంలో ఉత్తరప్రదేశ్ ఎన్నికల సమయంలో ప్రియాంకకకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఫలితాలునిరాశాజనకంగా వచ్చాయి. ఇదే అంశాన్ని కొందరు హైకమాండ్ వద్దప్రస్తావించారు. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఇపుడు తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రియాంక ఇన్‌ఛార్జి వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారుతున్నది.

# రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌ల బదలీ


**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ బదిలీలు తక్షణం అమలులోకి వస్తాయంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. హ్యాండ్‌లూమ్స్,టెక్స్‌టైల్స్ డైరెక్టర్‌గా ఉన్న చదలవాడ నాగరాణిని సాంకేతిక విద్యా డైరెక్టర్‌గా బదిలీ చేసారు. పోలా భాస్కర్‌ను సాంకేతిక విద్యా సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలనుంచి రిలీవ్ చేసారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఉన్న ఎంఎం నాయక్‌ను హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ కార్యదర్శిగా ≫11

# నెమ్మదించిన కరోనా వైరస్

## 24 గంటల్లో 15,815 మందికి వైరస్, 44 మంది మృతి

### ఢిల్లీలో మరో మంకీపాక్స్‌కేసు నమోదు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత్‌లో కరోనా కేసులు కొంతమేర తగ్గాయి. వైరస్ తగ్గుముఖం పడుతున్నదని భావిస్తే మరోపక్క మంకీపాక్స్ కేసులు మరింతగా నమోదవుతున్నాయి. న్యూఢిల్లీలో మరొక మంకీపాక్స్ కేసునమోదయింది. నైజీరియా నుంచి వచ్చిన మహిళలో ఈ లక్షణాలు కనిపించడంతో వెంటనే ఆమె ఆసుపత్రిలోచేరింది. ప్రస్తుతం ఆసుపత్రిలోనే ఉండి చికిత్స పొందుతున్నట్లు తేలింది. అలాగే మంకీపాక్స్ వ్యాక్సిన్ తయారీకి భారత్‌లోని ఆరుకంపెనీలు కసరత్తులుచేస్తున్నట్లు తేలింది. ఇందుకోసం డిజిసిఎకు సైతం అనుమతి కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇక కరోనాపరంగా చూస్తే గడచిన నాలుగురోజులుగా 17 వేలకుపైబడిన కేసులు శనివారం నాటికి కొంతమేర ≫11



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.44 కోట్లు

మరణాలు-64.52 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 15,815

మరణాలు - 68

**తెలంగాణలో**

తాజా కేసులు- 440

మృతులు -0



విజయవాడ తిరంగా ర్యాలీలో మూడు కిలో మీటర్ల జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

# కోటి జెండాల పంపిణీ

## విజయవాడలో భారీ తిరంగా ర్యాలీ

**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరం శనివారం త్రివర్ణ పతకమయంగా మారింది. నగరంలోని అన్ని ప్రధాన వీధులను కలుపుతూ వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన దాదాపు 30వేలమంది విద్యార్థులు భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు. జైభారత్, జైభారత్ అంటూ నినాదాలుచేస్తూ చేతిలో మువ్వన్నెల జెండాలు పట్టి విద్యార్థులు ఈ ర్యాలీలో తరలిపోతుంటే నగర ప్రజలు దేశభక్తి పారవశ్యానికి లోనయ్యారు. ఈ ర్యాలీలో అంతర్భాగంగా విద్యార్థులు పలు కూడళ్లలో జాతీయ స్ఫూర్తిని కలిగిస్తూ పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేసి, ప్రజలను ఉత్తేజ పరిచారు. లబ్బీపేటలో ఏర్పాటుచేసిన ప్రధాన వేదికపై రాష్ట్ర మంత్రులు విడదల రజని, జోగి రమేష్, నగరమేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, శాసనసభ్యులు మల్లాది విష్ణు,ఎంఎల్‌సీ రుహుల్లా,ఉన్నతాధికారులు రజత్ భార్గవ్, వై.శ్రీలక్ష్మి, బి.రాజశేఖర్, సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్లు ఎస్.ఢిల్లీరావు, నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్.జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, ఏపీ ఉన్నత విద్య చైర్మన్ హేమచంద్రారెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసారు. తిరంగ వేడుకలను ప్రారంభించారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళిని అర్పించారు.

అనంతరం మీడియాతో పర్యాటక,సాంస్కృతి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌భార్గవ రాష్ట్ర వ్యాప్తంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు పర్యాటక, సాంస్కృతి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ తెలిపారు. ఇందులో భాగంగా కోటి జాతీయ జెండాలను పింఛన్‌దారులకు ఉచితంగా పంపిణీ చేసామన్నారు. విజయవాడ ≫11

# విశాఖ తీరంలో రంగు మారిన ఇసుక



## వాతావరణ మార్పులే కారణం

## ఎయూ భూ విజ్ఞాన శాస్త్ర నిపుణులు

## భయాందోళనలో ప్రజలు

**విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** విశాఖపట్నం అనగానే గుర్తొచ్చేది సాగరతీరం. అందునా ఆర్‌కె బీచ్. నగరానికి వచ్చే పర్యాటకులు సముద్ర అందాలను ఆస్వాదించాలంటే ఆర్‌కె బీచ్‌కు తప్పనిసరిగా వస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులను ఆకర్షించే మొట్టమొదటి బీచ్ ఆర్‌కె బీచ్. ఎప్పుడూ జనసందోహంతో కోలాహలంగా ఉండే ఈ ఆర్‌కె బీచ్‌లో ఇసుక బంగారు వర్ణంలో మెరిసిపోతూ ఉండేది. తాజాగా ఆర్‌కె బీచ్‌లోని ఇసుక నల్లగా మారిపోయింది. సాధారణంగా విశాఖ ఆర్‌కె బీచ్‌లోని ఇసుక నల్లగా మారే స్పాట్‌లు చాలానే ఉన్నాయని ఆంధ్రా యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర విభాగం తెలుపుతోంది. సీజన్ మారినప్పుడు సముద్రంలో బలమైన అలజడి చోటుచేసుకునే నేపథ్యంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయని చెబుతున్నారు. ఆందోళన కలిగించే స్థాయిలో నల్లటి ఇసుక సముద్ర తీరానికి కొట్టుకురావడం వెనుక కారణాలను ఆంధ్రయూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర విభాగం విశ్లేషించింది. సముద్ర వాతావరణాల్లో సంభవించే మార్పులు, అలల ఉధృతి కారణంగా ఇలా నల్లటి ఇసుక మేటలు వేసే పరిస్థితి ఉంటుందని పేర్కొంది. ఇసుక నల్లగా మారటంపై వెనుక రీజన్ ఇదే అని యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర వేత్తలు చెప్తున్నారు. ముఖ్యంగా జూలై నుంచి అక్టోబర్ నెలల మధ్య కాలంలో అలల ఉధృతి ఎక్కువగా ఉండడం వల్ల ఇలాంటి పరిణామాలు సంభవిస్తాయని చెబుతున్నారు. తీరం వద్ద లోతు ఎక్కువగా ఉన్నచోట్ల సముద్రం కోతకు గురవుతుందని, ఇక డ్రెడ్జింగ్ వల్ల కూడా సముద్ర తీరం కోతకు గురవుతుందని ఇలా కోతకు గురయ్యే సమయంలో స్పెసిఫిక్ గ్రాఫిటీ ఎక్కువగా ఉన్న ఇసుక ఎక్కడైతే డిపాజిట్ అవుతుందో అక్కడ ఇసుక నల్లగా కనిపిస్తుందని చెప్తున్నారు. ఇది తీరాల్లో అత్యంత సహజంగా జరిగే ప్రక్రియ అని దీనికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. సముద్ర తీరం వద్ద గాలులు ఎక్కువగా ఉన్నప్పుడు ఆటుపోట్లు అధికంగా ఉన్నప్పుడు హెవెవల్ మినరల్స్ తీరానికి కొట్టుకు వస్తాయని, అవి ఇసుకతో చర్య పొందినప్పుడు ఇసుక నల్లగా మారుతుంది అని చెబుతున్నారు.

**నగరవాసుల ఆందోళన**

విశాఖ సాగరతీరం బీచ్‌లోని ఇసుక రంగు మారింది. నగర పరిధిలోని సుమారు 35 కిలోమీటర్ల సాగరతీరంలో బంగారు రంగులో మెరిసి ≫11



# బంగాళాఖాతంలో అల్పపీడనం

## మూడు రోజుల పాటు భారీ వర్షాలు

**విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, దీని అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల వరకూ విస్తరించి దక్షిణ వైపు వంగి ఉందని దీని ప్రభావంతో ఏపీలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ, వచ్చే 12 గంటల్లో బలపడి వాయుగుండంగా రూపాంతరం చెందే వీలుం ≫11

# సల్మాన్ రష్దీ ఆరోగ్యం విషమం

## ◆ వెంటిలేటర్‌పై చికిత్స ◆ ఆయనపై కత్తితో దాడిచేసిన యువకుడి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** అమెరికాలోని న్యూయార్క్‌లో శుక్రవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం) దుండగుడి కత్తిపోట్లకు గురైన భారత మూలా లున్న వివాదాస్పద రచయిత సాల్మాన్ రష్దీ (75) ఆరోగ్యం విషమంగా వుంది. ఆయనకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు ప్రకటించారు. 20 సెకన్ల వ్య వధిలో 15సార్లకు పైగా కత్తితో రష్దీని పొడిచిన దుండగుడిని న్యూజెర్సీకి చెందిన మతార్ (24)గా గుర్తించారు. ఇతన్ని పోలీసులు అరెస్టు చేశారు. కాగా కత్తిపోట్లకు గురైన రష్దీ ఒక కన్ను కోల్పోయే ప్రమాదం వుందని, చేతి నరాలు తెగిపోయాయని, కాలేయం బాగా దెబ్బతిందని వైద్యులు చెబుతున్నారు. న్యూయార్క్‌లోని చౌతాక్వ ప్రాంతంలో గల ఓ పరిశోధనా కేంద్రంలో ప్రసంగించేందుకు వచ్చిన సాల్మాన్ రష్దీపై మతార్ అనే యువకుడు రెప్ప పాటులో దాడిచేసి 20 సెకన్ల వ్యవధిలో 15సార్లకు పైగా కత్తితో పొడవడం ప్రపంచ వ్యాప్తంగా సంచ లనం రేపింది. వేదికపై రష్దీ వస్తుండగా మతార్ ఒక్క ఉదుటున అక్కడికి



చేరుకుని తన వద్ద వున్న కత్తితో రష్దీపై దాడికి దిగాడు. మొదట ఇదంతా స్టంట్‌గా అందరు భావించినా కత్తిపోట్లకు గురైన రష్దీ కేకలు వేయడంతో వెంటనే అక్కడున్న సభికులు, రష్దీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది దాడికి దిగిన మతార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రష్దీని హెలికాప్టర్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ యన ఒంటి నుంచి రక్తం కారుతునే వున్న దశలో స్పృహలేని పరిస్థితికి చేరుకున్నారు. ఘటనా స్థలంలో రష్దీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఆయనకు ప్రథమ చికిత్స అందించారు. ఆసుపత్రికి వెళ్లిన తరువాత రష్దీకి అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వెంటిలేటర్‌పై వుంచి చికిత్స అందించసాగారు. బుకర్ ప్రైజ్ విజేత అయిన రష్దీ ప్రపంచ వ్యాప్తంగా తన రచనలతో అనేక మంది అభిమానులను సంపాదించారు.

అయితే ఆయన రచించిన శాటనిక్ వర్సెస్ పుస్తకం ముస్లింలను కించప రిచేదిగా వుందని ఆరోపణలు రావడంతో ఇరాన్ సహా అనేక దేశాలకు చెందిన దేశాధినేతలు రష్దీపై మండిపడడంతో పాటు పలు దేశాలకు చెందిన నాయకులు రష్దీని అంతమొందించాలని కోరారు. రష్దీని అంతమొందిస్తే వంద కోట్ల రూపాయలు నగదు ఇస్తామని ఇరాన్ నేతలు అప్పట్లో ప్రకటించారు. ఆయనపై పలుదేశాలు నిషేధం విధించాయి. దీంతో రష్దీచాలాకాలం పాటు అజ్ఞతంలో వెళ్లారు. దాదాపు పదేళ్లుగా బాహ్య ప్రపంచంలో వుంటూ మళ్లీ రచనలు చేయసాగారు. కాగా రష్దీపై దాడికి పాల్పడ్డ మతార్ ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ ≫11



# ఉగ్ర సానుభూతిపరులని నలుగురు ఉద్యోగుల తొలగింపు


**శ్రీనగర్,ఆగస్టు 13:** జమ్ముకాశ్మీర్‌లో తీవ్రవాదుల కార్యకలాపాలపై పాలనా యంత్రాంగం ఉక్కు పాదం మోపుతోంది. తాజాగా ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు గుర్తించిననలుగురిని ప్రభుత్వ ఉద్యోగాలనుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా శాశ్వతంగా తొలగించారు. ఈనలుగురిలో అనుమానిత ఉగ్రవాది బిట్టా కారేట భార్య అస్సా అర్జుమంద్‌ఖాన్, హిజ్బుల్‌చీఫ్ సయ్యద్ సలావుద్దీన్ కుమారుడు సయ్యద్ అబ్దుల్ ముయిద్‌లున్నారు. జమ్ముకాశ్మీర్ లిబరేషన్ ఉగ్రవాది ఫరూక్ అహ్మద్ దార్ అలియాస్ బిట్టా కరాటే భార్య అయిన అర్జుమంద్‌ఖాన్ 2011 బ్యాచ్‌జమ్ముకాశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి. ఆమెతో పాటు ≫11

ఉప ఎన్నికలు వస్తేనే టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతోందని, అందుకే నియోజకవర్గ అభివృద్ధి కోసం తానురాజీనామా చేశానని రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. రాజీనామా చేసి, అదే విషయాన్ని నియోజకవర్గంలో ప్రజలకు తెలియజేస్తూ పర్యటిస్తున్నారు. ప్రతి రోజు ఒక మండలంలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తన వెంట వచ్చే అనుయాయులతో సమావేశాలు నిర్వహిస్తూ ఇదే విషయాన్ని చెబుతున్నారు. తన రాజీనామాతో రాష్ట్రంలో 10లక్షల మందికి పెన్షన్లు రాబోతున్నాయని, గట్టుప్పల్ మండలాన్ని ఇచ్చారని, సిఎంకెసిఆర్ మునుగోడుకు వస్తున్నారని చెబుతున్నారుకాగా, మునుగోడు అసెంబ్లీ ఉపఎన్నికలో బిజెపిఓటమే ప్రధానలక్ష్యంగా సిపిఐ, సిపిఎం పార్టీలుముందుకు సాగనున్నాయి. ఇందుకు అనుగుణంగా వ్యూహాలు రచించాలని నిర్ణయించాయి. ఇప్పటికే వేర్వేరుగా పార్టీకార్యకర్తలతో స్థానికంగా సమావేశాలు నిర్వహిస్తున్నాయి. గతంలో అనేకసార్లు సిపిఐ అభ్యర్థులు మునుగోడునుంచి పోటీ చేసి విజయం సాధించారు. అక్కడ ఆపార్టీకి క్యాడర్, ఓటు బ్యాంకుఉంది, సిపిఎం కూడా కొంతమేరకు ఓటుబ్యాంకు కలిగిఉంది. ఈ నేపథ్యంలో తమ అభ్యర్థిని పోటీకి దింపే విషయంపై ఆలోచనను సిపిఐ పెద్దలు విరమించుకున్నట్లు సమాచారం. పోటీ చేస్తే గెలవగలమా? ఒకవేళ గెలవలేని పరిస్థితిఉంటే ఓట్ల చీలికవల్ల బిజెపికి ప్రయోజనం కలుగుతుందా? అనే కోణంలో మల్లగుల్లాలు పడినట్లు సమాచారం. అయితే గతంలో అనేకసార్లు గెలిచినా అది పొత్తువల్లే సాధ్యమైందని, పూర్తిగా సొంత బలమే కారణం కాదని సిపిఐ నాయకులు కొందరు చెబుతున్నారు. అంతేగాక నియోజకవర్గ పునర్విభజనవల్ల గతంలోఉన్నట్లు ఓటుబ్యాంకు కొంతమేరకు తగ్గింది. అన్నికోణాల్లో విశ్లేషించుకున్న సిపిఐ టిఆర్ఎస్‌కు మద్దతుఇచ్చే అవకాశం ఉందని సమాచారం. ఇలా నియోజకవర్గంలో గెలుపును సాధించేందుకు అన్నిపార్టీల నేతలు వ్యూహరచనలు చేసుకోవడంతో పాటు విస్తృత పర్యటనలు చేయడంపై దృష్టి సారించడంతో మునుగోడు రాజకీయం వేడెక్కింది.

# మునుగోడులో పెరిగిన రాజకీయ వేడి

**వై. నాగేశ్వరరావు**

మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ వేడి పుట్టింది. మునుగోడు ఉప ఎన్నికలో గెలిచి సత్తా చాటాలని అధికార పార్టీ టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలు కూడా భావిస్తున్నాయి. దీనిని మినీ అసెంబ్లీ ఎన్నికల పోరు తరహాలో చూస్తున్నారు. ఈమేరకు అన్ని పార్టీలు ఇప్పుడు మునుగోడు నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ చేశాయి. రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారిన మునుగోడు ఉప ఎన్నికల వేళ, నియోజకవర్గంలో ప్రచారహోరు జోరందుకుంది. ప్రచార ప్రణాళికలు, అభ్యర్థులపై కసరత్తుల్లో పార్టీలు మునిగితేలుతున్న సమయంలో క్షేత్రస్థాయిలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా చౌటుప్పల్‌లో రాత్రికిరాత్రే వెలిసిన గోడపత్రికలు చర్చనీయాంశంగా మారాయి. మునుగోడు ప్రాంతం రాజగోపాల్‌ను క్షమించదంటూ చౌటుప్పల్‌లో వెలసిన పోస్టర్లు ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌మారాయి. కాంట్రాక్టుల కోసం అమ్ముడుపోయిండని, పార్టీ అధినేత్రిని వేధిస్తుంటే ప్రత్యర్థిలో బేరసారాలు ఆడాడంటూ... గుర్తు తెలియని వ్యక్తులు గోడపత్రికలు ముద్రించి పట్టణంలో అతికించారు. రాత్రికి రాత్రే వెలిసిన ఈ పోస్టర్ల గురించి ఇప్పుడు అంతా మాట్లాడుకుంటున్నారు. విపక్షనేతలే ఇలా పోస్టర్లు వేసి ఉంటారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఈనెల 21న అమిత్‌షా సమక్షంలో భారీ సభ ఏర్పాటు చేసి బిజెపి తీర్థం పుచ్చుకునేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మేరకు బిజెపి నేతలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రతి 3 గ్రామాలకు ఓ సీనియర్ ఇన్‌చార్జ్‌గా నియమించి ఉప ఎన్నిక సన్నాహాలు ప్రారంభించారు. ఇదిలా ఉంటే, ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి బహిరంగ క్షమాపణ చెబుతున్నట్లు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతల తిట్లకు బాధ్యత వహిస్తూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రేవంత్ క్షమాపణచెప్పారు. ఇలాంటి భాష వాడటం ఎవరికి మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. చండూరు సభలో కోమటిరెడ్డిపై అద్దంకి దయాకర్ పరుష పదజాలంతో విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అద్దంకి దయాకర్ వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మధ్య పత్రికా సమావేశంలో హోంగార్డు ప్రస్తావన. చండూర్ సభలో అద్దంకి దయాకర్ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెబుతున్నారు. ఇలాంటిభాష వాడటం ఎవరికీ మంచిది కాదని చెప్పారు. తదుపరి అద్దంకి దయాకర్ వ్యాఖ్య



లపై క్రమశిక్షణ కమిటీకి చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తంగా మునుగోడు ఉప ఎన్నికల వ్యవహారం నేతల మధ్య మనస్పర్థలు పెంచేలా ఉంది. వ్యక్తిగత విమర్శలకు దిగి వేడి పుట్టించేలా ఉంది. రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో మునుగోడులో ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. పక్షం రోజుల క్రితమే మునుగోడు రాజకీయ వ్యవహారాలపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పందిస్తూ రాజగోపాల్‌రెడ్డి రాజీనామా కాంగ్రెస్ పార్టీని దెబ్బ తీస్తుందని వ్యాఖ్యానించారు. తాజాగా టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. మునుగోడు ఉపఎన్నికపై జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌తో సిఎం కెసిఆర్ చర్చించారు. ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడారు. గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయనే దానిపై సిఎం కెసిఆర్ పార్టీ నేతలతో ఆరా తీశారు. ఉపఎన్నికలో టిఆర్ఎస్ తరపున ఎవరిని బరిలో దింపితే గెలుస్తారు? ఎవరికి విజయావకాశాలు ఉన్నాయి? అనే వివరాలపైనా ఆరా తీశారు. టిక్కెట్ ఎవరికి ఇచ్చినా అందరు కలిసి కష్టపడి పని చేయాలని, తప్పనిసరిగా మునుగోడు ఉప ఎన్నికలో గులాబీ జెండా ఎగుర వేయాలని నాయకులను సిఎం కెసిఆర్ ఆదేశించారు. కేబినెట్ భేటీకి ముందు కొంత సేపు, తర్వాత ఎక్కువ సేపు మునుగోడు ఉప ఎన్నికపై కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సిఎం కెసిఆర్ మునుగోడుపై నిశ్శబ్దంగానే సాధించాలనే యోచన చేస్తున్నారు. మరోవైపు ఈనెల 21న మునుగోడులో బిజెపి భారీ బహిరంగసభ ఏర్పాటు చేసింది. దీనికి అమిత్‌షా హాజరుకానున్నారు. అయితే, బిజెపి సభకంటే ఒకరోజు ముందే లేదా వీలైతే రెండురోజుల ముందు సభ ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. 19న లేదా 20న భారీ బహిరంగ సభ ఏర్పాట్ల అంశంపై కూడా పార్టీ ప్రతినిధులతో సిఎం కెసిఆర్ ప్రగతి భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారని తెలుస్తోంది. మొత్తంగా మునుగోడు ఉపఎన్నికలో హుజురాబాద్ తరహా ఫలితమే పునరావృతమైతే రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టిఆర్ఎస్‌పై ప్రతికూల ప్రభావం పడేచాన్స్ ఉందనే ఆందోళనలో టిఆర్ఎస్ అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. అందుకే హడావుడి చేయకుండా సైలెంట్‌గా ప్రచారం చేసేలా ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. టిఆర్ఎస్ అభ్యర్థిత్వం ఖరారులో ఎలాంటి అసమ్మతి సమస్యలు రావద్దని ఉద్దేశంతో జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సిఎంతో భేటీ కంటే ముందే స్థానిక నేతలతో సమావేశమయ్యారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మునుగోడు టిఆర్ఎస్‌లో అసంతృప్తులు లేరని చెప్పారు. మునుగోడులో టిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ అభ్యర్థి 50వేల మెజారిటీతో గెలవబోతున్నారని మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, రాజగోపాల్‌రెడ్డి రాజీనామా ప్రకటన వెలువడిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్‌పార్టీ చండూరులో బహిరంగ సభ నిర్వ హించింది. కాంగ్రెస్ పార్టీకి ఆయన రాజీనామా చేయడం తో పార్టీ శ్రేణులు నిరుత్సాహపడకుండా చూసేందుకు రేవంత్‌రెడ్డితో సభ నిర్వహించింది. అయితే మునుగోడులో శనివారం తలపెట్టిన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి దూరంగా ఉన్నారు. ఆయనకు జ్వరం వచ్చిన కారణంగా వెళ్లలేదని తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పాదయాత్ర మాత్రం ఆగ లేదు. తంగడపల్లి మీదుగా చౌటుప్పల్ వరకు సాగి అక్కడ ముగిస్తుంది. 75ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆజాదీ కా గౌరవ్‌యాత్రలో భాగంగా ఆ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేసింది. ఇదిలాఉంటే పార్టీ శ్రేణు లకు భరోసా కల్పించేందుకు టిఆర్ఎస్ రంగంలోకి దిగింది. సిఎం కెసిఆర్ జిల్లా మంత్రిజగదీశ్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిం చారు. జిల్లా, మునుగోడు నియోజకవర్గానికి చెందిన నేతలతోనూ భేటీ అయ్యారు. ఎమ్మెల్యేకు మండలాల వారీగా బాధ్యతలను అప్పగించారు. బిజెపి సభకంటే ముందే సిఎం కెసిఆర్‌తో బహిరంగ సభను నిర్వహించాలని టిఆర్ఎస్ నిర్ణయించింది. ఈనెల 20న లేదా 19వ తేదీనాడే నిర్వహించబోయే సభకు సిఎం కెసిఆర్ హాజరు కానున్నారు. అయితే సభనిర్వహించే ప్రదేశం కోసం శుక్రవారం మంత్రి జగదీశ్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు తదితరులు నారాయణపూర్, చౌటుప్పల్, మునుగోడు మండలాల్లో పరిశీలన చేశారు. ఇదిలా ఉంటే 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ తరపున పోటీచేసి ఓడి పోయిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఈసారి టికెట్ ఇవ్వొద్దంటూ నియోజకవర్గానికి చెందిన ఎంపీలు, మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, జెడ్పీటీసీలు గతంలో మంత్రి కెటిఆర్‌కు లేఖలు రాశారు. దీంతో మంత్రిజగదీశ్‌రెడ్డి రంగంలోకి దిగిరెండు రోజుల కిందటే నియోజవర్గానికి చెందిన ఆయా నేతలందరినీ హైదరాబాద్‌కు పిలిపించుకుని వారితో చర్చించారు. అంతర్గత కుమ్ములాటలు వద్దని, పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వారి కోసం అంతా పనిచేయాలని స్పష్టంచేశారు. ఇది జరిగి రెండు రోజులు గడవకముందే మళ్లీ శుక్రవారం చౌటుప్పల్ మండలం మల్కాపూర్‌లో వారు సమావేశమ య్యారు. కె.ప్రభాకర్‌రెడ్డి తమను ఇబ్బంది పెట్టారని, తమపై కేసులు పెట్టించారని ఆయనకు టికెట్‌ఇస్తే తాము సహకరించబోమని తీర్మానించారు. ఇదే విషయాన్ని అధిష్ఠానానికి తెలియజేయాలని నిర్ణయించారు. ●

# కొత్త రాజకీయం!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో శాశ్వత శత్రువులే కాదు.. శాశ్వత మిత్రులు కూడా ఉండరని చెప్పడానికి తాజా ఉదాహరణ నితీశ్ పాఖ్యానం. నేతలు చాలా తేలికగా తమ పార్టీలను మార్చినట్లు ప్రభుత్వాలు కూడా అంతే తేలికగా తమ కూటములను కూడా మార్చగలవనీ, ప్రజాస్వామ్యంలో చేయలేనిది లేదనీ నిరూపించారాయన. రెండు సంవత్సరాలక్రితం ఒక కూటమితో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఇప్పుడు ఆ కూటమికి విడాకులిచ్చి, కొత్త కూటమితో చేతులు కలిపారు. కూటమిని మార్చడం సరికాదని ఎవరూఅనరు. కానీ ప్రభుత్వంతో ప్రయోగాలు చేయడమే కొంచెం ఆశ్చర్యకరంగా కనిపిస్తుంది. రాజకీయాలలో ఎవరు ఏ కూటమిలో ఉన్నా ఎవరూ కాదనరు. కానీ మార్పిడుల వెనుకస్వార్థ ప్రయోజనాలు పని చేస్తున్నాయా, లేక సైద్ధాంతికత ఏమైనాఉన్నదా? అన్నది పరిశీలించవలసి ఉంటుంది. లాలూయాదవ్ నుంచి తేజస్వియాదవ్ చేతుల్లోకి ఆర్‌జెడి వచ్చిన తర్వాత పార్టీలో కొన్ని మార్పులు జరిగాయి. మొదట ఆర్‌జెడితో జతకట్టిన నితీశ్ కుమార్ గత ఎన్నికలలో ఆ పార్టీతో చెలిమికి స్వస్తి చెప్పి బిజెపితో చేతులు కలిపారు. నిజానికి ఎన్డీయేలోనూ ఆయన కొత్తవారేమీ కాదు. ఒకసారి స్థానికంగా ఆర్జేడి, మరోసారి జాతీయంగా బిజెపి సరసన కూర్చుంటూ బీహార్‌లో తనకు ఎదురులేదని నిరూపించుకుంటున్నారు. ఒక సమర్థుడైన నాయకుడుగా, పాలకునిగా నితీశ్ పేరునుసంపాదించి ఉండడంతో ఏ కూటమితో జతకలిపినా సిఎం పదవి మాత్రం ఆయన్నే వరిస్తూ ఉంది. జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ పాత్ర పోషించాలని ఉవ్విళ్లూరుతున్న నేతలలోఆయన కూడా ఒకరు కావడంతో పావులు ఎప్పుడు ఎటు కదిపినా ఆయన తీసుకొనే ప్రతిచర్యను అందరు గమనిస్తూనే ఉంటున్నారు. గతంలో ప్రధాని పదవిని కాంక్షిస్తున్న నేతగా కూడా కొంతప్రచారం జరిగింది. అయితే బీహార్, పరిసర రాష్ట్రాలను దాటితే ఆయన నాయకత్వంలోని జెడియుకు తగినంత పలుకుబడి లేదని తేలడంతో, ఆ ప్రయత్నాలు ఎప్పటికప్పుడు విఫలమవుతూ వస్తున్నాయి. 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో మెజారిటీ కావాలంటే కనీసం 122 మంది సభ్యుల బలం ఉండాలి. కానీ 2020 ఎన్నికలలో జెడియు 45 సీట్లు మించలేకపోయింది. బిజెపికి 77 సీట్లు రాగా, ఆర్‌జెడికి 80 సీట్లు వచ్చాయి. ఏ పార్టీకి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల బలం లేకపోవడంతో సర్దుబాట్లు ఊపందుకున్నాయి. గతంలో సిఎంగా నితీశ్ కొంత మంచిపేరు ఉండడంతోఆయన్నే నిలబెట్టి ఆటఆడాలని అటు ఆర్‌జెడి, ఇటు బీజెపి కూడా భావించాయి. చివరికి బీజెపి ఎత్తుగడ ఫలించి నితీశ్ సిఎంగా ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ ప్రభుత్వంలో బీజెపికే సంఖ్యాబలం ఎక్కువ. అంటే ఆ పార్టీ చెప్పినట్లు ముఖ్యమంత్రి నడవాల్సిందే. లేకుంటే ప్రభుత్వ మనుగడ కష్టమవుతుంది.



నితీశ్ కుమార్

ఇప్పటి కూటమిలోనూ జెడియు మైనారిటీయే. నితీశ్ మళ్లీ సిఎం అయినా, సంఖ్యాబలం(79) ఉన్నది ఆర్జేడీకే గనుక నిర్ణయాలలో ఆపార్టీ ఆధిక్యతే తప్పక కనిపిస్తుంది. సిఎం పదవిలో కొనసాగడమే తనకు ముఖ్యమని నితీశ్ భావించిన పక్షంలో ఆధిక్యపార్టీ బీజెపి అయినా, ఆర్‌జడి అయినా వాటి ప్రభావం ఒక్కటే. కేవలం 45 సీట్లున్న పార్టీ నేతగా ఆయన సిఎం పదవి చేపట్టడం ఒక ప్రయోగమైతే, కూటమిని మార్చినా అదేప్రయోగం చేయడం ఒకింత ఆశ్చర్యకరమైన విషయమే. బిజెపిని వద్దనుకొని ఆ కూటమితో ఏర్పడిన ప్రభుత్వాన్ని రద్దుచేసుకొన్నారు. గత మంగళవారం(9 ఆగస్టు) ఎన్డీయె సిఎంగా పదవికిరాజీనామా చేసి, బుధవారం సాయంత్రానికి ఆర్జేడి నాయకత్వంలో మహాఘట్‌బంధన్ సిఎంగా మళ్లీ పీఠాన్ని అధిష్ఠించారు. ముఖ్యమంత్రి మారలేదుగానీ, కొన్ని గంటల్లోనే కూటమి ప్రభుత్వం మారిపోయింది. ఓట్లు వేసి ఎన్నుకొన్న ప్రజల తీర్పుతో పనిలేకుండానే ప్రభుత్వాలను ఎలామార్చివేయవచ్చో చెప్పడానికి నితీశ్ ప్రయోగం ఒక చక్కని ఉదాహరణ. ఎమ్మెల్యేగా ఎన్నికైతే ప్రజల మద్దతు ఎంతఉన్నదో తెలుస్తుంది. ఇంతకు ముందు ఏడుసార్లు సిఎం పదవి చేపట్టినా ఒక్కసారి కూడా ఎమ్మెల్యే కాకుండానే ఆయన పీఠాన్ని అధిష్ఠిస్తూవచ్చారు. ఎమ్మెల్సీగా ఎన్నికైనవారు కూడా సిఎం పదవిని చేపట్టవచ్చు గనుక ఆయన ఆ దారిలోనే నడుస్తూ వచ్చారు. 1977లో ఒక్కసారి నలంద జిల్లాలోని హర్నాట్ నియోజక వర్గం నుంచి పోటీ చేశారు గానీ, ఓటమి పాలయ్యారు. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు బిజెపితో జతకట్టినా, లోక్‌సభ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా మోడీని నియమిస్తున్నట్లు 2013లో బిజెపి ప్రకటించడంతో నితీశ్ ఎన్డీయెకు గుడ్‌బై చెప్పారు. ఆర్జేడి, కాంగ్రెస్‌లను కలుపుకొని 2015లో మహాకూటమిని ఏర్పాటు చేశారు. అయితే ఆకూటమిలోనూ ఆయన నిలువలేకపోయారు. 2017లో మహాకూటమి నుంచి బయటకువచ్చి మళ్లీ బిజెపితో చేతులుకలిపారు. ఆ మైత్రి కూడా ఐదేళ్లు దాటకుండానే మళ్లీబిజెపి కూటమినుంచి విడిపోయారు. జెడియు సీనియర్ నేత ఆర్సీపి సింగ్ వ్యవహారం కూడా బిజెపితో నితీశ్ విభేదాలకు కొంతమేర దారి తీశాయని విశ్లేషకులఅభిప్రాయం. 2019లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీచేశారు. అప్పట్లో ఈపొత్తు మంచి ఫలితాలనే ఇచ్చింది. మొత్తం 39 సీట్లు ఎన్డీయే కూటమికే లభించాయి. తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు బలం మరింత తగ్గిపోయినా, ఎన్డీయె ముఖ్యమంత్రిగా మళ్లీ అధికారంలోకివచ్చారు. అయితే కూటమిలో బిజెపిదే ఆధిక్యత కావడం, జెడియు ప్రభావితం చేయగల స్థానం లేకపోవడంతో కూటమిలోమళ్లీ అవే సమస్యలు ఎదురై రెండేళ్లలోనే మళ్లీ బిజెపికి గుడ్ బై చెప్పారు. నిలకడలేని రాజకీయ నేతగా పేరుతెచ్చుకున్న నితీశ్ ఆర్జేడి పొత్తును ఎంతకాలం కొనసాగించగలరన్నదే ప్రస్తుత సందేహం. రెండూ కత్తులే. ఒర ఒక్కటే. ఎంత కాలం ఇముడుతాయో చూడాలి. ●

# ఏళ్ల తరబడి వెంటాడిన విద్వేషం

అమెరికా

**గన్ని మోహన్**

వివాదాస్పద రచయితగా నిషేధానికి గురైన రచయిత సల్మాన్ రష్దీపై హత్యాయత్నం ప్రపంచ వ్యాప్తంగా రచయితలను మేలుకొలిపింది. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న రష్దీపై న్యూయార్క్‌లో జరిగిన ఒక సమావేశంలో పాల్గొన్న సందర్భంగానే ఆయనపై దాడి జరిగింది. హెలికాప్టర్‌లో తరలించి ఆసుపత్రిలో గంటల తరబడి శస్త్రచికిత్సలుచేసినా ఇప్పటికీ ఆయన వెంటిలేటర్‌పై ఉన్నారు. ఆయన రాసిన సతానిక్ వర్సెస్ ఎంతో ప్రాచుర్యం పొందిన సంగతి తెలిసిందే. ఇరాన్‌వంటి దేశాలు ఆయనపై ఫత్వాను కూడా జారీచేసాయి. ముస్లిం దేశాల్లో ఇప్పటికీ ఆయనపై ఆంక్షలు, నిషేధం కొనసాగుతోంది. అయినా కూడా ఆయన తన వైఖరి మార్చుకోలేదు. తన రచనా దృక్పథాన్ని కూడా మార్చుకోలేదు. భారత్‌లో జన్మించిన బ్రిటిష్ అమెరికా పౌరుడు అయిన సల్మాన్ రష్దీ గడచిన 20 ఏళ్లుగా అమెరికాలోనే నివసిస్తున్నారు. మిడ్‌నైట్స్ చిల్డ్రన్‌రచనకుగాను ఆయనకు బుకర్ ప్రైజ్‌కూడా లభించింది. ఆయన 1988లో రచించిన ది సాతానిక్ వర్సెస్ తీవ్రస్థాయి వివాదాల్లో చిక్కుకుంది. ఈపుస్తకం అనంతరం రష్దీని హత్య చేయాలని కూడా ఇరాన్ ముస్లిం మతస్తులకు పిలుపునిచ్చింది. చంపేస్తామన్న బెదిరింపులు కూడా రష్దీకి నిత్యకృత్యం అయ్యాయి. పశ్చిమ న్యూయార్క్‌లోని చౌటౌక్వా సంస్థలో కళాత్మక స్వేచ్ఛపై మాట్లాడేందుకు 75ఏళ్ల రష్దీ హాజరయ్యారు. వేదికపై ఆయన మాట్లాడుతున్న సమయంలోనే ఒక వ్యక్తి వేదికపైకి పరుగెత్తుకుంటూ వచ్చి అతడిపై దాడికి దిగాడు. ఆశ్చర్యపోయిన, సభకు హాజరయిన ప్రజలు తేరుకుని రష్దీని ఆ దుండగుడి నుంచి కాపాడేందుకు యత్నించారు. అప్పటికే అతడు వేదికపై పడిపోయారు. అనుమానితుణ్ణి అదుపులోకి తీసుకున్న న్యూయార్క్ పోలీసులు అతడిని న్యూజెర్సీకి చెందిన24 ఏళ్ల హదీ మటర్ అని నిర్ధారించారు. సభకు హాజరైన వారిలో ఓ వైద్యుడు కూడా ఉండటంతో అత్యవసర సేవలు అందేలోగానే రష్దీకి ప్రాథమిక చికిత్సలు చేసారు. ఈ సంఘటనలో ఆ కార్యక్రమం నిర్వహించిన మోడరేటర్ తలకు కూడా బలమైన గాయం తగిలింది. ముంబయిలోని కాశ్మీరీ ముస్లిం కుటుంబంలో జన్మించిన రష్దీ కొంతకాలం బ్రిటన్‌లో ఉన్నారు. ఆయన రచన ది సతానిక్ వర్సెస్‌లో దైవదూషణ ఉందని కొందరు ముస్లింలు ఆరోపించారు. తెలుగులో సైతాను ప్రవచనాలు అన్న అర్థం స్ఫూరించే ఈ పుస్తకం అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తించింది. పలు దేశాలు అంటే ఇంచుమించుగా ముస్లిం దేశాలన్నీ బహిష్కరించాయి. నిషేధం ప్రకటించాయి.



సల్మాన్ రష్దీ

ఇరాన్ నాయకులు అతడి హత్యకు పిలుపునిచ్చారు. అప్పటి ఇరాన్ అధ్యక్షుడు అయతుల్లా రుహోల్లా ఖొమైనీ అయితే ఏకంగా ఫత్వాసైతం జారీచేసారు. రష్దీని చంపిన వారికి మూడు మిలియన్‌డాలర్ల బహుమతి ప్రకటించారు. ఈ పుస్తకాన్ని అనువదించిన అప్పటి జపాన్ రచయిత హితోషి ఇగరషి 1991లో హత్యకు గురయ్యారు. ఇరాన్‌ప్రభుత్వంతో సంబంధం ఉన్న సంస్థలు రష్దీ హత్యను చేసిన వారికి మిలియన్ డాలర్లు నగదు బహుమతి కూడా ఇస్తామని ప్రకటించాయి. ఇరాన్‌లోని ఫార్స్ న్యూస్‌ఏజెన్సీ, ఇతర న్యూస్ ఔట్లెట్లు 2016లో ఇచ్చిన విరాళంతో రష్దీ తలకు వెలకట్టిన మొత్తం ఆరులక్షల డాలర్లకు పెరిగిందంటే రష్దీపై ముస్లిం దేశాలు ఎంతమేర విద్వేషంతో ఉన్నాయో అర్థం అవుతుంది. ఇరాన్‌ప్రభుత్వం ఖొమైనీపై విధించిన డిక్రీకి దూరంగా ఉన్నా దేశంలో మాత్రం వ్యతిరేకత పెరిగింది. 2012లో పాక్షిక అధికారిక ఇరానియన్ మతపరమైన సంస్థ రష్దీకి 3.3 మిలియన్ డాలర్లకు పారితోషికం పెంచింది. సమయంలో రష్దీ ఆ బెదిరింపును తోసిపుచ్చారని, రివార్డుపై ప్రజలు ఆసక్తి చూపిస్తున్నట్లు ఆధారాలు లేవని రష్దీ మద్దతుదారులు చెపుతూ వచ్చారు. రష్దీకి బ్రిటిష్ రాయల్‌సొసైటీ ఆఫ్ లిటరేచర్ ఫెలోషిప్‌తోపాటు ఉత్తమ నవలకి విట్‌బ్రెడ్ బహుమతి రెండుసార్లు అందుకున్నారు. వీటితోపాటే రైటర్స్ గిల్డ్, జేమ్స్ టైట్ బ్లాక్‌ప్రైజ్, సాహిత్యానికి యూరోపియన్ యూనియన్ ఆరిస్టీయన్‌ప్రైజ్‌లు వంటివి ఎన్నో ఆయన్ను వరించాయి. 1947లో జన్మించిన రష్దీ నవలా రచయితగా మారి ముస్లింలకు తన రచనలతోనే కంటగింపు గా మారిపోయాడు. భావప్రకటనాస్వేచ్ఛకోసం తన రచనలతో 75ఏళ్లలోచేసిన పోరాటం ఒక ఎత్తు అయితే వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సమస్యలు సవాళ్లను అధిగమించి కొనసాగడం మరోఎత్తు. జోసెఫ్ ఆంటోని అనే మారుపేరుతో కూడా కొన్నాళ్లు దేశాలు మారుతూ సురక్షిత స్థావరాలను వెతుక్కొంటూ తిరిగారు. పోలీసు రక్షణ, సురక్షితమైన స్థావరాల్లో ఉంటూ వచ్చిన రష్దీ ఫత్వా జారీ అయిన తర్వాత తొలిసారి లండన్‌లో కనిపించారు. ఆయన ఎక్కడకు వెళ్లాలనుకున్నాఆదేశంలో ముస్లింలు నిరసనలు ఎదుర్కొన్నారు. 2012లో ముస్లింల నిరసనలతోనే జైపూర్ లో జరిగే సాహిత్య వేడుకలకు రావాలని కూడా వెనక్కి తగ్గారు. తన అజ్ఞాత అనుభవాలతో జోసెఫ్ ఆంటోన్ అనే నవలను కూడా వెలుగులోకి తెచ్చారు. వాక్‌స్వాతంత్ర్యంపై ఆయన చేసిన పోరుకుగాను వార్షిక ప్రింటర్ బహుమతిని గెలిచారు. 2015లో రెండేళ్ల ఎనిమిది నెలల 28 రాత్రులు అనే పుస్తకం విడుదలయింది. ఫ్రాంక్‌ఫర్ట్ బుక్‌ఫెయిర్‌లో అత్యంత భద్రత మధ్య పశ్చిమదేశాల్లో వాక్‌స్వాతంత్ర్యానికి ఉన్న ముప్పును గురించి రష్దీ హెచ్చరించారు. 20ఏళ్ల తర్వాత రష్దీ యుఎస్ పౌరసత్వం సాధించుకోగలిగారు. ఈ ఏడాదే బ్రిటన్‌రాణి వార్షికపుట్టినరోజు గౌరవాల్లో రష్దీని కంపానియన్ ఆఫ్ ఆనర్ అని రికార్డుచేసారు. నిత్యజీవితంలో అనునిత్యం అలుపెరగని పోరాటాలమధ్య స్వేచ్ఛ కోసం జీవించిన ఒక రచయిత ఏ స్వేచ్ఛకోసం పరితపిస్తూ మాట్లాడాడో అదేవేదికపై హత్యాయత్నానికిగురి కావడం ప్రపంచ రచయితలను కలవరపరిచింది. ●

# కొత్త ప్రభుత్వం నడుస్తుందా?



**డా.కత్తిపద్మారావు**

భారత రాజకీయాల్లో నేడు గుణాత్మకమైన మార్పు బీహార్‌లో కనిపిస్తుంది. బిజెపి నుండి జె.డి.యు నితీష్‌కుమార్ నాయకత్వంలో విడిపోయి కాంగ్రెస్, సి.పి.ఐ (ఎం.ఎల్), సి.పి.ఎం, సి.పి.ఐ, మజ్లిస్, స్వతంత్రులు కలిసి ప్రభుత్వాన్ని రూపొందించడం బిజెపికి గొడ్డలివేటు. జెడియు, ఆర్జేడీ, కాంగ్రెస్ వామపక్షాల కలయిక బిజెపి మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించే బహుజన లౌకికవాద రాజకీయాలకు పతాకలెత్తడమే. బిజెపి రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించి అటు మహారాష్ట్రలో శివసేనను విడదీసి విచ్ఛిన్న రాజకీయాలను చేసింది. ఇటు తెలంగాణలో కూడా కాంగ్రెస్‌లో గెలిచిన, టి.ఆర్.ఎస్‌లో గెలిచిన అభ్యర్థులను ధనం, పదవి ఎరవేసి తమపార్టీలో చేర్చుకుంటుంది. పరిపాలిస్తున్న పార్టీలను సంక్షోభంలోకి నెట్టివేస్తుంది. బీహార్‌లో కూడా అదే ప్రయత్నం చేయబోయింది. అయితే బీహార్‌లో మతాతీతంగా బలమైన రాజకీయాలు నడుపుతున్నారు. నిజానికి బి.సి.లు హిందువులు కాదు. బౌద్ధులు. నితీష్‌కుమార్, తేజస్వి యాదవ్‌లు కలవడం, కాంగ్రెస్, వామపక్షాలు మద్దతు ఇవ్వడం గొప్ప పరిణామం. భారతదేశంలో బిసిలు, ఎస్సీలు, మైనారిటీలు కలుసుకుంటే మొత్తం అన్నిరాష్ట్రాల ప్రభుత్వాలూ వీరివే. బహుజన రాజకీయాల్లో ఉత్తరప్రదేశ్‌ను విచ్ఛిన్నం చేసింది బిజెపి. అఖిలేష్ యాదవ్‌ను, మాయావతిని విడదీసి, ముస్లింలను నిషేధించి పక్కకు నెట్టారు. అక్కడ మతం పేరుతో, రామాలయాల పేరుతో ఓట్లను సమీకరించింది. బీహార్‌లోని సమీకరణల పద్ధతిలో యుపిలో కూడా మాయావతి, అఖిలేష్ యాదవ్‌లు ఏకమైతే, బిజెపి కుప్పకూలిపోయింది. బిజెపికి నైతిక, సామాజిక, సాంస్కృతిక రాజకీయాలు లేవు. అది మతాన్ని రెచ్చగొట్టి కార్పొరేట్ ఆధీనంలో పాలిస్తుంది. రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి బిసిలకు దళితులకు రావలసిన హక్కుల్ని కాలరాసి మతోన్మాద చర్యలతో హత్య, అణచివేత రాజకీయాలను కొనసాగిస్తుంది. దీన్ని ముందు బీహార్ గుర్తించడం అందునా బిసిలోని యాదవులు గుర్తించడం పెద్ద గుణాత్మకమైన రాజకీయమనవచ్చు. డా.బి.ఆర్ అంబేద్కర్, రామ మనోహర్ లోహియా అణగారిన కులాలని ఏకం చేసి అగ్రకులాల మతోన్మాద రాజకీయాలను కూలదోయాలని చెప్పారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ భారతదేశ సాంస్కృతిక, తాత్విక మూలాలను పట్టిం చుకోవడంలేదు. ముఖ్యంగా రాముణ్ణి, కృష్ణుణ్ణి ముందుకు తేవడం ద్వారా ప్రత్యర్థిని నిర్జరించడం తప్పు కాదనే ఆలోచనలో ఉన్నాయి. భారతదేశంలో బ్రాహ్మణులు, కాయస్తులు, మార్వాడీలు భారతదేశ స్వాతంత్ర్య కాలంలోనే ఏకమయ్యారు. స్వాతంత్ర్యభారత సంపదనంతా రాజ్యాధికారం ద్వారా కొల్లగొట్టే వ్యూహాన్ని రచించారు. అప్పటి నుండి ఇప్పటివరకు దళితులకు, బహుజనులకు రాజ్యాధికారం దక్కకుండా భారత, రామాయణాల్లోని వధ సంస్కృతిని కొనసాగిస్తూ వస్తున్నారు. నిజానికి బిసి కులాలు సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్రలో ఉన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఐదేళ్లు అవుతున్నా బి.సి.ల జనగణన చేయకపోవడంలోనే కుట్ర దాగి ఉంది. ఇప్పటికీ చాకళ్లు, కమ్మర్లు, కుమ్మర్లు, మంగళ్లు, మేదర్లు, యదవగౌడ, పద్మశాలీలు వంటి అనేక కులాలు పేదరికంలో మగ్గిపోతున్నాయి. వారిని హిందువులుగా పిలిచి వారి ఓట్లను బిజెపి తస్కరిస్తుంది. ఈ బి.సి కులాల వృత్తులన్నీ సంక్షోభంలో ఉన్నాయి. బి.సి కులాలకు రాజ్యాధికారంలో జనాభా నిష్పత్తిని బట్టి సీట్లు ఏ పార్టీ ఇవ్వడం లేదు. రాజ్యాధికారం లేకుండా మన సమస్యలు పరిష్కరించబడవని అంబేద్కర్ ఎప్పుడో చెప్పారు. ఇక దళితులపై బిజెపి ఆర్ఎస్ఎస్ నిరంతరంగా జరుపుతున్న దాడులకు అంతు లేదు. దళితులను మనుస్మృతి ప్రకారం నీచ కార్యాలకే ఉపయోగించాలని, అత్యున్నతమైన చదువులకు పనికిరారని ఇతర దేశాలకు దళితుల్ని పంపించే స్కాలర్‌షిప్‌లను రద్దు చేశారు. అన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఎస్సీ రిజర్వేషన్ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదు. కొత్తగా పోస్టులని నింపడం లేదు. దళితులను ఏ కార్పొరేట్ వ్యవస్థా చేర్చుకోకుండా నిరోధించారు. భారతదేశంలోని ఏడు లక్షల గ్రామాల్లో దళితులున్నారు. నాలుగు లక్షల గ్రామాల్లో విద్యుత్ లేదు. నీరు లేదు. స్మశాన భూమి లేదు. రోడ్లు లేవు. దళితులను నిర్భర దారిద్ర్యంలో ఉంచి వారి శరీర, మానసిక వ్యవస్థలను కృంగదీసి వారు పనిచేయలేని స్థితికి కూడా తీసుకొచ్చి వారి జనాభాను ఎంత నిర్మూలించగలిగితే అంత నిర్మూలించాలనేదే ఆర్ఎస్ఎస్ తీర్మానం. ఆర్ఎస్ఎస్, బిజెపి మొత్తం భారతదేశంలో దళితుల సంస్కృతిని, లౌకిక, బౌద్ధికశక్తులను నిర్వీర్యంచేసే సంస్కృతీ ప్రణాళికను కార్పొరేట్ వ్యవస్థతో మిలాఖాత్ అయ్యి నిర్వహిస్తుంది. అగ్నిపథ్ మిలటరీ రిక్రూట్మెంట్ చట్టంలో ఎక్కువ మంది దళిత బహుజన విద్యార్థులున్నారనే వారి నిరోధానికి పథకం వేశారు. మొత్తం భారత దేశంలో సాంఘిక వ్యవస్థని కూల్చివేసి చాతుర్వర్ణ వ్యవస్థను పునః స్థాపించాలనే దూర్వ్యూహంలో భాగంగానే బిజెపి,



**నేడు తమిళనాడులో ఆర్ఎస్ఎస్, బిజెపి పాదం మోపలేనంత బలంగా అక్కడి రాజకీయాలు ఉండటానికి కారణం అక్కడ పెరియార్ వేసిన లౌకికవాద రాజకీయ పునాదే. నేడు కులనిర్మూలన భారతదేశ పునర్‌నిర్మాణ ఉద్యమం జరగాలి. అందుకు రాజ్యాధికారమే కీలకమైన విషయం. మెజారిటీ ప్రజల రాజకీయ ఐక్యతే ప్రధాన సూత్రం. అంబేద్కర్, లోహియా, పెరియార్‌ల రాజకీయ నిర్మాణ సూత్రాలను తప్పక బీహార్ నూతన సమీకరణాల ప్రభుత్వం ఏజెండాగా స్వీకరించాలి. అప్పుడు నితీష్ కుమార్ ఎనిమిదవ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా ఈ సిద్ధాంతాల ప్రతిఫలం జరగకపోతే అవకాశవాద రాజకీయాలే మళ్లీ ప్రతిఫలిస్తాయి. ముఖ్యమంత్రి ఎన్నిసార్లు అయ్యారు అనికాదు. సంపద అందరికీ పంచబడుతుందా? కుల నిర్మూలన ఆచరణ ప్రతిఫలిస్తుందా? అనేది ముఖ్యం. ఏనాటికైనా భారత రాజ్యాంగమే భారతదేశ పరిపాలనకు గీటురాయి. ఆ దిశగా నడవాల్సిన బాధ్యత బీహార్ కొత్త ప్రభుత్వానికి ఉంటుందని ఆశిద్దాం.**

ఆర్ఎస్ఎస్ పావులు కదుపుతున్న ఈ సంద ర్భంలో బిసిలు, దళితులు, లౌకికవాదులు కలిసి ఈ రోజున బీహార్‌లో మతేతర కుల సమీ కరణల రాజకీయ వ్యూహానికి నితీష్‌కుమార్, తేజస్విని యాదవ్‌లు తెరలేపడం ఒక రాజకీయ పరిణామమగా మనం భావించాలి. స్వాతంత్ర్యం వచ్చి డెబ్భైఐదు సంవత్సరాలు అవుతున్నా మనం వందకు వందమందికి అక్షరాలు నేర్చుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాం. దేశంలోని మొత్తం విద్యా ర్థులసంఖ్య ఈ రోజు 46.5 కోట్లు మాత్రమే. అంటే వందకోట్ల కుటుంబాలలో ఇంకా విద్యాగంధం ప్రవహించలేదు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పన్నెండు శాతం అక్షరాస్యత ఉంది. అప్పటికే బ్రిటిష్‌వారు గానీ, సంస్థానాధీశులు గానీ రెండు లక్షల పదివేలు పాఠశాలలు పెట్టారు. ఇప్పుడు పదిహేను లక్షలకు చేరుకున్నాం. పదిలక్షల పాఠశాలల్లో బ్లాక్‌బోర్డులు, కుర్చీలు, బెంచీలు, చాక్‌పీస్‌లు కూడా లేవు. పాఠశాలలకు ఇప్పటివరకూ పాఠ్యపుస్త కాలులేవు. ఆంధ్ర ప్రదేశ్ లోనైతే పాఠ్యపుస్తకాల పంపిణీ సంక్షోభం నిరంతరంగా కొనసాగుతుంది. ఏకోపాధ్యాయ పాఠశాలలే నాలుగు లక్షలు ఉన్నాయి. అందుకు ప్రభుత్వాలు ఏమీబాధపడటం లేదు. కారణం వీరికి నిరక్షరాస్యత. అక్షరాస్యతావర్ణ వివక్షాభారతం కావాలి. ఒక పక్క దళిత బహుజన మేధావులు, ఆలోచనాపరులు పెరుగుతున్నారు. అందుకే ఇప్పుడు దళిత బహుజన మైనారిటీలు రాజకీయంగా ఏకమవ్వాల్సిన సమయం వచ్చింది. ఈఏకీకృత రాజకీయాలకు సిద్ధాంత భూమిక అంబేద్కర్-లోహియా, పెరియార్ రామస్వామినాయకర్ ఇచ్చారు. నేడు తమిళనాడులో ఆర్ ఎస్ఎస్, బిజెపిపాదం మోపలేనంత బలంగా అక్కడి రాజకీయాలు ఉండటానికి కారణం అక్కడ పెరియార్ వేసిన లౌకికవాద రాజకీయ పునాదే. నేడు కులనిర్మూలన భారతదేశ పునర్‌నిర్మాణ ఉద్యమం జరగాలి. అందుకు రాజ్యాధికారమే కీలకమైన విషయం. మెజారిటీ ప్రజల రాజకీయఐక్యతే ప్రధాన సూత్రం. అంబేద్కర్, లోహియా, పెరియార్‌ల రాజకీయ నిర్మాణసూత్రాలను తప్పక బీహార్ నూతన సమీకరణాల ప్రభుత్వం ఏజెండాగా స్వీకరించాలి. అప్పుడు నితీష్ కుమార్ ఎనిమిదవ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా ఈ సిద్ధాంతాల ప్రతిఫలం జరగకపోతే అవకాశవాద రాజకీయాలే మళ్లీ ప్రతిఫలిస్తాయి. ముఖ్యమంత్రి ఎన్నిసార్లు అయ్యిందనేదికాదు. సంపద అందరికీ పంచబడుతుందా? కుల నిర్మూలన ఆచరణ ప్రతిఫలిస్తుందా? అనేది ముఖ్యం. ఏనాటికైనా భారత రాజ్యాంగమే భారతదేశ పరిపాలనకు గీటురాయి. ఆ దిశగా నడ వాల్సిన బాధ్యత బీహార్ కొత్తప్రభుత్వానికి ఉంటుందని ఆశిద్దాం. ●

# గుంటూరు వార్త



# 'స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి'



గుంటూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్తః స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువలేమని జడ్పీ సీఈవో శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు జాతీయ జెండాలు చేతపట్టుకొని ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతకు జై... వందే మాతరం అంటూ నినాదాలు చేశారు. కార యక్రమంలో రూరల్ మండల జడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు, ఎంపీడీవో సుజాత, ఈవోపీఆర్డీ కర్నాటి శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ వెంకటేశ్వరరెడ్డి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయం ఏవో శోభారాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మశీ విద్యార్థుల ర్యాలీ



గుంటూరు విద్య, ఆగస్టు 13, ప్రభాతవార్త : ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హిందూ ఫార్మశీ కళాశాల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం పర్యవేక్షణలో విద్యారు ్థలు క్రమశిక్షణగా ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజులు ర్యాలీ ప్రారంభానికి తొలుత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు దేశభక్తి భావంతో సమాజసేవకు ప్రాధాన్యతను ఇవ్వాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా డి డైరెక్టర్ పి.సీతారామయ్య, 25(ఎ)బిఎన్ ఎన్‌సిసి ప్రతినిధులు రవి వాలాడియా, సాగర్ పాటిల్, ఎన్‌సిసి ఏఎన్ఓ లెఫ్టినెంట్ సిహెచ్ అజిత్ బాబు, పర్యవేక్షణలో అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## 'ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి'



గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 13, ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థలోని పారిశుద్యం, ఇంజనీరింగ్ తదితర విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తగిన ప్రోత్సాహకాలను అందించాలని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర ్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు కోరారు. ఈ మేరకు ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి కి విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో 1060మంది, పారిశుద్య విభాగంలో 1040మంది, టౌన్ ప్లానింగ్‌లో 30మంది, ఎంపిహెచ్ఏ కార్మికులకు 20మంది చొప్పున ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారని కమిషనర్‌కు విన్నవించారు. అసిస్టెంట్ ఇంజనీర్ సెక్షన్ వారిగా శానిటరీ డివిజన్లు వారిగా ఎంపిహెచ్ఎ కార్మికులను సచివాలయాల వారీగా దళం సభ్యులకు, పర్మినెంట్ కార్మికుల మాదిరిగా తగిన ప్రోత్సాహకాలను అందించినట్లయితే వారిలో పనిపట్ల అంకితభావం మరింతగా పెంపొ ందే అవకాశం ఉందని తెలిపారు.

## సరస్వతీ కమిటీ విద్యార్థుల తిరంగా యాత్ర



గుంటూరు విద్య, ఆగస్టు 12, ప్రభాతవార్త : ఎందరో మహావీరుల త్యాగాలవల్ల స్వాతంత్ర్యం సాధిస్తే మరెందరో మహనీయుల కృషివల్ల నేటి సమున్నత భారతదేశం నిర్మించబడిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నేత షేక్ ఫాతిమా పేర్కొన్నారు. గుంటూరు నగరంలోని శ్రీ సరస్వతి కమిటీ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ర్యాలీని ఫాతిమా ప్రారంభించారు. స్కూల్ అధ్యక్షురాలు లగడపాటి రామలక్ష్మమ్మ , 2వ డివిజన్ వైకాపా అధ్యక్షులు మర్రి సత్యనారాయణ , పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పల్లా శ్రీనివాసరావు, నవభారత్ కాంప్లెక్స్ హెచ్ఎం జిలానీ, పాఠశాదల ప్రధానోపాధ్యాయులు పి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గోవిందరెడ్డి, రవి, వెంకటేశ్వరమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు మల్లికార్జునరావు తదితర స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 100 మీటర్ల త్రివర్ణపతాకంతో ర్యాలీ



గుంటూరు విద్య, ఆగస్టు 13, ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 500 మందికి పైగా యాదవ హైస్కూల్ విద్యార్థులచే 100మీటర్ల త్రివర్ణ పతాకంతో పాత గుంటూరులోని ప్రధానవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. పాతగుంటూరులోని ప్రజలందరూ పులకించిపోయారు. కార్యక్రమానికి యాదవ హైస్కూల్ ప్రెసిడెంట్ కూరాకుల గురవయ్య, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మైలా ఆంజయ్య, ప్రధానోపాధ్యాయులు కన్నెబోయిన రాజ్యలక్ష్మి, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## లలితా హాస్పిటల్లో ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

గుంటూరు మెడికల్, ఆగస్టు 13, ప్రభాతవార్త : ఎందరో వీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యంలో యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ పి.వి.రాఘవ శర్మ, డాక్టర్ పమిడిముక్కల విజయ సంయుక్తంగా పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని లలితా హాస్పిటల్లో సమాజంలో దేశభక్తిని పెంపొందించేలా



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్ని వైద్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారిని అరికట్టి ప్రపంచ దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించిన భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలిచిందన్నారు. భారత్ ఖ్యాతిని ప్రపంచానికి చాటేలా ప్రపంచంలో దిగ్గజ కార్పొరేట్ కంపెనీలైన గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీల్లో భారతీయులు కీలక బాధ్యతలు నిర్వహించడం గర ్వకారణమన్నారు. డాక్టర్ రాఘవశర్మ మాట్లాడుతూ ప్రపంచదేశాల్లో భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతిఒక్కరూ తమవంతు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు లలిత హాస్పటల్ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమవంతు బాధ్యతలను నెరవేరుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పలు వైద్య విభాగాల వైద్యులు, జూనియర్ డాక్టర్లు, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది, డిఎస్సీ విద్యార్థులు జాతీయ జెండాను చేతబట్టి నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటారు.




## జాతీయ పతాకంతో సెల్ఫీ

గుంటూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త ప్రతినిధి: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకం సెల్ఫీ పాయింట్ వద్ద శనివారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి జాతీయ పతాకంతో సెల్ఫీ ఫొటో దిగారు. జిల్లాలోని ప్రజలందరూ హరఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాన ఎగురవేసి సెల్ఫీ ఫొటో దిగి హర్‌ఘర్‌తిరంగా.కామ్ లో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. జాతీయ జెండా సెల్ఫీ పాయింట్ వద్ద జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత , కలెక్టరేట్‌లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెల్ఫీలు దిగారు.

## చతుర్ముఖ బ్రహ్మదేవాలయాన్ని సందర్శించిన జెసి

గుంటూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త ప్రతినిధి: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రాచీన కట్టడాల వద్ద జాతీయ పతాకం ఆవిష్కరణలో భాగంగా శనివారం జెసి జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ నిధి మీనాతో కలిసి చేబ్రోలులోని చతుర్ముఖ బ్రహ్మ దేవాలయాన్ని



సందర్శించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలుచేశారు. ఆవరణలోని నవ బ్రహ్మల దేవాలయాలను జెసి దర్శించుకున్నారు. అనంతరం దేవాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని జెసి ఆవిష్కరించారు.. జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, దేవాదాయ శాఖ ఎసి మహేశ్వర్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

## చర్చి ప్రతిష్టను పెంచేలా కృషిచేయాలి : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



గుంటూరు విద్య, ఆగస్టు 13, ప్రభాతవార్త : ఈస్ట్ ప్యారిష్ చర్చి ప్రతిష్టను మరింత పెంచేలా నూతన ప్రత్యేక కమిటీ కృషిచేయాలని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి అన్నారు. ఈస్ట్ ప్యారిష్ చర్చి నూతన ప్రత్యేక కమిటీ శనివారం అపి ్పరెడ్డిని ఆయన కార్యాలయంలో కమిటీ సభ్యులు శ్యామ్ కరుణానిధి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి నూతన కమిటీని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ ఎలాంటి వివాదాలక తావు లేకుండా పనిచేయాలన్నారు. విశ్వాసుల నమ్మకాన్ని చూరగొనాలని ఆకాంక్షించారు. అనంతరం కమిటీ సభ్యులు అప్పిరెడ్డిని ఘనంగా సత్కరించారు. వైసీపీ నేతలు దాసరి జాన్‌బాబు, పాస్టర్లు డి.ఏసుదానం జాషువా, దేవసహాయం, బాల సుందరరావు, కమిటీ సభ్యులు పేతురు, రవికుమార్, జాన్సన్, సుకుమార్, ఆనంద్‌రావు, జయరాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావ్యంగా రాఘవన్ మణియన్ కచేరి

గుంటూరు కల్చరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ప్రధాన కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో నెలవారీ కచేరీలో భాగంగా శనివారం సాయంత్రం పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, సంగీతానంద శ్రీరామశర్మ సంస్మరణ పూర్వక సంగీత కార్యక్రమంలో భాగంగా రాఘవన్ మణియన్ చెన్నై గాత్రం, ఫ్లూట్, శాక్సోఫోన్ కచేరి అత్యంత ఆసక్తికరంగా సాగింది. వీరికి వయోలిన్‌పై పెరవలి నందకుమార్, మృదంగంపై బీరక సురేష్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. తొలుత డాక్టర్ బాలమురళీకృష్ణ రచనా వైశిష్ట్యం, ప్రయోగాత్మక వివరణ సహిత సంగీతసభ జరిగింది. రాఘవన్ కచేరి పలు వాగ్గేయకార కీర్తనలతో శ్రావ్యంగా సాగింది. కార్యక్రమాలను గిరిజాశంకర్, వల్లూరి కిశోర్ పర్యవేక్షించారు.






త్రివర్ణ పతాక శోభతో మిరమిట్ల గొలుపుతున్న గుంటూరు కలెక్టరేట్ కార్యాలయంలో (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి

## బిసి కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం



గుంటూరు అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండలం కొల్లిమర గ్రామ బిసి కుటుంబానికి చెందిన జనసేన కార ్యకర్త చెన్నూరి మోహనదుర్గ నెలరోజుల క్రితం ప్రమాదం జరిగి ఆకస్మాత్తుగా మరణించారు. వారి కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలని సంకల్పించి జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్ స్పందించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సహాయాన్ని కొడవటి సాంబశివరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి దేగల లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని భరోసా యిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు యడ్ల వెంకటేశ్వరరావు, కాకుమాను మండల అధ్యక్షులు గడ్డం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు సోమరౌతు శివనాగరాజు, కొల్లిమర్ల గ్రామ అధ్యక్షుడు వట్టికూటి నాగార్జున, గ్రామ కమిటీ సభ్యులు తోట సీతారామయ్య, గ్రామ కమిటీ సభ్యులు చిల్లర భవాని మరియు కొల్లిమర్ల జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు
మాచర్ల, పిడుగురాళ్ళ, ప్రత్తిపాడు, సత్తెనపల్లి, పెదకూరపాడు, పెదకాకాని, ఆచార్య నాగార్జున వర్సిటీ
దుగ్గిరాల, నిజాంపట్నం, చెరుకుపల్లి, మేడికొండూరు, చేబ్రోలు
ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు
'వార్త' యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
ఫోన్: 9848171767

## ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డీగ్రీ పట్టా ప్రధానోత్సవం

**బాపట్లరూరల్,ఆగస్టు13,ప్రభాతవార్త:**
దేశ భవిష్యత్ నేటి తరం విద్యార్థుల పై అధారపడి ఉందని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి తెలిపారు.స్థానిక ఇంజనీరింగ్ కళాశాల్లో శనివారం 9వ గ్రాడ్యుయేషన్‌డే ఉత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానిక ముఖ్య అతిధిగా పాల్గొన్న హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో భారతదేశ అభ్యున్నతికి,సాంకేతికతను ఏలా జోడించాలో విద్యార్థులకు




విద్యార్థులకు ఇంజనీరింగ్ పట్టాను అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి

వివరించటం జరిగిందన్నారు.విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి,ప్లేస్‌మెంట్ కోరకు ఏ విధంగా ప్రణాళికలు అమలు చేసి విద్యార్థుల వికాసానికి తోడ్పాడినారో వివరించారు,బాపట్ల ఎడ్యుకేషన్ సోసైటి అద్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అద్యాపకుల నిరంతర కృషి సాంకేతిక కార్యక్రమాల నిర్వహాణ అత్యుత్తమ పాఠ్యప్రణాళిక నిరంతర పర్యవేక్షణ ద్వారానే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు.కళాశాల ప్రిన్సిపల్ షేక్ నీజీర్ మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసించిన అనేక వేల మంది విద్యార్థులు నేడు ఉన్నత ఉధ్యోగాల్లో స్థిరపడ్డారని అదేవిధంగా డీగ్రీ పట్టా తీసుకున్న ప్రతి ఒక్కరూ కూడా వారి లక్ష్మానికి అనుగుణంగా స్థిరపడాలని అకాక్షించారు.అనంతరం 1000 మది విద్యార్థులకు ఇంజనీరింగ్ డీగ్రీ పట్టాను ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థులచే నిర్వహించబడిన పలు సాంస్కృతికా కార్యక్రమాలు పలువురిని అలరించాయి.ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు నగదు,పురస్కారం,స్కాలర్‌షిప్‌లను అందించారు.ఈ కార్యక్రమంలో జెఎన్‌టియూ ప్రోపెసర్ వివి సుబ్బారావు, ఎడ్యుకేషన్ సోసైటీ ఉపాధ్యక్షులు దోప్పలపూడి రామమోహన్‌రావు,గెల్లి దీలిప్‌కుమార్,జాయింట్ సెక్రటరీ కోమ్మనేని హారిపద్మప్రసాద్,ట్రెజరర్ తాళ్లూరి రామకృష్ణారావు,

## స్వాతంత్ర కాంక్ష రగిల్చిన వరలక్ష్మమ్మ

**బాపట్ల,ఆగస్టు13,ప్రభాతవార్త:**మహిళలను స్వాతంత్రోధ్యమంలో బాగస్వాములను చేసిన వారిలో కనపర్తి వరలక్ష్మమ్మ అగ్రగణ్యులని ఫోరంఫర్ బెటర కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు.వరలక్ష్మమ్మ 44వ వర్థంతి సందర్భంగా ఫోరం అధ్వర్యంలో శనివారం స్థానిక శీలం వారిపాలెంలో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా



వరలక్ష్మమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు

ఆయన మాట్లాడుతూ స్త్రీ హితైషిణి మండలిలో మహిళల చేత నూలు వడికించి వారి చేత రాట్నలక్ష్మి,స్వరాజ్యలక్ష్మి వ్రతాలు చేయించారు.అమె రచనలు,ఉపన్యాసాలతో ఉత్తేజితులై ఎందరో మహిళలు సహాయనిరాకరణ ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారన్నారు.గాంధీజి శిష్యురాలిగా అమె తన జివితాంతం ఖద్దరు చీరలను ధరించారన్నారు.అమె శారదలేఖలు చదివి చైతన్యవంతులైన మహిళలు జైలుకు వెళ్ళి అక్కడే పురుడు పోసుకున్నారన్నారు.వరలక్ష్మి విరాళాలు పోగుచేసి,ధన సహాయం చేసి ఉధ్యమాలకు అండగా నిలిచారన్నారు.భారతమాతను సమరయోధులను కీర్తిస్తూ ఎన్నో పధ్యాలు రాసి మహిళలో దేశభక్తిని పెంపోందించారన్నారు.ఓటు పురాణం రాసి రాజకీయ చైతన్యాన్ని రగిలించారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ సతీష్‌బాబు,అధ్యాపకులు లలితకుమారి,సుందరమ్మ ,కోటయ్య,శ్రీనివాసరావు,రత్నప్రసాద్,వెంకాయమ్మ,నాయుడు,పురపాలక ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రావణలక్ష్మి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ తప్పని సరిగా పంటనమోదు చేయించుకోవాలి

**కర్లపాలెం,ఆగస్టు13,ప్రభాతవార్త:**మండలంలోని రైతులందరూ తప్పని సరిగా ఈ నెలాకరులోపు తప్పని సరిగా పంట నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాదికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు.మండల పరిదిలోని యాజలి,బుద్దాం,గ్రామాల్లో శనివారం అధికారులతో కలిసి పంట నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ రైతులందరూ పంట నమోదు చేయించు కోవడం వలన వారిక పంట భీమా,కనీస మద్దతు ధర,పంట నష్ట పరిహారం వర్తిస్తుందన్నారు.రైతలు లందరూ వారి వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకులకు పంట నమోదు కోరకు తెచ్చి ఇవ్వాలన్నారు. అదే విధంగా పిఎం కిసాన్ నగదు,జమ కావాలంటే ఈకేవైసి తప్పని సరిఅన్నారు.దీనికి చివరి తేది ఆగస్టు 31వ తేది వరకు పొడిగించారని కావున రైతులందరూ ఈ తేదిలోపు ఈకేవైపి ప్రక్రియ గ్రామ వ్యవసాయ సహయకుని కలిసి పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి సుమంత్‌కుమార్,గ్రామ వ్యవసాయ సహాయకులు బాజీ,గోపి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఈట్‌రైట్ మేళా

**బాపట్లరూరల్,ఆగస్టు13,ప్రభాతవార్త:**
పట్టణంలోని ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో నిర్వహించిన ఈట్‌రైట్ మేళాను డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి జెండా ఊపి ప్రారంభించారు.దేశంలో నూతన ఆహార సంస్కృతిని అభివృద్ధి చేసే





ఈట్‌రైట్ మేళాను జెండా ఊపి ప్రారంభిస్తున్న డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి

ఉద్యమంలో భాగంగా ఈట్‌రైట్ మేళాను ఆహార ప్రమాణాల సంస్థ,ఏపి ఆహార భద్రతశాఖ,ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలల సంయుక్త అధ్వర్యంలో శుక్రవారం ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలో నిర్వహించినట్లు ఆహార శుద్ధిశాఖ కార్యదర్శి చిరంజీవిచౌదరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సురక్షితమైన ఆరోగ్యకరమైన సుస్థిరమైన ఆహారాన్ని తీసుకునే విధంగా ప్రోత్స హించడానికి ఈ కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందన్నారు.ఈ మేళాలో 20 ఆహార స్టాళ్ళను ఏర్పాటు చేశారన్నారు.తొలుత వ్యవసాయ కళాశాల నుంచి ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాల వరకు మూడున్నర కిలో మీటర్ల వరకు ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీలో రాష్ట్ర ఆహార శుద్ధి సోసైటీ కార్యనిర్వహాణాధికారి ఎల్ శ్రీధర్‌రెడ్డి,భారత ఆహార ప్రమాణాల సంస్థ జెడి ఆరుల్ ఆనంద్,కళాశాల ఏడి బి.జాన్‌వేస్లీ,సత్యనారాయణ,ప్రసాద్,ఈ కార్యక్రమంలో అధికారులు నాగేంద్రనాధ్,సయ్యద్ అబ్దుల్,సుబ్బారావు,ప్రణీత్‌కుమార్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## వివేక ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

**కొల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్థానిక వివేక హైస్కూల్ ఆధ్వర్యంలో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. శనివారం కొల్లూరు వివేక హైస్కూల్ నుండి విద్యార్థిని విద్యార్థులు ర్యాలీగా వెళుతూ దేశ భక్తి చాటుతూ నినాదాలు చేశారు. ర్యాలీలో వివేక హైస్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు గుత్తా వెంకటరత్నం, రామరాజు, ప్రిన్సిపాల్ భాస్కరావులు మండల



విద్యావనరుల శాఖ కార్యాలయం నుంచి కొల్లూరు పోలీస్‌స్టేషన్ , మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాలను అందించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్స వం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చెందుకు నిరంతరం కృషి

**బాపట్ల, ఆగస్టు13, ప్రభాతవార్త:**
జిల్లాను రోడ్డు రపమాద రహితంగా మారె ్చందుకు నిరంతరం కృషి చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదలు తగ్గించటమే లక్ష్యంగా,ప్రజల ప్రాణాలు కాపాడటమే ధ్యేయంగా జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తామన్నారు.జులై నెలతో పోలిస్తే 45 శాతం ,మే నెలతో పోలీస్తే 43 శాతం వరకు రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించామన్నారు.రోడ్డు ప్రమాధాలు తగ్గించటం కోసం తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తల వలన జిల్లా వ్యాప్తంగా ఉన్న 32 పోలీసు స్టేషన్‌ల పరిదిలో రోడ్డు ప్రమాదాలు,మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు.జిల్లా డిటిఆర్‌బి సంస్థ నివేధిక ప్రకారం 2022 మే నెలలో జిల్లా వ్యాప్తంగా 26 మరణాలు,జూన్ నెలలో 28 మరణాలు సంబవించాయన్నారు.ఈ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కు తీసుకుంటున్న చర్యల వలన జులై నెలలో 15మరణాలు తగ్గి మరణాల శాతం మే నెలతో పోలిస్తే 43 శాతం జూన్ నెలతో పోలీసే ్త 47శాతం తగ్గిందన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో పోలీసు వ్యవస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు.రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా వ్యాప్తంగా వాహన దారులకు ట్రాఫిక్ నిభందనలు పాటించటం కోసం పోలీసులు ట్రాఫిక ఎన్‌పోర్స్ మెంట్‌ను సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు.సీటు బెల్టు ధరించకపోవడం,అతివేగం,త్రిబుల్‌రైడింగ్,మైనర్ డ్రైవింగ్,ఓవర్‌లోడింగ్,డ్రంక్ అండ్ డ్రైవింగ్ ఉల్లంఘనల వలన జరిమానాలు విధిస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి మోటారు వాహనాల చట్టం యెక్క నియమనిబంధనలను అమలు చేస్తున్నామన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి నిరంతరం ప్రణాళికలు రూపోందిస్తూ రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చెందుకు కృష చేస్తున్నామని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీవకుల్ జిందాల్

## నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలమే నేటి స్వరాజ్యం

**బాపట్ల, ఆగస్టు13, ప్రభాతవార్త:**నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వరాజ్యమని ఆసోదివారిపాలెం ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం సౌజన్య తెలిపారు.మండల పరిదిలోని ఆసోదివారం పాలెం ఎంపిపిఎస్ పాఠశాలల్లో ఆజాదికా అమృత్ మహోత్స వంలో బాగంగా శనివారం విద్యార్థులతో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జాతీయ జెండా భారత దేశంలో జన్మించి ప్రతి ఒక్కరిదన్నారు.ఇది ఒక కులానికో ,మతానికో, వర్గానికో,ప్రాంతానికో,పార్టీలకు చెందింది కాదన్నారు.ఈ జాతీయ జెండా మన అందరిదని అమె తెలిపారు.దేశ స్వాతంత్రం కోసం తమ జీవితాలను ధార పోసిన ఎందరో అమర వీరుల త్యాగ ఫలం నేటి ఈ 75 వసంతాల అమృత మహోత్స వమని అమె తెలిపారు.ఘర్‌ఘర్‌కా తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై తివర్ణ పతాకం రేపరేపలాడాలన్నారు.అనంతరం గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సువర్చల,గ్రామ సచివాలయ సెక్రటరీ సిద్దార్థ,కరిముల్లా,సచివాలయ సిబ్బ ంది,వాలంటీర్లు,అంగన్వాడి కార్యకర్త భవాని,అంజలి,గ్రామ ప్రజలు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణానదికి భారీగా వరద ప్రవాహం

### లంకగ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసిన తహాశీల్ధార్ నాంచారయ్య

**కొల్లిపర,అగస్టు 13 ప్రభాతవార్త:** ఎగువన కురుస్తున్న వర్షాలకు జలాశయాలకు వరద ఉధృతి ఎక్కువైంది.దీంతో ఎక్కువుగా ఉన్న నీటిని క్రిందకు వదలటంతో ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రవాహం ఎక్కువ కావటంతో ఆ నీటిని కృష్ణానదికి వదులుతున్నారు.దీంతో కృష్ణానదికి అధికంగా నీరు చేరుతోంది.దీంతో



కృష్ణానదిని పరిశీలిస్తున్న తహాశీల్ధార్ నాంచారయ్య,ఎంపిడిఓ శ్రీనివాసులు తదితరులు

అధికారులు అప్రమత్తమయ్యారు.వెంటనే తహాశీల్ధార్ నాంచారయ్య,విఆర్‌ఓలు,సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నదికి నీరు తగ్గే వరకు అధికారులు మండల పరిధిలోని లంక ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.అనంతరం ఎంపిడిఓ శ్రీనివాసులు,ఎస్‌ఐ రవీంద్రరెడ్డిలు ఇతర అధికారులతో కలసి కృష్ణానదికి చేరుకుని వరద ప్రవాహాన్ని పరిశీలించారు.పడవ నడిపే వారికి,లంక వాసులకు సూచనలు,సలహాలు ఇచ్చారు.వరద ఉధృతి తగ్గే వరకు లంక వాసులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.మరింత వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరే విధంగా కార్యదర్శులు కృషి చేయాలి

**కొల్లిపర,అగస్టు 13 ప్రభాతవార్త:** అజాదీకా అమృత్ మహోత్స వాలలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేవిధంగా పంచాయతీ కార్యదర్శులు తమవంతు కృషి చేయాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ



శ్రీనివాసులు,తహాశీల్ధార్ నాంచారయ్య పంచాయతీ కార్యదర్శులకు జాతీయ జెండాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీ చేయాలన్నారు.కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,పరిపాలనాధికారి చంద్రమోహన్,సీనియర్ అసిస్టెంటు భీమవరపు మధుసూధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్‌కు చర్యలు

**కారంపూడి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** విద్యుత్‌కు అంతరాయం లేకుండా ప్రతి గ్రామంలో నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మిర్యాల గ్రామంలో రూ. 2కోట్లతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిఆర్కే

సబ్ స్టేషన్‌కు ఆయన భూమి పూజ చేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అదనపు గదుల నిర్మానానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో కారంపూడి, నరమాలపాడు గాదెవారిపల్లెలో విద్యుత్ సబ్ స్టేషన్‌లున్నాయని మిర్యాల సబ్ స్టేషన్ పనులు పూర్తయితే నిరంతర విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. వినియోగదారులు, రైతులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిఆర్కేకు విద్యుత్ శాఖాధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, విద్యుత్ శాఖ ఈఈ హరిబాబు, డిఈ వీరేశ్వరరావు, కన్‌స్ట్రక్షన్ డిఈ సుందరబాబు, ఎఈ కోటేశ్వరరావు, సీఐ దార్ల జయకుమార్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు చిలుకూరి చంద్రశేఖర్‌రెడ్డి, యర్ర గురవారెడ్డి, కొంగర సుబ్రహ్మణ్యం, చీతిరాల రామకోటేశ్వరరావు, ఉన్నం గిరి, పంగులూరి రామకృష్ణయ్య, కొమ్ము చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం

**కారంపూడి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ జీఎం సైదిరెడ్డి అన్నారు. శనివారం శ్రీచక్రసిమెంట్ ఫ్యాక్టరీలో






పెద్దకొదమగుండ్ల గ్రామంలో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ఆజాదీ కా అమృత్ కార్యక్రమంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. పెద్దకొదమగుండ్ల గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులు గ్రామంలో ప్రదర్శన చేశారు. కారంపూడిలోని బాలభాను విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సం॥రాలు అయిన సందర్భంగా ప్రతీ ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం పిలుపునివ్వటం హర్షణీయమని పాఠశాల హెచ్ఎం వెంకటకోటయ్య అన్నారు. ఈ కార్యక్రమాలలో పర్స నల్ మేనేజర్ పి బాల మురళి, సెక్యూరిటీ ఆఫీసర్ సత్యలింగమూర్తి, కార్మికులు పాల్గొనగా ఉపాధ్యాయులు బొగ్గరం విష్ణు, విజయదుర్గ, విజయభారతి, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగం డెయిరీలో పాలు పోస్తే అనేక రాయతీలు

**కొల్లిపర,అగస్టు 13 ప్రభాతవార్త:** సంగం డెయిరీలో పాలు పోయటం వలన అనేక రాయతీలు పొందవచ్చని సంఘం డెయిరీ మేనేజర్ ఆదినారాయణ అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర




శివారు గుడిబండివారిపాలెం పాలకేంద్రంలో పాలుపోసిన 47 మంది రైతులకు పాలసంఘం అద్యక్షుడు జొన్నల కిషోర్‌రెడ్డి,మాజీ సంఘం అద్యక్షుడు జొన్నల కృష్ణారెడ్డి ఆద్వర్యంలో 2 లక్షల 85 వేలు బోనస్‌ను,190 మంది రైతులకు రాగి చెంబులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ రైతులు మేలు జాతి పశువులను పెంచుకోవటం వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవచ్చని చెప్పారు.జొన్నల కృష్ణారెడ్డి పాలకేంద్రం అద్యక్షుడిగా 32 సంవత్స రాలు చేసి సంఘం అభివృద్ధికి కృషి చేసినట్లు చెప్పారు.అనంతరం మాజీ సంఘ అద్యక్షుడు జొన్నల కృష్ణారెడ్డిని డెయిరీ అధికారులు,పాలక సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సంఘం డెయిరీ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై అత్యాచారం, హత్య...

### పోలీస్‌ల అదుపులో నిందితుడు

**రొంపిచర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలంలోని విప్పర్ల గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగిన వృద్ధురాలి పై అత్యాచారం, హత్య సంచలనంగా మారాయి. గ్రామంలో షేక్ మస్తాన్‌బి (65) అనే వృద్ధురాలుతన ఇంటి ముందు నిద్రిస్తుంది. ఇంటి సమీపంలో ఉండే పెరవలి మణికంఠ అనే యువకుడు మద్యం మత్తులో వృద్ధురాలి పై అత్యాచారం చేసాడు. అనంతరం దిండుతో ముఖంపై పెట్టి ఊపిరి అడకుండా చేసి హత్య చేసాడు. తెల్లవారిన తర్వాత మంచం పై జీవచ్ఛవం లాగా ఉన్న మస్తాన్‌బిని స్థానికులు గుర్తించారు. ఆమె వంటిపై గాయాలుకావటంతో పోలీస్‌లకు వారు సమాచారం అందించారు. డిఎస్‌పి విజయభాస్కర్ రావు, సిఐ భక్తవత్స లరెడ్డి, ఎస్‌ఐలు హజరత్తయ్య, సురేష్ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. డాగ్‌స్క్వాడ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. డాగ్ నిందితుడు మణికంఠ ఇంటికి వెళ్లింది. అతని పోలీస్‌లు విచారించగా నేరం ఒప్పుకున్నాడు. మృతురాలి భర్త నన్నే కొద్ది సంవత్స రాల క్రితం మృతి చెందాడు. ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి ఫిర్యాదుమేరకు మణికంఠను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

## బిసిలు ప్రభుత్వం వెంటే

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :** బిసిలు ప్రభుత్వం వెంటే ఉంటారని బొందిలి సేవా సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బొందిలి శ్రీనివాససింగ్ శనివారం అన్నారు. ఇండియా టుడే, సీఓటర్ సంయుక్తంగా నిర్వహించిన మూడ్ ఆఫ్ ది నేషనల్ సర్వేలో సిఎం వై.ఎస్.జగన్‌కు 57 శాతం ప్రజలు తిరిగి అధికారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టంగా తేలిందన్నారు. దేశంలో సిఎం జగన్ ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రులలో మొదటి ఐదుగురిలో ఒకరిగా నిలిచారన్నారు. అదే విధంగా బిసి నాయకులైన ఆర్.కృష్ణయ్య, బి.మస్తాన్‌రావులకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించి వారికి పెద్దపీట వేశారని, భవిష్యత్తులోనూ బిసిల అభ్యున్నతి వై.ఎస్.జగన్ చేస్తారని ఈ సందర్భంగా బొందిలి శ్రీనివాససింగ్ తెలిపారు.

# మండలంలో మంత్రి అంబటి రాంబాబు పర్యటన

**నకరికల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** మండలంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు శనివారం పర్యటించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెండవ రోజు గ్రామస్తులను కలిసి వారికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పథకాల అమలు తీరు,



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

వాలంటీర్ సేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని లబ్దిదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలనతో వై.ఎస్.జగన్ ప్రభుత్వాన్ని ప్రతి ఇంటి గడపకు తీసుకువచ్చారని తెలిపారు. విద్య, వైద్య వ్యవస్థలలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. ఆగస్టు 15 నుండి కుటుంబ వైద్య విధానం, వైఎస్సార్ హెల్త్ విలేజ్ క్లీనిక్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. గ్రామానికి అవసరమైన డ్రైన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం సచివాలయానికి అందించే రూ.20 లక్షల నిధులతో చేపడతామని మంత్రి అంబటి రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, సర్పంచ్ అంజమ్మ, ఎంపిపి అనూరాధ, జెడ్పీటీసీ హరీష్, వైస్ ఎంపిపి మేడా ప్రవీణ్‌రెడ్డి, ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి చదువుకు మిట్టపల్లి రమేష్ చేయూత

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణానికి చెందిన పేద విద్యార్థి చదువుకు ఎన్ఇసి కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ శనివారం ఆర్థిక సహాయం చేశారు. గుండెపోటుతో ఇటీవల వాచ్‌మెన్‌గా ఉద్యోగం చేసే శ్రీనివాసరావు ప్రకాష్‌నగర్‌లో నివాసం ఉంటూ మృతిచెందారు. వారి కుమారులు గోపి, రవీంద్రలు ప్రస్తుతం ఇంటర్, ఇంజనీరింగ్ విద్యను చదువుతున్నారు. ఇంటర్ చదివే రవీంద్ర పై చదువులు చదివేందుకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్ రూ.20 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు.

# 'శిల్పకారుడు పట్నాయక్ మృతి కళారంగానికి తీరనిలోటు'

గుంటూరు కల్చరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త : ప్రముఖ చిత్రకారుడు,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన శిల్పి పట్నాయక్ మృతి సాంస్కృతిక,కళారంగాలకు తీరనిలోటని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.గుంటూరు వాసులందరికీ చిరపరిచితుడైన పట్నాయక్ స్థానిక విద్యానగర్‌లో నివాసముండి పట్నాయక్ ఆర్ట్ గ్యాలరీ నిర్వహిస్తూ ఎంతోమందికి శిక్షణ ఇచ్చారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.ఢిల్లీలోని ఇండియాగేట్ వద్ద ఉన్న ప్రసిద్ధ గాంధీ విగ్రహం ఆయన గుంటూరులో తయారుచేశారని,అప్పుడు గాంధీ మనుమడు రాజ్‌మోహన్‌గాంధీ ఆయన ఇంటికి వచ్చి సత్కరించారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.అవగాహన సంస్థకు పట్నాయక్ ఆప్తుడని సంస్థ నివాళులర్పిస్తుంది.కళారత్న,వయోశ్రేష్టలాంటి అనేకానేక పురస్కారాలు పొందిన గొప్ప కళాకారుడు పట్నాయక్‌కి అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.

# కవి రాకేష్‌కు ప్రైడ్ ఇండియా ఐకాన్ అచ్చుమెంట్ అవార్డు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :**

తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ కృష్ణమోహన్ పలనాడు కవి గూండాల రాకేష్‌కు ఇండియా ఐకాన్ అచ్చుమెంట్ అవార్డును ప్రధానం చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో వివిధ రంగాలలో ప్రతిభ చూపిన వారికి అవార్డులను ప్రధానం చేసింది. దీనిలో భాగంగానే నరసరావుపేటకు చెందిన గూండాల రాకేష్‌కు సాహిత్యరంగంలో అవార్డు అందించింది. కార్యక్రమంలో సినీనటులు సుమన్, సర్వేశ్వరశర్మ, డాక్టర్ పద్మ, హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

# తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ




**నరసరావుపేట టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ర్యాలీకార్యక్రమంలో నిర్వహించారు. ప్రధాని మోడి పిలుపు మేరకు ఆజాదీకా అమృత మహోత్సవాలలో భాగంగా తమవిద్యార్థులు సాయిబాబా గుడి నుండి కళాశాల వరకు ర్యాలీ జరిపారని ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు.ర్యాలీలో విద్యార్థులు జాతీయ జెండాలు ప్రదర్శించారు. జై బోలో భారతమాత అంటూ నినదాలు చేసారు. ఎందరోత్యాగధనుల పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. వారి స్ఫూర్తిని భవిష్యతరాలకు అందించాలనిప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ కార్యక్రమాలు

**నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** పట్టణ ప్రముఖులు, ప్రవల్లిక మెడినీడ్స్ అధినేత, రోటరియన్ బి వెంకటసత్యనారాయణ (ప్రవల్లిక సత్యం)-రమాదేవి 36వ వివాహ వార్షికోత్సవం



సందర్భంగా సేవ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం స్దానిక మెడికల్ కాంప్లెక్స్‌లో రూ.80,000లతో 200మంది పేదలకు నూతన వస్త్రాలు అందించారు. ఆర్దిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రవల్లిక సత్యం మాట్లాడుతూ ప్రతి ఏడాది జన్మదిన, వివాహవార్షికోత్సవం సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలు అవసరమైన వారికి తన వంతు ఆర్దిక సహాయం అందించటంజరుగుతుందని తెలిపారు. వచ్చే ఏడాది నుండి అనాథ శరణాలయాలకు అవసరమైన నిత్యవసర సరుకులు అందిస్తామని ప్రవల్లిక సత్యం తెలిపారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు, ప్రముఖులు కెపి రంగారావు, వనమా పవన్, బొగ్గరపు బ్రహ్మానందం, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవాలు

**నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త :**

టిడిపి ఆధ్వర్యంలో శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవాల వేడుకలునిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబుమాట్లాడారు. మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. 15న గుంటూరులో జరిగే కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తమ వాహనాలకు జాతీయ జెండాలుమాత్రమే కట్టుకుని రావాలని పార్టీ అధినేత చంద్రబాబు సూచించారని తెలిపారు. చంద్రబాబు పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి వేడుకలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి కార్యకర్త తమ ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండాలు ఎగురవేయాలన్నారు. దేశం పట్ల తమ బాధ్యతను, దేశ భక్తిని చాటాలని త్రివర్ణ పతాకం ఐక్యత, సమగ్రత, భిన్నత్వానికి చిహ్నమని డాక్టర్ అరవిందబాబు పేర్కొన్నారు.



కార్యక్రమంలో డాక్టర్ అరవిందబాబు, పార్టీ నాయకులు

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పెట్లూరివారిపాలెంలో సచివాలయం, రైతు భరోసాకేంద్రాలు ప్రారంభం

## -పాల్గొన్న కలెక్టర్, ఎంపీ ,ఎమ్మెల్యేలు

**నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించినసచివాలయం, విలేజ్‌క్లినిక్, రైతు భరోసాకేంద్రాలతో పాటు అంగన్‌వాడీ సెంటర్‌లను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎంపీ కృష్ణదేవరాయులు, శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు నూతన నిర్మాణాలను ప్రారంభించారు.అనంతరం గ్రామంలో



గ్రామంలో జరిగిన కార్యక్రమాలలో కలెక్టర్ శివశంకర్,ఎంపీ, ఎమ్మెల్యే గోపిరెడ్డి

గడపగడపకు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం గతమూడేళ్ల కాలంలో నిర్వహించిన అభివృద్ధి, గ్రామంలోని కుటుంబాలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం ఎన్నో ఎళ్ల నుండి వైకాపాకు పెట్టని కోటగా ఉంటుందన్నారు. ఎస్‌సికాలనీలో రూ.20లక్షలతో డ్రైన్లు నిర్మిస్తామని తెలిపారు. కోటి రూపాయాలతో నిర్మించిన సచివాలయం, విలేజ్‌క్లినిక్, రైతుభరోసా కేంద్రాలతో గ్రామంలోని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదే విధంగా సియం వైఎస్ జగన్‌నూతనంగా ప్రవేశ పెట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా బిపి, షుగర్, యాంటీ బయటిక్ వంటి 47 రకాల మందులు, వైద్య పరీక్షలు వంటి సేవలు అందిస్తున్నట్లు, వాటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. కాగాతొలుత గ్రామస్తులు కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపి మూరబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అద్లెటిక్స్ పోటీలకు కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులు ఎంపిక

**నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** రాష్ట్రస్దాయి అద్లెటిక్స్ పోటీలకు స్దానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్దినులుఎంపికయ్యారు. వివరాలను శనివారం కళాశాలలో విద్యార్దినుల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. గుంటూరు-పల్నాడు ఉమ్మడి జిల్లాల అద్లెటిక్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటి క్రీడా ప్రాంగణంలో అండర్ 14-16-18-20 విభాగాలలో పోటీలు నిర్వహించారు. అండర్-20లో ఏ లక్ష్మి, సునీతలు ప్రథమ స్దానం, 2 కె.ఎమ్‌లోనూ ఫస్ట్ ప్లేస్ సాధించారు. పి పుష్పలత 800, 1500మీ.లలో సెంకడ్ ప్లేస్ సాధించారు. జావిలింగ్‌లో ఎం శ్రావణి ఫస్ట్‌ప్లేస్, డిస్కస్ త్రోలో సెకండ్ ప్లేస్, జి సాయి ప్రియ షాట్ ఫుట్‌లో సెకండ్‌ప్లేస్, హెమర్‌త్రోలో ఫస్ట్‌ప్లేస్, ఆర్ శాంతాభాయి 200,400మీటర్లలో ఫస్ట్ ప్లేస్ సాధించారు. విజేతలు ఈ నెల 28,29లో జరిగేరాష్ట్రస్దాయి పోటీలలో పాల్గొంటారని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వారిని అభినందించి తెలిపారు. కార్యక్రమంలో పిడి ఈదర ఆదిబాబు, పిఈటి షకీలా పాల్గొన్నారు.



# విక్టరీ డిగ్రీ కళాశాలలో మూడు రోజుల ఆజాదీ కా వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** స్దానిక విక్టరీ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ ఎరువా కోటిరెడ్డి అధ్యక్షతన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలు నిర్వహించారు. మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నట్లుఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన రూరల్ ఎస్ఐ ఈ బాల నాగిరెడ్డి, భావన జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎం శ్రీనివాసరావులు మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమం విశేషాలు గుర్తు చేసారు. ప్రాణాలు త్యాగం చేసిన ఎందరో మహనీయులు జీవిత విశేషాలను ఎస్ఐ బాల నాగిరెడ్డి, డైరెక్టర్ ఎం శ్రీనివాసరావులు వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వి సుబ్బారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# గోరంట్ల సింగరకొండయ్య చౌదరికి సత్కారం

**చిలకలూరిపేట, ఆగస్టు13,ప్రభాతవార్త:** తెలుగునాటక రంగం ఉన్నంతవరకు గోరంట్ల సింగరకొండయ్య చౌదరి పేరు అజరామరంగా వెలుగుతూనే ఉంటుందని తెలుగుదేశం పార్టీ




మహిళానాయకులు తెలిపారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యదర్శి అయిన గోరంట్ల సింగరకొందయ్య చౌదరి అనంతపురంలో ప్రతిష్టాత్మక బళ్లారి రాఘవ అవార్డు అందుకున్న నేపధ్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో తెలుగుదేశం పార్టీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పోపూరి లక్ష్మీ, టిడిపి మహిళా నాయకురాలు అద్దంకి అనితాబాయ్, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి మహిళా కౌన్సిలర్లు జంగా సుజాత, రాయిన హరిత, టిడిపి నాయకులు గోపాళం నాగేశ్వరరావు, షేక్ అజారుద్దిన్ తదితరులు ఘనంగా సింగరకొండయ్య చౌదరిని సత్కరించారు.

# అజాదీకా అమృత్ మహోత్సవ్ గోడపత్రిక ఆవిష్కరణ

**చిలకలూరిపేట, ఆగస్టు13,ప్రభాతవార్త:** జయజయసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్రించిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ గోడ పత్రికలను శనివారం పట్టణ సిఐ జి రాజేశ్వరరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుడు గర్వించదగినది 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనుభావులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశానికి స్వేఛ్చ స్వతంత్రం వచ్చేలా త్యాగం చేశారని, వారి త్యాగాన్ని మనందరం గుర్తుంచుకుని దేశ రక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్దానిక ఫైర్ ఆఫీసర్ అన్వేష్ రెడ్డి, ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి బాలాజి, దేవరకొండ నాగేశ్వరరావు, కొరివి రంగయ్య పాల్గొన్నారు.



# పేద ప్రజలకు జగనన్న సంక్షేమ పథకాలు ఆసరాగా నిలుస్తున్నాయి

## : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని

**నాదెండ్ల,ఆగస్టు13,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద బడుగు, బలహీన, ముస్లిం, మైనారిటి వర్గాలకు జగనన్న సంక్షేమ పథకాలు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా



చిరుమామిళ్ల గ్రామంలో గడప గడప కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

మంత్రి విడదల రజిని అన్నారు. మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరుమామిళ్ల గ్రామ మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రి విడదల రజినికి ఘన స్వాగతం పలికారు. గ్రామ సెంటర్‌లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాలకు మంత్రి విడదల రజిని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, ఆమూల్ పాల కేంద్రాన్ని ఆమె ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గ్రామ సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మీ, సొసైటి అధ్యక్షుడు సింగారెడ్డి కోటిరెడ్డి, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, నాదెండ్ల మండల వైసిపి నాయకులు, అదికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో వాలంటీర్ల అక్రమాలను సహించేది లేదు

## : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు13,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో వాలంటీర్ల అక్రమాలను సహించేదిలేదని, అధికారంలోకి వచ్చిన వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అటువంటి వాలంటీర్ల జాబితా తయారుచేయాలని పార్టీ నాయకులకు, పార్టీ వార్డుల అధ్యక్ష, కార్యదర్శులకు తెలియచేశారు. శనివారం తన నివాసంలో ఎర్పాటుచేసిన పార్టీ సమీక్ష, సమావేశాలలో భాగంగా 26,27,28,33 వార్డుల వారీగా ప్రత్తిపాటి సమీక్షలు నిర్వహించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ వార్డులలో తెలుగుదేశం పార్టీవారు అను నెపంతో వివిధ సంక్షేమ పథకాల లబ్దిదారులను తొలగిస్తే సహించేది లేదని తెలిపారు.అర్హులై ఉండి లబ్దిదారుల జాబితానుండి తొలగిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికలు అన్యాయానికి, అక్రమాలకు, నిజాయితీకి, నిబద్ధతకు మధ్య జరగబోయే ఎన్నికలు అని తెలియచేశారు. కావున ప్రతి వార్డులో పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారికి పార్టీలో తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలియచేశారు. 2024 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా వార్డులోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు కదం తొక్కాలని వారికి ప్రత్తిపాటి దిశా నిర్దేశం చేశారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

# చైతన్య లిటిల్స్‌లో స్వాతంత్ర్య సమరయోధులు వేషధారణ పోటీలు

**చిలకలూరిపేట, ఆగస్టు13,ప్రభాతవార్త:** పట్టణంలోని గాంధీపేటలో ఉన్న చైతన్యలిటిల్స్ పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు వివిధ స్వాతంత్ర్య సమరయోధల వేషధారణపై ఫ్యాన్సీడ్రస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సరి, ఎల్‌కేజి, యుకేజి చిన్నారులు, ఝాన్సీలక్ష్మీభాయ్, తాంతియాతోపే, భగత్‌సింగ్, రాణిచెన్నమ్మ, భరతమాత, నేతాజి, చాచానెహ్రూ, ఇందిరాగాంధీ, మదర్‌తెరిస్సా, బేగం హజరత్‌మహల్, అన్నదాతవంటి వివిధ దేశానాయకులు వేషధారణలతో వారియొక్క గొప్పతనాన్ని, దేశంకోసం వారు చేసిన త్యాగాలను ముద్దులొలికే మాటలతో విశదీకరించిన విధానం ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల డైరెక్టర్ ఈదర వెంకట గిరిష్‌బాబు మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య ఫలాలను మనందరికి సంపూర్ణంగా అందించటం కోసం ప్రాణత్యాగాలను చేశారని తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు ఆయన నివాళులర్పించారు. అనంతరం వేషధారణ పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డివి లక్ష్మీ, ఎఐ రామకృష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్దిని, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అవగాహన...లో హర్ ఘర్ తిరంగా

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత నాలుగు రోజుల నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం క్రింద సంస్థ సభ్యులందరికీ జాతీయ జెండాలు పంపిణీ చేసింది.అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జెండా పంపిణీ కేంద్రం నుండి 364మందికి జెండాలు ఇవ్వడం జరిగింది.సంస్థ సభ్యుల ఇళ్ళకు వెళ్ళి 215మందికి జెండాలు ఇవ్వడం జరిగింది.శనివారం సాయంత్రం 4గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగిన జెండాల పంపిణీ కార్యక్రమంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి పాల్గొని సంస్థ సభ్యుల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా అవగాహన సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు.మువ్వన్నెల జెండాకు వందనం చేసేటప్పుడు ఆస్ఫూర్తి పతాకరూపకర్త పింగళి వెంకయ్యను గుర్తు చేసుకోవాలన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 14సాయంత్రం వరకు జెండాల పంపిణీ కొనసాగిస్తామన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు సుబ్బారెడ్డి,వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

# మువ్వన్నెల జెండాను మున్సిపల్ ఆఫీసుపై ఎగురవేసిన "గుంటూరు కేసరి"

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** 1922డిసెంబర్ 5వ తేదిన గుంటూరు మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికైన నడింపల్లి నరసింహారావు గుంటూరు మున్సిపల్ భవనంపై బ్రిటిష్



ఆజ్ఞలను దిక్కరించి కాంగ్రెస్‌పతాకంగా పిలువబడుతున్న మువ్వన్నెల జెండా ను ఎగురవేసి సంచలనం సృష్టించారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నడింపల్లికి నివాళులర్పించారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా గుంటూరుకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నడింపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్య క్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ జాతీయజెండా గురించి చర్చించే సమయంలో నడింపల్లి నరసింహారావు సాహసం గురించి అందరూ తెలుసుకోవాలన్నారు.మున్సిపల్ భవనంపై దేశం మొత్తంలో మొట్టమొదటి సారిగా నడింపల్లి మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించి గుంటూరుకి పేరు తెచ్చారన్నారు.అప్పటి కలెక్టర్ రూథర్ ఫర్డ్ కూడా నడింపల్లిని అరెస్టు చేయలేక పోయారన్నారు.జెండా ఉదంతంపై బ్రిటిష్ పార్లమెంట్‌లో చర్చ జరగ్గా విచారణ కమిటీ వేశారని ఆ కమిటీముందు అందరూ చైర మ్‌న్ సాహసానికి గర్విస్తున్నామన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి 'కన్నా' జన్మదిన వేడుక

**గుంటూరు అర్బన్, ఆగష్టు 13, ప్రభాతవార్త :** అజాత శత్రువుగా నిలిచి రాజకీయాలకే వన్నె తెచ్చిన ప్రజా నాయకుడు కన్న లక్ష్మీనారాయణ అని జడ్‌ఆర్‌యుసిసి సభ్యులు కంకణాల శంకర్ పేర్కొన్నారు.శనివారం కన్న 69వ జన్మదిన వేడుకలు గుంటూరు నగరంలో ఘనంగా జరిగాయి.శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శంకర్ కన్నా నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కన్నా లక్ష్మీనారాయణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని కంకణాల శంకర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# విలన్‌గా సంగీత దర్శకుడు కోటి



సుంకర బ్రదర్స్ సమర్పణలో అభిలాష సుంకర, దీపిక ఆరాధ్య హీరోహీరో యిన్లుగా రాబోతున్న చిత్రం 'పగ పగ పగ'.. వినోదా త్మకంగా సాగే క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. డైరెక్టర్ రవి శ్రీ దుర్గా ప్రసాద్ ఈచిత్రాన్ని వినూత్నంగా రూపొందించారు.. నిర్మాతగా సత్యనారాయణ సుంకర, సహనిర్మాతగా సత్యవతి ఈచిత్రాన్ని భారీఎత్తున నిర్మించారు. తాజాగా విడుదల చేసిన సినిమా పోస్టర్‌కు విపరీతమైన స్పంద న వచ్చింది. తాజాగా ఫైట్‌మాస్టర్ రామ్ లక్ష్మణ్ చేతులమీదుగా ఈమూవీ మోషన్ పోస్టర్ ను విడుదల చేయించారు.. మోషన్ పోస్టర్ చూపించిన తీరు, అందులోని డైలాగులు అందరినీ ఆకట్టుకున్నాయి.. ఇక ఈ చిత్రంతో ప్రముఖ సంగీత దర్శకుడు కోటి ప్రతినాయకుడిగా కన్పించబోతున్నారు.. కోటి నటించిన పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు మెహర్ రమేష్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ గ్లింప్స్‌లో కోటి తన డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్, లుక్‌తో అందరినీ మెప్పించారు. ఈచిత్రంలో బెనర్జీ, జీవికె నాయుడు, కరాటే కళ్యాణి , భరణి శంకర్, రాయల్ హరిశ్చంద్ర, సంతప్, జబర్దస్త్ వాసు, ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం కోటి అందించారు.. త్వలరో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. విడుదల తేదీని మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు.

# ఓటిటిలో 'తమిళ్ రాకర్స్'

సినిమా విడుదలైన గంటల్లోనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ దక్షిణాది చిత్రాలకు కీడు చేస్తున్న 'తమిళ్ రాకర్స్' గురించి ప్రేక్షకులకు పరిచయం ఉంది.. వీళ్ల నెట్‌వర్క్ ఎలా పనిచేస్తుంది అనే నేపథ్యంలో ప్రముఖ నిర్మాణ సంస్థ రూపొందిన వెబ్‌సిరీస్ తమిళ రాకర్స్..ఈసినిమాలో అరుణ్ విజయ్, వాణి బోజన్ రపధాన పాత్రల్లో నటించారు.. అరుణ నిర్మాణ సారధ్యంలో దర్శకుడు అరివఝుగన్ రూపొందించారు.. సోని లివ్ ఓటిటిలో ఈనెల 19న ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా చిత్ర బృందం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు



మాట్లాడుతూ, తమిళ రాకర్స్ దక్షిణాది చిత్రాలతోపాటు బాలీవుడ్‌కు కూడ ప్రమాదకరంగా తయారయ్యారన్నారు. వీళ్లు ఎలా పనిచేస్తున్నారు.. అనే అంశాన్ని కథగా చేసుకుని ఈ వెబ్‌సిరీస్‌ను రూపొందించినట్టు తెలిపారు వాళ్లు సినిమాలను ఎలా ఫిల్మింగ్ చేస్తున్నారు. ఎలా అప్‌లోడ్ చేస్తున్నారు. వీళ్లు ఇలా కొత్త సినిమాలను వెబ్‌సైట్‌లో పెట్టటం వల్ల ఏ ప్రయోజనం ఆశిస్తున్నారు వీళ్ల నెట్‌వర్క్ ఎలా పనిచేస్తోంది.. అనే ప్రశ్నలకు మాచిత్రంలో సమాధానం చెప్పబోతున్నామని అన్నారు.. కార్యక్రమంలో హీరో అరుణ్ విజయ్, నిర్మాత అరుణ గుహ, హీరోయిన్ వాణీ భోజన్ తదితరులు మాట్లాడారు.

# నాగ్ అశ్విన్‌చే 'లవ్' టైటిల్ లోగో

ఓ విభిన్నమన కథ,కథనాలతో సహజత్వానికి దగ్గరగా రాబోతున్న సరికొత్త చిత్రం 'లవ్'.. రామరాజు, సోనాక్షి వర్మ, అభి, ప్రీతిసింగ్, శ్రీ। కృష్ణ , డాక్టర్ మారుతి సకారం తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ఈసినిమా టైటిల్ లోగోను ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ విడుదల




చేశారు.. గిరిజన నేపథ్యంలో స్వచ్ఛమైన ప్రేమకథతో రాబోతున్న ఈసినిమా ప్రతి ఒక్కరికీ రీచ్ అవ్వాలని, అందులో భాగంగానే నేడు తాను ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తున్నానని అన్నారు.. వాస్తవానికి చాలా దగ్గరగా ఈ కథ, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర దర్శక, నిర్మాతలు చెబుతున్నారు.. టిఎంఎస్ బ్యానర్‌లో ప్రీతమ్ ఆర్ట్స్ , ఎస్ఎన్ క్రియేషన్‌స కలయికతో మహేందర్‌సింగ్, శైలజ తాటిచెర్ల, శ్రీనారాయణ నిర్మాతలుగా రూపొందించిన ఈచిత్రంలో అందరూ నూతన నటీనటులు నటించారు. శ్రీనారాయణ దర్శకత్వంలో మనస్సుకు హత్తుకునే ఎమోషన్స్‌తోపాటు ఆడజాతికి సంబంధించిన ఓ గొప్ప సందేశం కూడ అంతర్లీనంగా ఉంటుందని తెలిపారు.. ఈసినిమా మొత్తం ఆటవిక నేపథ్యంలో సాగుతుండటం విశేషం..

# మణిసాయితేజ 'మెకానిక్' ప్రారంభం



టీనా శ్రీ క్రియేషన్స్ పతాకంపై మున్నా , కొండ్రాసి ఉపేందర్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మెకానిక్'.. ఈ చిత్రం ద్వారా ముని సహేకర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం కంప్లీట్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో గ్రామీణ నేపథ్యంలో ఒక బర్నింగ్ ప్రాబ్లమ్ నేపథ్యంలో వినో దానికి పెద్ద పీట వేస్తూ సందేశాత్మకంగా రూపొందనుంది.. మణిసాయితేజ టైటిల్ రోల్ ప్లే చేస్తున్న ఈచిత్రంలో రేఖ నిరోషా హీరోయిన్‌గా నటిస్తోంది.. తనికెళ్ళ భరణి, నాగ మహేష్, సూర్య, చత్రపతి శేఖర్, సంధ్యాజనక్, సునీత మనోహర్,దొరబాబు, కిరీటి దామరాజు, బిందాస్ భాస్కర్, ఘర్షణ శ్రీనివాస్, తదితరులు నటిస్తున్నారు.

# పవర్‌స్టార్‌చే 'కళాపురం' ట్రైలర్

'పలాస 1978', శ్రీదేవి సోడా సెంటర్ వంటి రా అండ్ రస్టిక్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన కరుణకుమార్ ఈసారి అందుకు భిన్నంగా కామెడీ డ్రామా కాన్సెప్ట్‌తో తెరకెక్కిస్తున్న చిత్రం కళాపురం.. ఈ ఊరిలో అందరూ కళాకారులే సినిమా క్యాప్షన్... ఆగస్టు 26న ఈచిత్రం విడుదల



కానుంది.. సాధారణ సినీ ప్రేక్షకులే కాదు.. సినీ విమర్శకులు సైతం కరుణకుమార్ డిఫరెంట్ సినిమాను ఎంపిక చేసుకుని వాటిని తెరపైకి తెస్తున్న తీరుని ఆసక్తిగా గమనిస్తున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్, ఆర్ 4 ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రజనీ తాళ్లూరి, కళాపురం సినిమాను నిర్మిస్తున్నారు.. సత్యం రాజేష్, చిత్రం శ్రీను, రక్షిత్ అట్లూరి తదితరులు నటించారు.. ఇప్పటికే విడుదలైన కళాపురం సినిమా ఫస్ట్‌లుక్, టీజర్, పోస్టర్లు, సాంగ్స్ అన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి.. ఇపుడీ అంచనాలను మరింతగా పెంచేలా మేకర్స్ సినిమా ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని యూనిట్‌ను అభినందించారు. ఓ దర్శకుడు, ఓ నిర్మాత కలిసి సినిమా చేయాలను కుంటారు.. అయితే తాను ఉంటున్న కళాపురం గ్రామంలో కొంత సినిమా షూటింగ్ చేయాలనే కండీషన్ మీద నిర్మాత సినిమాను స్టార్ట్‌చేస్తాడు. అయితే డబ్బు కోసం మధ్యలో పోలీసులు, విలన్ ఎంట్రీ ఇస్తారు. అలాంటి పరిస్థితుల్లో దర్శకుడు, నిర్మాత కలిసి సినిమాను ఎలా పూర్తి చేశారనేదే సినిమా. సత్యం రాజేష్ ఇందులో డైరెక్టర్ పాత్రలో నటించారు.

# 'ఖుదీరామ్ బోస్' బయోపిక్

జాగర్లమూడి పార్వతి సమర్పణలో గోల్డెన్ రెయిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాకేష్ జాగర్లమూడి, వివేక్ ఓబెరాయ్, అతుల్ కులకర్ణి, నాజర్, రవిబాబు, కాశీవిశ్వనాద్ నటీనటులుగా ప్రతిభావంతుడైన విద్యాసాగర్ రాజు దర్శకత్వంలో నూతన నిర్మాత విజయ్ జాగర్లమూడి నిర్మిస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు బయోపిక్ చిత్రం 'ఖుదీరామ్ బోస్'.. తెలుగు,తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా రూపొందుతున్న ఈచిత్రం శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంది... అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో విడుదల చేయటానికి మేకర్స్



సన్నాహాలు చేస్తున్నారు.. ఈసందర్భంగా ఈసినిమా టైటిల్ ఫస్ట్‌లుక్‌న భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు..ఈసందర్భంగా ఆయన యూనిట్‌ను అభినందించారు.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అతి పిన్న వయస్కుడైన మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ఖుదీరామ్ బోస్. ఆయన 1889లో జన్మించారు.. అయితే ప్రసిద్ధ ముజఫర్‌పూర్ కుట్ర కేసులో బ్రిటీష్‌రాజు చేత దోషిగా నిర్ధారింపబడి 1908లో మరణశిక్ష విధంబడ్డాడు. ఈకేసు విషయంలో జరిగిన కుట్ర విషయం చరిత్రను అనుసరించే విద్యార్థులు బాగా తెలుసు.. ఇందులో రాకేష్ జాగర్లమూడి తొలిసారిగా నటుడిగా పరిచయం అవుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో అత్యుత్తమ నటన కనబరిచారు.. సంగీత దర్శకుడు మణిశర్మ చక్కటి సంగీతం అందించారు.. అన్ని కార్యక్రామలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలుచేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

vaartha.com



న్యూ ఫొటోషూట్ ఐశ్వర్య మీనన్

# 'పోయే పోయే ఏనుగు పోయే'

పికెఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై కెఎస్ నాయక్ దర్శకత్వంలో మాస్టర్ శశాంత్, మరో ఇద్దరు చిన్నారులు ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'పోయే పోయే ఏనుగు పోయే'.. పవనమ్మాళ్ కేశవన్ నిర్మించిన ఈచిత్రంలో ఏనుగు కీలకపాత్ర పోషిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. కాగా ఈచిత్రం ఆడియో రిలీజ్ వేడుకను సెప్టెంబర్ 1న నిర్వహి స్తున్నట్టు నిర్మాత తెలిపారు. ఒక ఏనుగును చిన్న పిల్లలు ఎలా కాపాడారు? అనే కథాంశంతో ఈ చిత్రాన్ని దర్శకుడు రూపొం



దించారు.. విలన్‌కు ఒక నిధి మ్యాప్ దొరుకుతుంది.. ఆ నిధి దక్కాలంటే ఒక ఏనుగు పిల్లను బలివ్వాలని ఒక మంత్రగాడు చెబుతాడు.. ఒక ఏనుగుల వేటగాడిని కలిసి ఏనుగును సొంతం చేసుకున్న విలేన్ నుంచి ఆ ఏనుగుల వేటగాడి కుమారుడు ఏనుగును ఎలా తప్పించాడు? అనేదే చిత్రంలో ప్రధాన కథాం



శంగా ఉంటుందన్నారు. బాహుబలి ప్రభాకర్,రఘుబాబు, చిత్రం శీను, తమిళ ఫేమ్ మనోనబాల తదితరులు నటిస్తున్నా రు.. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సెప్టెంబర్ 1న ఈచిత్రం ఆడియోను విడుదల చేసి, వెనువెంటనే చిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



ఈవెంట్ పిక్: నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా చిత్రం బింబిసార చిత్రాన్ని వీక్షించి వస్తున్న నటసింహ నందమూరి బాలకృష్ణ. చిత్రంలో హీరో కళ్యాణ్‌రామ్

# మంచి సినిమాలు తీస్తే ఆడియెన్స్ థియేటర్స్‌కు వస్తారు: హీరో నిఖిల్

ఎనర్జిటిక్ యంగ్ హీరో నిఖిల్, చందు మొండేటి దర్శకత్వంలో కార్తికేయ మూవీకి సీక్వెల్‌గా వచ్చిన సినిమా కార్తికేయ2.. ఈచిత్రం శుక్రవారం విడుదలైన హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. క్రేజీ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మించారు.. చిత్రంలో ముగ్ధ పాత్రలో అనుపమ పరమేశ్వరన్ నటించింది.. నిఖిల్‌కు జోడీగా ఆమె నటన ఆకట్టుకుంది.. ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్‌ఖేర్ ముఖ్యపాత్రలో కన్పించారు. ఈ



చిత్రం యూనిట్ నిర్వహించిన వేడుకలో తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ప్రముఖ సీనియర్ దర్శకుడు సింగీత శ్రీనివాసరావు, ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్, యంగ్ హీరోస్ సిద్ధూ జొన్నలగడ్డ, అడవి శేష్ వేడుకలకు హాజరయ్యారు. సింగీతం శ్రీనివాసరావు మాట్లాడుతూ, కార్తికేయ మూవీ నిర్మాత వివేక్‌గారు వేడుకకు రావాలని పిలిచినపుడు నాకెవరూ తెలియదు.. ఎలా రావాలి అనుకున్నానని అన్నారు. కానీసినిమా తీసిన స్పిరిట్ నన్ను ఇక్కడకు నడిపించిందన్నారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. సినిమా ఇండ్రస్టీకి క్లిష్ట పరిస్థితి వచ్చినపుడు సినిమానే దాన్ని ఓవర్ కేం చేస్తుందన్నారు.. ఎటువంటి పరిస్థితులకు సినిమా ఇండస్ట్రీలొంగలేదు అని అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు.. మూడు పువ్వులు ఆరుకాయలుగా సినీ పరిశ్రమ ముందుకు వెళ్లాలని కోరారు. ఈచిత్రం మంచి హిట్ సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ మంచి కంటెంట్‌తో సినిమాలు వస్తే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని అన్నారు.. బింబిసార, సీతారామం చిత్రాలు నిరూపించాయని అన్నారు.. ఈసినిమాకు నిర్మాతలు చాలా సపోర్ట్‌చేశారని అన్నారు. అనుపమ తనకంటే అన్నింటిలో ముందు ఉందన్నారు.. మైనస్ డిగ్రీల చలిలో కూడ నటించిందన్నారు. ఇస్కాన్ ఆర్గనైజేషన్‌కు థాంక్స్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు చందు మొండేటి, అనుపమ పరమేశ్వరన్ మాట్లాడారు.

# 'ఏయ్ బుజ్జి నీకు నేనే' ఆడియో

సంజన చరణ్ సమర్పణలో ఎస్ఎస్ మూవీ కార్పొరేషన్ బ్యానర్‌పై సతీష్ మేరుగ, హృతికా సింగ్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం ఏయ్ బుజ్జి నీకు నేను... హీరోగానే కాకుండా ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు, నిర్మాత, దర్శకత్వ బాధ్యతలను సతీష్ మేరుగ నిర్వహిస్తున్నారు. అన్ని కార్యక్రామలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది.. తాజాగా ఈచిత్రం ఆడియో విడుదల వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ ఆడియో



సిడిని ఆవిష్కరించారు.. యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఎస్ఐ కృష్ణమూర్తి, సిఐ రామిరెడ్డి, తెలంగాణ స్టేట్ ఫీచర్స్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్, మీలో ఒకడు దర్శకుడు కుప్పిలి శ్రీనివాస్, నటుడు దేవా తదితరులు హాజరయ్యారు.. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకున్నారు.. బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, చిన్న సినిమాలకు మద్దతు ఇస్తే ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. మరిన్ని మంచి సినిమాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మంచి కంటెంట్‌తో ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలుస్తోందన్నారు. అందరికీ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. సతీష్‌మేరుగ మాట్లాడుతూ ఒక సినిమాకు పనిచేయటం అంటే చాలా గొప్ప విషయం అన్నారు. సినిమా అవుట్‌పుట్ చూసిన తర్వాత ఈసినిమాకు తానుపడిన కష్టమంతా మర్చిపోయానన్నారు.. అంత బాగా అవుట్‌పుట్ వచ్చింద న్నారు.. నిర్మాణ సమయంలో చాలా ఇబ్బందులు తలెత్తాయని వాటిని అధిగమించి ఇవాళ విడుదలకు తీసుకొచ్చానని అన్నారు.. వేణుగోపాల్‌గారి సహకారం మరువలేనిదన్నారు.. త్వరలో విడుదల తేదీ సంబంధిత వివరాలను తెలియజేస్తానని తెలిపారు.

# ఢిల్లీ స్వాతంత్ర్యవేడుకలకు ఏడువేలమంది ఆహ్వానితులు

## పదివేలమందికి పైగా పోలీసులతో బందోబస్త్



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఆజాదీకా అమృతమహోత్సవ్ సందర్భంగా దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఢిల్లీలో జరిగే పేరేడ్‌కు సుమారు ఏడువేల మందికిపైగా ఆహ్వానితులు వస్తారని ఢిల్లీపోలీసులు అంచనావేసారు. ఇందుకోసం 15వ తేద ఎర్రకోటవద్ద బందోబస్తుకు 10వేలమంది పోలీసులను నియమి స్తున్నారు. బహుళ అంచెల వ్యవస్థలో భద్రత కొనసాగు తుంది. ముఖకవళికలగుర్తింపు ఎఫ్ఆర్ఎస్ కెమేరాలు ఏర్పాటుచేస్తున్నారు. ఎర్రకోటప్రవేశ ద్వారం వద్దనే ఈ ఏర్పాట్లు ఉంటాయి. ప్రధానిమోదీ 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగి స్తారు. ఢిల్లీపోలీసులు 400మందికిపైగా పతంగులను పట్టుకునేవారిని, ఇంటిపైకప్పులపై గస్తీకోసం ప్రత్యేక సిబ్బందిని సమస్యాత్మక ప్రాంతాల్లో నియమించారు. ఎర్రకోటకు ఐదు కిలోమీటర్ల పరిధిలో పూర్తిస్థాయిలో ఎలాంటి పతంగులు ఎగురవేయకూడదని నిషేధాజ్ఞలు విధించారు. జాతీయ పతాకం ఆవిష్కరించేతవరకూ పతంగులను అనుమతించరు. అలాగే డిఆర్‌డిఒనుంచి యాంటి డ్రోన్ వ్యవస్థను కూడా అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. లంచ్ బాక్సులు, మంచినీటి బాటిళ్లు, రిమోట్‌కంట్రోల్ కారు కీలు, సిగరెట్ లైటర్లు, బ్రీఫ్‌కేసులు, హ్యాండ్‌బాగ్‌లు, కెమేరాలు, బైనాక్యులర్లు, గొడుగులు వంటి ఉత్పత్తులను ఎర్రకోట పరిధిలోకి అనుమతించరు. పోలీస్‌శాంతిభద్రతల విభాగం ప్రత్యేక కమిషనర్ దీపేంద్ర పాఠక్ మాట్లాడుతూ 144వ సెక్షన్ ఇప్పటికే అమలులో ఉందని, పతంగులు, బెలూన్లు లేదా చైనా లాంతర్లు ఎవరు ప్రయోగించినా వారిని అదుపులోకి తీసుకుంటామని, 13నుంచి 15వరకూ వీటిని అనుమతించబోమని చెప్పారు. ఆనంద్ విహార్ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్‌వద్దనుంచే 22000కిపైగా తపాకీ గుళ్లను స్వాధీనంచేసుకుని ఆరుగురిని అరెస్టుచేసారు. దీనితో పోలీసులు ఇక ఆగస్టు 15 పూర్తయిన తర్వాతకూడా ప్రతినిత్యం గస్తీ తిరుగుతారని తెలిపారు. వెయ్యికిపైగా కెమేరాలను ఉత్తర, మధ్య ప్రాంతంలోను, న్యూఢిల్లీ జిల్లాయూనిట్లలోను నియమించారు. ఈ కెమేరాలను వివిధ రూట్ల మొత్తం పర్యవేక్షించేందుకు వినియోగిస్తున్నట్లు ప్రత్యేక కమిషనర్ చెప్పారు. విద్రోహచర్యలకు తావులేని విధంగా పోలీసులు తనిఖీలు ముమ్మరంచేసారు. హోటళ్లు, గెస్టు హౌస్‌లు, పార్కింగ్ లాట్లు, రెస్టారెం ట్లను తరచూ తనిఖీలు చేస్తున్నారు. పారా గ్లైడర్లు, హ్యాంగ్ గ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్లు వంటివాటిని గగనతలంలోకి అనుమతించకుండాపోలీసులు గత జులై 22నుంచే నిషేధ ఆజ్ఞలుప్రకటించారు.



## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

### 59.44కోట్లకు చేరిన కేసులు, 64.52 లక్షలమంది మృతులు

**జెనీవా, ఆగస్టు 13:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 4.54 లక్షలకేసులు కొత్తగా వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 76,256 మందికి కరోనాసోకుతుంటే 828 మంది చనిపో తున్నారు. ప్రపంచదేశాల్లో శనివారం నాటికి 59.44 కోట్లమందికి కరోనాసోకి 64.52 లక్షలమంది చనిపోయారు. మరో 45,740 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.66 కోట్లకుపైబడ్డాయి. మరో 2.13 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.85 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 18.89 లక్షలమంది చనిపోయారు. మరో 9444 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.05 కోట్లవరకూ ఉన్నాయి. మరో 60.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.24 కోట్లమందికి కరోనాసోకి 15.13 లక్షలమంది చనిపోయారు. మరో 9892 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో చేరారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.62 కోట్లకుపైగా కేసులుంటే వారిలో 14.55 లక్షలమంది చనిపోయారు. మరో 14,686 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 79.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.29 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.20 లక్షలమంది చనిపోయారు. మరో 10,575 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.06 కోట్లకుపైగా నమోదుకాగా ఆమరో 10.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపో యారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,06,604 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.18 కోట్లమంది వైరస్‌తో బాధపడుతుంటే వారిలో 18,072 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.14 కోట్లకుపైగా ఉంటే మరో 3.62 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు.

## సతీమణితో కలిసి జెండా ఎగురవేసిన అమిత్ షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాలు గడుస్తోన్న వేళ, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం కింది హర్‌ఘర్ తిరంగా ఉత్సవంలో దేశప్రజలు పాల్గొం టున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు తమ ఇళ్లపైత్రివర్ణ పతాకాలు ఎగురవేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుని చ్చారు. ఈ పిలుపునందుకొని కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర మంత్రులు, ప్రజలు తమ ఇళ్లపై జెండా ఎగురవేశారు. అమిత్ షా తన సతీమణితో కలిసి ఈ వేడుకలో పాల్గొన్న దృశ్యాలను బిజెపి ట్విట్టర్‌లో షేర్ చేసింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ గువాహటిలో ర్యాలీకి నాయకత్వం వహించారు. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు నేను దేశ ప్రజలతో కలిసి నడిచాను అని ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్ వెల్లడించారు. ఆయన కొచ్చిలోని తన ఇంటివద్ద జెండాను ఎగురవేశారు. మరో నటుడు మమ్ముట్టి కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. సరిహద్దు దళం ఐటిబిపి కూడా ఈ వేడుకల్లో పాల్గొంది.

# ఇదొక 'లంచం..మంచం ప్రభుత్వం'

## కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు



**బెంగళూరు, ఆగస్టు 13:** 'కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలంటే యువకులు లంచం ఇవ్వాలి. యువతులు అయితే మరో రకంగా సహక రించాలి' అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక్ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల విషయంలో అవినీతి జరుగుతోందని ఆరోపించే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే తనయుడైన ప్రియాంక్ చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై బిజెపి ఎదురు దాడికి దిగింది. కలబురగిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రియాంక ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. సిఎం అంటే కామన్ మ్యాన్ అని ప్రకటించుకున్న బొమ్మై పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ఖర్గే అన్నారు. ప్రభుత్వం అన్ని ఉద్యో గాలను తమకు ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. ఈ ప్రభుత్వాన్ని తాను కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక ఖర్గే వివా దాస్పద వ్యాఖ్యలు 'లంచం, మంచం' ప్రభుత్వమని అనేందుకు సంకో చించనని వ్యాఖ్యానించారు. ఎస్సై నియామ కాలకు నిర్వహించిన పరీక్షల్లో అక్ర మాలతో మూడు లక్షల మంది అభ్యర్థులకు అన్యా యం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యో గాలకు మగాళ్లు అయితే లంచం ఇవ్వాల్సి వస్తోందని, యువతులు అయితే మరో రక మైన ఒత్తిడి వస్తోందంటూ పేర్కొన్నారు. యువతతో ఈ ప్రభుత్వం ఆటలాడు కుంటోందని ఆరోపించారు. అక్రమాలను బయటపెట్టిన తనను సిఐడి అధికా రులతో నోటీసులు పంపించి బెదిరిం చేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వహించిన అన్ని పోటీ పరీక్షలకు సంబంధించి సమగ్ర దర్యాప్తుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు.

## సోనియా గాంధీకి మరోసారి కరోనా



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ మరో మారు కరోనా బారినపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఇడి) విచారణకు ముందు కరోనా బారినపడిన సోనియా గాంధీ, పోస్ట్ కరోనా కారణంగా కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. పోస్ట్ కరోనా ఇబ్బందుల నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాతే ఆమె ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. తాజాగా శనివారం మరోమారు సోనియాలో కరోనా లక్ష ణాలు కనిపించాయి. దీంతో వైద్య పరీక్షలు చేయించుకోగా, ఆమెకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఆమె తన ఇంటిలోనే ఐసోలే షన్‌లోకి వెళ్లిపోయారు. ఇటీవలే మూడు రోజుల పాటు ఇడి విచా రణకు హాజరైన సోనియా గాంధీ,పార్టీ నేతలతో వరుస భేటీలు నిర్వ హిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె కరోనా బారినపడడం విశేషం.

# వాంఖడేకు క్లీన్-చిట్ ఇచ్చిన సిఎస్‌సి

## ఆయన కులధృవీకరణ పత్రాన్ని సమర్థించిన కమిటీ



**ముంబయి, ఆగస్టు 13:** గత యేడాది డ్రగ్స్ కేసులో బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్ తనయుడు అర్యన్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని వార్తల్లో నిలిచారు సమీర్ వాంఖడే. ఆ సమయంలో ఆయన ఎన్‌సిబి జోనల్ డైరెక్టర్‌గా బాధ్య తలు నిర్వర్తిస్తున్నారు. ఆ తర్వాత కేసు విషయంలో వివాదాలకు కేంద్ర బిందు వయ్యారు. కాగా ఆయ నకిప్పుడు కులధృవీకరణ పత్రాల విషయంలో ఊరట లభించింది. కొన్ని నెలల పాటు నడిచిన వివాదంలో కాస్ట్ స్క్రుటినీ కమిటీ క్లీన్ చిట్ ఇచ్చింది. వాంఖడే వద్ద ఉన్న కులధృవీకరణ పత్రాన్ని ఈ కమిటీ సమర్థించింది. వాంఖడే పుట్టు కతోనే ముస్లిం కాదని తెలిపింది. సమీర్, ఆయన తండ్రి హిందూమతాన్ని త్యజించలేదని వెల్లడించింది. అయితే ముస్లిం మతాన్ని మాత్రం స్వీకరించారని పేర్కొంది. వారిద్దరు హిందూ మతం కింద గుర్తించిన మహర్ 37 షెడ్యూల్ క్యాస్ట్‌కు చెందినవారని చెప్పింది. ఈ క్లీన్‌చిట్‌పై సమీర్ వాంఖడే స్పందించారు. సత్యమేవజయతే అని ఒక్క మాటలో ట్వీట్ చేశారు. నేను నిర్వర్తించిన విధుల్ని పక్కనపెట్టి, ఈ వివాదంలోకి నా కుటుంబాన్ని, చివరకు మరణించిన నా తల్లిని లాగడం కలచివేసింది అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్ కేసులో గతేడాది అక్టోబరు 3న ఆర్యన్‌ఖాన్ అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అప్పటి ఎన్‌సిబి ముంబయి జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. క్రూజ్ డ్రగ్స్ కేసులో ఆర్యన్ సహా పలువురిని అరెస్టు చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అంతేగాక నకిలీ కుల ధృవీకరణ పత్రంతో ఉద్యోగం పొందినట్లు ఆయనపై బదిలీల వేటు పడింది.

## చైనా విఘాతం కలిగిస్తే ద్వైపాక్షికంపై ప్రభావం: విదేశాంగ మంత్రి జై శంకర్



**చైనా, ఆగస్టు 13:** సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు చైనా విఘాతం కలిగిస్తే భారత్-చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం పడుతుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఇరు దేశాల సంబంధం ఎప్పుడూ సాధారణమైనది కాదని, సరిహద్దుల్లో పరిస్థితి బాగా లేనంత వరకు ఇది ఇలానే ఉంటుందని చెప్పారు. రెండేళ్ల కిందట లడాఖ్‌లో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ తర్వాత సరిహద్దుల్లో పరిస్థితి పెద్ద సమస్యగా మారిందన్నారు. అయితే రెండేళ్లుగా భారత సైన్యం తన పట్టును కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. అయితే ఇరుపక్షాలు చాలా దగ్గరగా ఉన్న ప్రదేశాల నుంచి భద్రతా దళాలను ఉపసంహరించుకునే విషయంలో కొంత గణనీయమైన పురోగతి సాధించమని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఇరు సేనలు చాలా దగ్గరగా ఉం డడంతో పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని ఆయన అన్నారు. ఇది ప్రమాదకరమైన పరిస్థితి కూడా కావచ్చు కాబట్టి తాము చర్చలు జరుగుతున్నామని మంత్రి చెప్పారు. మరోవైపు చైనా-తైవాన్‌ల మధ్య ఉద్రిక్తతపై భారత్ తొలిసారి స్పందిం చింది. ఏదేశం పేరును పేర్కొ నకుండానే తాజా పరి ణామా లపై ఆందోళన చెందుతున్నా మని తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కొనసాగిం చడానికి కృషిచేస్తున్నట్లు పేర్కొం ది. ప్రస్తుతం పరిస్థితిని మార్చి, ఉద్రిక్తతలను తగ్గించడానికి సంయమనం పా టించాలని కోరుతున్నామని విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిం దమ్ బాగ్చి తెలిపారు. ఏకపక్షచర్యలను నివారించాలని కోరుతున్నామన్నారు.



## మహారాష్ట్రలో మరో శివసేన భవన్

**ముంబై, ఆగస్టు 13:** మహారాష్ట్రలో అధికారంలో ఉన్న శివసేన' పార్టీ మాదంటే మాదంటూ అటు మాజీ ముఖ్యమంత్రి థాక్రే వర్గం, ఇటు రెబల్, తాజా ముఖ్యమంత్రి షిండే వర్గం సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏక్‌నాథ్ షిండే శిబిరం ప్రస్తుతమున్న శివసేనా భవన్‌కు సమాంతరంగా కొత్త శివసేన భవన్ నిర్మించడం కోసం స్థలం వెతుకుతోందని, విడిపోయిన వర్గానికి అది ప్రధాన పార్టీ కార్యాలయం కానుందని పలువురు పేర్కొంటున్నారు. ముంబైలో కొత్తశివసేన భవన్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిచోటా కొత్త శాఖలు, స్థానిక పార్టీ కార్యాలయాలను కూడా తెరవాలని యోచి స్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే కొత్త భవన్ కోసం ఇంకా లొకేషన్ ఫిక్స్ కాలేదని, ముంబైలోని దాదర్‌లో ప్రస్తుతం ఉన్న శివసేన భవన్‌కు దగ్గర్లో మరో స్థలం కోసం వెతుకు తున్నట్లు వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో ఈ సమాంతర సేన భవన్ ఊహాగానాలను కొట్టివేస్తూ, కొత్తగా చేరిన మహారాష్ట్ర మంత్రి ఉదయ్ సమంత్ ఇది కేవలం అపోహ మాత్రమే అని అన్నారు. దాదార్‌లో సమాంతరంగా శివసేన భవన్ నిర్మాణం జరుగుతోందన్న అపోహ ప్రజల్లో ఉందని, అయితే సిఎం షిండే సామాన్య ప్రజలను కలిసేందుకు వీలుగా కేంద్ర కార్యాలయం నిర్మించడం కోసం మాత్రమే ప్రయత్నిస్తున్నామని, శివసేన భవన్‌ను గౌరవిస్తున్నామని, అది అలాగే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# విషంగా మారిన నది నీళ్లు.. టన్నుల కొద్దీ చేపల మృతి



**పోలాండ్, ఆగస్టు 13:** ఒకటి కాదు, రెండుకాదు ఏకంగా వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి. చనిపోయిన చేపలు చనిపోయినట్లు ఒడ్డుకు కొట్టుకు రావడంతో ఆ ప్రాంతమంతా చనిపోయిన చేపలతో నిండిపోయింది. పోలాండ్, జర్మనీ సరిహద్దులో ఉన్న ఓడర్ నదిలో చోటు చేసుకున్న ఈ సంఘటన షాకింగ్‌కు గురిచేసింది. జులై నెల నుంచి చేపలు ఇలా అకారణంగా మృత్యు వాతపడుతున్నాయి. చేపలు చనిపోవడానికి నీటిలోని విష పదార్థాలే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే దీనిపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. చేపలు మృత్యువాత పడడానికి కారణమేంటన్న దానిపై నిపుణులు పరీక్షలు నిర్వహిస్తున్నారు. మనుషులు ఎవరూ నదిలోకి వెళ్లకూడదని అధికారులు ఆదేశాలు జారీచేశారు. ఇదిలా ఉండగా నదికి సమీపంలో ఉన్న కొన్ని ఫ్యాక్టరీల నుంచి వెలువడుతోన్న మెర్క్యూరీని నదిలోకి డంప్ చేయడం ద్వారానే ఇలా జరిగి ఉంటుందని కొందరు అభిప్రాయ పడు తున్నారు. ఇప్పటి వరకు వాలంటీర్లు ఆ నది నుంచి మృత్యువాత పడ్డ 10 టన్నుల చేపలను వెలికితీశారు. ఒడ్డుకు కొట్టుకొచ్చిన చేపలకు సంబంధించిన విడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ నదిలోని నీరుమళ్లీ సాధారణ స్థితికి రావడానికి కొన్నేళ్లు పడుతుందని పోలండ్ ప్రైమ్ మినిస్టర్ తెలిపారు. ఇక పోలాండ్ వాటర్ మేనేజ్‌మెంట్ అధికారులపై పోలిష్ ప్రైమ్ మినిస్టర్ విరుచుకుపడ్డారు. పరిస్థితి చేయిదాటడానికి వారి ఉదాసీనేతే కారణ మని విమర్శించారు. ఇదిలా ఉండగా, నదిలోని నీటి నమూనాలలో పాదరసం అధికస్థాయిలో ఉన్నట్లు తేలింది. జర్మనీ, పోలాండ్ దేశాల మధ్య ఉన్న నదిలో ఈ పరిస్థితి చోటు చేసుకోవడం ఇప్పుడు రెండు దేశాల మధ్య వివా దంగా మారే అవకాశం కనిపిస్తోంది. పరిశ్రమల నుంచి వెలువడే రసాయనాలు ఎంత ప్రమాదకరమో చెప్పడానికి ఈసంఘటన ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది.



## కాబూల్‌లో మహిళల నిరసన.. దాడికి పాల్పడిన తాలిబన్లు

**కాబూల్, ఆగస్టు 13:** ఆఫ్ఘనిస్తాన్ లో అధికారం చేజిక్కి యేడాది సమీపిస్తోన్న వేళ తాలిబన్లు మరోసారి మహిళలపై విరుచుకుపడ్డారు. హక్కుల సాధనకు రాజధాని కాబుల్‌లో వారు చేపట్టిన ఓ నిరసన ర్యాలీని హింసాత్మకంగా అణచివేశారు. మహిళా నిరసనకారులను చెదరగొట్టేందుకు గాల్లో కాల్పులు జరడంతోపాటు వెంబడించి మరీ వారిపై దాడులకు పాల్పడినట్లు మీడియా కథనాలు. గతేడాది ఆగస్టు 15న తాలిబన్లు కాబుల్‌ను స్వాధీనం చేసుకున్న విష యం తెలిసిందే. అప్పటి నుంచి మహిళల హక్కులను కాలరాస్తూ అంతకు ముందు రెండు దశాబ్దాల్లో వారు సాధించిన ప్రగతిని అణగదొక్కుతున్నారని అంతర్జాతీయ సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఈ క్రమంలోనే శనివారం దాదాపు 40 మంది మహిళలు ఉద్యోగ హక్కుతో పాటు రాజకీయ భాగస్వామ్యాన్ని డిమాండ్ చేస్తూ కాబుల్‌లోని విద్యాశాఖ భవనం ముందు ప్రదర్శన నిర్వహించారు. ఆగస్టు 15 బ్లాక్‌డే అని రాసి ఉన్న బ్యానర్‌ను పట్టుకుని ఆహారం, పని, స్వేచ్ఛ కావా లంటూ నినాదాలు చేశారు. అజ్ఞానంతో విసిగిపోయాం,న్యాయం కావాలంటూ ర్యాలీచేపట్టారు.దీంతో తాలిబన్లు తుపాకులతో గాల్లో కాల్పులు జరుపుతూ వారిని చెదరగొట్టారు. ఈ క్రమంలోనే సమీపంలోని దుకాణాల్లో తలదాచుకున్న కొంత మంది మహిళా నిరసనకారులను వెంబడించి దాడులు చేశారు. అక్కడున్న కొంత మంది జర్నలిస్టులపైనా దాడికిదిగారు. అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్ల పాలనలో మహి ళా స్వేచ్ఛకు సంకెళ్లు పడుతున్నట్లు పలు నివేదికలు వెలువడుతున్నాయి. దేశంలో ఇప్పటికే వేలమంది బాలికలు సెకండరీ విద్యకు దూరమయ్యారు. మహి ళలు ఉద్యోగాలుచేయడంపై ఆంక్షలువిధించారు. దూర ప్రయాణం చేయాలనుకునే మహిళలకు తోడుగా దగ్గరి మగ బంధువు ఉంటే తప్ప రవాణా సౌకర్యం కల్పిం చబోమని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే తమ హక్కుల కోసం మహిళలు పలు సందర్భాల్లో గొంతును వినిపించినా ఆంక్షల పరంపర కొన సాగుతోంది. అనేక నెలల తర్వాత తాజాగా మరోసారి నిరసనకు దిగగా దాన్ని అణచివేశారు.



## ఇక మాస్కులు అవసరం లేదు: ఉత్తర కొరియా

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 13:** కరోనాపై పోరులో తమ దేశం విజయం సాధించిందని ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఇటీవల ప్రకటించిన సంగతి విదితమే. దాంతో దేశంలో మాస్కు తప్పనిసరి అన్న నిబంధనను ఆ దేశ అధికారులు ఎత్తివేశారు. ఇతర ఆంక్షలను కూడా సడలించారు. మరోవైపు తమ రాజధాని ప్యాంగ్యాంగ్ ఉత్తర ప్రాంతంలో కరోనా వ్యాప్తికి దక్షిణ కొరియా అధికారులే కారణమని ఉత్తరకొరియా ఆరోపించింది. అవసరమైతే దక్షిణ కొరియా అధికారులను తుడిచి పెట్టేస్తామని హెచ్చరించిన తర్వాత కరోనా నిబంధనలు సడలిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. మన దేశంలో సృష్టించిన ప్రజారోగ్య సంక్షోభం నుంచి బయటపడ్డాం. తక్కువ వ్యవధిలో ప్రాణాంతక వైరస్‌ను నిర్వీర్యం చేసి మన భూభాగాన్ని శుభ్రంగా మార్చుకున్నాం. కాబట్టి వైరస్ పరిమితులు సడలించడం జరిగింది. దేశం మొత్తం అంటువ్యాధి రహిత జోన్‌గా మారనందున, ఫ్రంట్‌లైన్ ప్రాంతాలు, సరిహద్దు నగరాలు, కౌంటీలు మినహా అన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా మాస్కు ధరించే దశను ఎత్తివేశారు' అని ప్యాంగ్యాంగ్ అధికారిక కొరియా సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. మేలో తొలి దశ కేసులు నమోదైన కొన్ని నెలల్లోనే ఉత్తర కొరియా ఈ వారం ప్రారంభంలో కరోనాపై విజయం సాధించినట్లు ప్రకటిం చింది. సరిహద్దు ప్రాంతాలు మినహా సామాజిక దూరం, ఇతర వైరస్ నిరోధక చర్యలను కూడా ఎత్తివేసింది. కానీ శ్వాసకోశ వ్యాధి లక్షణాలతో ఉన్న వ్యక్తులు మాస్కులు ధరించాలని సిఫారసు చేసింది. అలాగే ఉత్తర కొరియన్లు అసాధారణ విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

## 500యేళ్లలో ఎన్నడూ లేనంతగా యూరప్‌లో కరువు



**ప్యారిస్, ఆగస్టు 13:** యూరప్ 500 యేళ్లలో ఎన్నడూ లేనంత కరువు ఎదుర్కొంటుంది. అటు ఇంగ్లంగడ్‌లో కరువు వచ్చే పరిస్థితి ఉందని, దీనికి దేశం ఇంకా సిద్ధంగా లేదని నిపుణులు హెచ్చరి స్తున్నారు. యూకే ప్రస్తుతం కఠిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇటీవల భారీగా నమోదైన ఉష్ణోగ్రతలు, పొడి వాతావరణం, సరైన వర్షాలు కురవకపోవడంతో ప్రఖ్యాత థేమ్స్ నది ఎండిపోతోంది. 1935 తర్వాత ఎన్నడూ లేని విధంగా గత నెలలో ఇంగ్లాండ్ వ్యాప్తంగా భారీ ఉష్ణోగ్రదలు నమోదయ్యాయి. ఎండల ధాటికి యూకే ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించిది. లండన్ హీత్రూ ప్రాంతంలో 40 డిగ్రీలను దాటి ఉష్ణోగ్ర తలు నమోదయ్యాయి. యూరప్ 500 యేళ్లలో ఎన్నడూ లేనంత కరువును ఎదుర్కొంటుందని ప్రముఖ శాస్త్రవేత్త ఒకరు హెచ్చరిం చారు. అటు థేమ్స్ నది ఎండిపోవడం వల్ల ఇంగ్లండ్‌లో కరువు వచ్చే పరిస్థితి ఉందని, దీనికి దేశం ఇంకా సిద్ధంగా లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జులై నెలలో అత్యంత పొడి వాతావరణం ఏర్పడింది. దీంతో పాటు సగటు వర్షపాతం 23.1 మిల్లీమీటర్లు నమోదు అయింది. ఇది నెలలో సగటు వర్ష పాతంలో 35 శాతం మాత్రమే. థేమ్స్ నది తూర్పు న ఎసెక్స్ వద్ద సముద్రంలోకి ప్రవేశించే ముందర పశ్చిమాన గ్లౌసెస్టర్ షైర్ నుంచి లండన్ మహానగరం మీదుగా 356 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. ఈ నది పుట్టుకకు కారణం అయిన సహజ నీటి బుగ్గలు ఈ వేసవిలో ఎండి పోయాయి. దీంతో నదీ ప్రవాహం తగ్గిపో యింది. థేమ్స్ నది ఇంగ్లాండ్, లండన్ ప్రజలకు మంచి నీటి సరఫరాకు అత్యంత ముఖ్యమైంది. దాదాపుగా 1.5 కోట్ల జనాభా దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆగస్టులో ఇంగ్లాండ్‌లో వర్షాలు కురవ కపోతే, పొడి శీతాకాల పరిస్థితులు ఉంటే వచ్చే వేసవి కాలంలో ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయంలో ఐసిసిఐడిఇ-2022 అంతర్జాతీయ సమావేశం



**చెన్నై, ఆగస్టు 13 ప్రభాత వార్త** :విఐటి- ఎ.పి విశ్వ విద్యా ల యం అమరా వతిలో స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో రెండు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా ఇంజినీరింగ్ (ఐసిసిఐడిఇ-2022)శుక్రవారంప్రారం భమైంది. డీఆర్‌డీఓ ప్రత్యేక ప్రాజెక్టుల డైరెక్టర్ డాక్టర్ అను పమ్ శర్మ, హెచ్‌సీఎల్ అసోసియేయేట్ జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా మరియు గౌరవఅతిథిగా కాలేబ్ ఆంద్రూస్ పాల్గొ న్నారు. డాక్టర్ అనుపమ్ శర్మ మరియు కాలేబ్ ఆం డ్రూస్ వారి అనుభవాలు, పరిశోధన పరిశీలనలు మరియు గణన మేధస్సులో డేటా ఇంజినీరింగ్, గోప్యత మరియు భద్రతకు సంబంధించిన సమస్యలకు సంబంధించిన సవాళ్లను పం చుకున్నారు. కార్యక్రమంలో విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటిరెడ్డి మాట్లాడుతూ విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయం ప్రధానంగా పరిశోధనలు, ఆవిష్కరణలు మరియు ఇంక్యుబేషన్‌పై దృష్టి సారిస్తోందని తెలియజేశారు. పరిశోధన కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఎస్ఎస్‌సిలు మరియు అంతర్జాతీయ విశ్వవి ద్యాలయాల సహకారంతో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీలలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. త్వరలో సెంట్రల్ ఇన్‌స్టుమెంటేషన్ సదుపాయాన్ని ఏర్పాటు చేయ నున్నట్లు ఆయన తెలిపారు.ఈ సదస్సుకు 12 దేశాల నుంచి 515 పేపర్లు వచ్చాయని, ప్రొసీడింగ్స్ స్ప్రింగర్ పబ్లిషర్స్ యొక్క లెక్చర్ నోట్స్ ఆన్ డేటీ ఇంజినీరింగ్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్‌సిరీస్‌లో ప్రచురించబడతాయని ప్రోగ్రాం చైర్‌పర్సన్ డాక్టర్ నాగరాజు దేవరకొండ తెలిపారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్‌చంద్ర ముదిగంటి, డీన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ఇంజినీరింగ్ డాక్టర్ ఎస్.వి. సుధ,కన్వీనర్లు డాక్టర్ హరికిషన్,డాక్టర్ గోపికృష్ణన్ మరియు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 15,815, మృతులు 68

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 15,815 కేసులు నమోదయ్యాయి. 68 మంది మరణించారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,39,372కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడిం చింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,93,112మంది కోలు కోగా 1,19,264మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొం దుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,996కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.54 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,68,218కి చేరగా,79,08,195మంది వరకు కోలుకున్నారు. 1,48,167మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,35,308కి చేరింది.అందులో 66,55,351మంది కోలుకున్నారు. 70,626మంది మరణించారు.

# జనసంద్రంగా ఏడుకొండలు

## వరుస సెలవులతో విపరీతంగా పెరిగిన భక్తులు

**వి.వద్మనాభ,ప్ర తిరుమల:** తిరుమలతిరుపతిదేవస్థానం అధికారులు ముందే ఊహించినట్లు వరుససెలవులు,వారాంతం రావడంతో ఏడుకొండలు జనసంద్రంగా మారింది. శనివారం సాయంత్రానికి అనూహ్యంగా సామాన్యభక్తులు 1.40లక్షలమంది వరకు కొండకు చేరుకోవడంతో సకాలంలో దర్శనాలు చేయించలేక, పెరిగిన భక్తులకు వసతి కల్పించలేక టిటిడి యంత్రాంగం తంటాలు పడుతోంది. వైకుంఠ ఏకాదశి ,ద్వాదశి పర్వదినాలు తలపించేలాగా భక్తులు ఏకంగా కొండపైకి చేరుకోవడంతో క్యూలైన్‌లు ఆలయం వెలుపల పాపవినాశనం మార్గంలో ఐదుకిలోమీటర్లు ఔటర్‌రింగురోడ్డు వరకు చేరాయి. దీంతో ఏడుకొండలవాడా వేంకటరమణా ఎక్కడున్నావయ్యా అంటూ భక్తులు నినాదాలు తిరుమలను మిన్నంటుతున్నాయి. వరుసగా రెండవ శనివారం,ఆదివారంతోబాటు సోమవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవులు రావడంతో ముందుగానే సామాన్యభక్తులు తమ తిరుమల యాత్రను నిర్ణయించుకుని కొండపైకి చేరుకుంటున్నారు. ఇంకా అలిపిరి కాలినడక మార్గంలో భక్తులు వేలసంఖ్యలో తిరుమలకు వస్తుండటం కనిపించింది. భారీగా పెరిగిన భక్తుల రద్దీతో సర్వదర్శనానికి సుమారుగా 32గంటలు సమయం పట్టే సూచనలు ఉన్నాయి. అంతేగాక ఏకంగా విపరీత రద్దీతో ఈనెల 21వతేదీ వరకు సిఫార్సు లేఖలు పై జారీచేసే విఐపి బ్రేక్ దర్శనాలు,సుపథం ప్రత్యేక దర్శనాలు, గదులు కూడా కేటాయించలేమని టిటిడి శనివారం రాత్రి ప్రకటన చేసింది. అందరికీ మరో నాలుగురోజులు సాధారణ సర్వదర్శనాలే శరణ్యంగా మారింది. మరోవైపు శ్రావణమాసం శుభముహూర్తాలు కూడా ఉండటంతో పెళ్ళిళ్లు చేసుకునే జంటలతోబాటు వారి కుటుంబసభ్యులు, బంధువులతో కొండపై మఠాలు, పురోహిత సంఘాలు సందడిగా మారాయి. సర్వదర్శనం కోసం శనివారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న భక్తులు సోమవారం సాయంత్రం వరకు వేచివుండాల్సిన పరిస్థితి ఉంది.



ఆక్టోపస్‌భవనం సమీపంలోని ఐటర్‌రింగురోడ్డు వరకు భక్తుల క్యూలు చేరాయి. శనివారం రాత్రి 10గంటల వరకు 61వేలమంది భక్తులు దర్శనం చేసుకున్నారు. వరుససెలవులు, యాత్రికుల రద్దీ విపరీతంగా పెరగడంతో దేశం నలుమూలల వున్న శ్రీవారి భక్తులు తమ తిరుమలయాత్రను వాయిదావేసుకోవాలని టిటిడి మరోసారి భక్తులకు విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే పెరిగిన క్యూలైన్లతోబాటు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఏకంగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, టిటిడి సివిఎస్‌ఓ నరసింహకిశోర్,తిరుమల అదనపుఎస్పీ మునిరామయ్య, విజిఓ బాలిరెడ్డి, తిరుమల సిఐలు పి.జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ తమ సిబ్బందితో క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తూ ,భక్తులకు భద్రతగా నిలిచారు. ఆపదమొక్కులవాడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం శనివారం రాత్రికి 1.30లక్షలమందిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ పై ఎటుచూసినా భక్తజనసందోహమే. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో,వెలుపల క్యూలైన్లలో ఉన్న వేలాదిమంది భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు. గదుల కోసం సామాన్యభక్తులు గంటలుగంటలు నిరీక్షణ తప్పదు.



# నెల్లూరులో వెంకన్న వైభవోత్సవాలకు టిటిడి సిద్ధం

## - తిరుమల ఆలయ తరహాలో అన్ని సేవలు

**తిరుమల,ఆగస్టు 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి వైఖానస ఆగమోక్తంగా తిరుమల ఆలయంలో జరిపించే నిత్యకైంకర్యాలు, సేవలను సామాన్యభక్తులకు చేరువగా తీసుకెళ్ళి నిర్వహించేలా "శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు"పేరుతో టిటిడి చేపడుతోంది. ఈ వైభవోత్సవాలను ఈనెల 16వతేదీ నుంచి 20వరకు ఐదురోజులపాటు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరునగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో వైభవంగా జరిపించనున్నారు. రోజువారీగా ఆలయంలో జరిగే అన్ని కైంకర్యాలు, సేవలను భక్తుల మధ్య జరిపించి భక్తిభావాన్ని, హిందూ సనాతన ధర్మాన్ని చాటిచెప్పనున్నారు. తిరుమలకు వచ్చి స్వామివారి కైంకర్యాలు, సేవలను వీక్షించలేని భక్తులు ఇలా జరిపించే ప్రత్యేక కార్యక్రమాల్లో సేవలను కళ్ళెదుటే వీక్షించే భాగ్యం కలిగిస్తున్నారు. 16వతేదీ నుంచి నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో నిత్యకైంకర్యాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు టిటిడి చేపడుతోంది.

ప్రతిరోజూ ఉదయం 6గంటలకు సుప్రభాతం, 6.30గంటల నుంచి 7.30గంటల వరకు తోమాలసేవ, కొలువు, ఉదయం 7.30గంటల నుంచి 8.15గంటలవరకు అర్చన, ఉదయం 8.15నుంచి 8.30వరకు నివేదన, శాత్తుమొర, ఉదయం 8.30గంటల నుంచి 9.30వరకు ప్రత్యేక సేవ, ఉదయం 9.30నుంచి 10గంటల వరకు రెండో నివేదన, ఉదయం 10నుంచి సాయంత్రం 5.30గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. సాయంత్రం 5.30గంటల నుంచి 6.30గంటల వరకు సహస్రదీపాలంకారసేవ,సాయంత్రం 6.30నుంచి 7.30వరకు వీధి ఉత్సవం, రాత్రి 7.30గంటల నుంచి

8.30గంటల వరకు రాత్రి కైంకర్యాలు, రాత్రి 8.30గంటల నుంచి 9గంటల వరకు ఏకాంతసేవ నిర్వహిస్తారు. ప్రత్యేక సేవల్లో భాగంగా ఆగస్టు 16న అష్టదళపాదపద్మారాదన, వసంతోత్సవం, 17న సహస్రకళశాభిషేకం, 18న తిరుప్పావడ, 19న శుక్రవారం అభిషేకం, 20న ఉదయం పుష్పయాగం, సాయంత్రం 6.30గంటల నుంచి 8.30వరకు శ్రీనివాసకల్యాణం నిర్వహిస్తారు.

### తెలుగు రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| కృష్ణా పరీవాహకం | | | | |
| ఆలమట్టి | 129.72 | 108.54 | 1,76,000 | 2,25,000 |
| నారాయణపూర్ | 37.64 | 31.31 | 2,40,000 | 2,32,342 |
| ఉజ్జయిని | 117.24 | 117.23 | 54,075 | 23,554 |
| జూరాల | 9.66 | 7.78 | 2,60,000 | 2,73,403 |
| తుంగభద్ర | 105.86 | 103.22 | 1,25,576 | 1,06,685 |
| శ్రీశైలం | 215.81 | 212.44 | 4,31,890 | 4,53,094 |
| నాగార్జునసాగర్ | 312.05 | 302.39 | 4,09,928 | 4,09,928 |
| మూసి | 4.46 | 2.74 | 2,839 | 2,115 |
| పులిచింతల | 45.77 | 34.59 | 3,81,853 | 3,38,202 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 99.23 | 15,340 | 30,731 |
| సింగూరు | 29.91 | 28.35 | 4,848 | 3,315 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 1,600 | 1,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 80.14 | 20,112 | 13,500 |
| మధ్యమానేరు | 27.50 | 20.41 | 6,297 | 6,297 |
| దిగువ మానేరు | 24.07 | 20.35 | 8,099 | 6,293 |
| కడెం | 7.60 | 5.02 | 5,303 | 4,125 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.52 | 77,246 | 58,663 |

# భక్తులతో కొండ కిటకిట

## - వెంకన్న సర్వదర్శనానికి 16గంటలు

**తిరుమల,ఆగస్టు 13 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వారాంతపు సెలవులు, వరుసగా సోమవారం వరకు మూడురోజులు సెలవులు రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. రాంభగీచా అతిథిగృహాల వరకు లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 15గంటలు సమయం పడుతోంది.

# సెప్టెంబర్ 26 నుండి దసరా నవరాత్రులు

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 13, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 4వ అంతస్థులో ఆలయంలోని అన్ని విభాగముల అధికారులతో సెప్టెంబరు 26 నుండి అక్టోబర్ 5 వరకు జరుగనున్న దసరా మహోత్సవాల్లో ఆలయ వైదిక కమిటీ సభ్యులు లింగంభొట్ల దుర్గాప్రసాద్, ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఈఈ'లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి ఏఈవో'లు పి.సుధారాణి, పి.చంద్రశేఖర్, బి.వెంకటరెడ్డి, ఎన్.రమేష్, రాజేంద్ర కుమార్, ఎస్ఈఈ'లు, ఏఈఈ'లు, పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో దసరా మహోత్సవాల్లో అమ్మవారి అలంకారములను తెలియచేసిన ప్రకారం.. - సెప్టెంబరు 26న ఆశ్వీయూజ శుద్ద పాడ్యమి - స్వర్ణకవచాలంకృత దేవిగాను, - సెప్టెంబరు 27న ఆశ్వీయూజ శుద్ద విదియ - బాలాత్రిపుర సుందరీ దేవిగాను, - సెప్టెంబరు 28న ఆశ్వీయూజ శుద్ద తదియ - గాయత్రీ దేవి గాను - సెప్టెంబరు 29న ఆశ్వీయూజ శుద్ద చవితి - అన్నపూర్ణ దేవిగాను - సెప్టెంబరు 30న ఆశ్వీయూజ శుద్ద పంచమి - లలితా త్రిపుర సుందరీ దేవిగాను - అక్టోబరు 1న ఆశ్వీయూజ శుద్ద షష్టి - మహాలక్ష్మి దేవిగాను - అక్టోబరు 2న ఆశ్వీయూజ శుద్ద సప్తమి మూలా నక్షత్రం - సరస్వతి దేవిగాను - అక్టోబరు 3న ఆశ్వీయూజ శుద్ద అష్టమి - దుర్గాదేవిగాను - అక్టోబరు 4న ఆశ్వీయూజ శుద్ద నవమి - మహిషాసురమర్దిని దేవిగాను - అక్టోబరు 5న ఆశ్వీయూజ శుద్ద దశమి - రాజరాజేశ్వరి దేవిగాను ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ దర్శనమివ్వనున్నదని జాయింట్ కమీషనర్ కమ్ ఆలయ ఇవో ధర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు - పూర్ణాహుతి :- దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో గురువారం నుండి 13తేదీ వరకు నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శనివారం పూర్ణాహుతితో పరిసమాప్త మయ్యాయి. ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మరియు దేవదయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణతో పాటు జాయింట్ కమీషనర్ కమ్ ఆలయ ఇవో ధర్భముళ్ల భ్రమరాంబ స్వయముగా పాల్గొని హోమ పూజా క్రతువులు నిర్వహించారు. - నిత్య అన్నదాన పథకానికి విరాళాలు :- శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యం నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి ఇబ్రహీంపట్నానికి చెందిన గరికపాటి వెంకటరావు రూ.5,00,000/-లు విరాళాన్ని, విజయవాడకు చెందిన యండూరి శ్రీనివాసరావు రూ.1,50,000/-లు మరియు యండూరి వెంకట సుధాకర్‌రావు రూ.1,50,000/-లు విరాళాన్ని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. వారికి అమ్మవారి దర్శనానంతరం వేదాశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రం అందచేశారు.



పవిత్రములలో పాల్గొన్న దేవదయ మంత్రి మరియు ఆలయ ఇవో

# సామాన్యభక్తులకు పారదర్శకంగా గదుల కేటాయింపు

## - గదుల దళారులపై నిఘా

**తిరుమల,ఆగస్టు 13ప్రభాతవార్తప్రతినిధి:** రోజువారీగా దాదాపు వడ్డీకాసులవాడి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులు సరాసరి 80వేలమంది వరకు ఉంటున్నారు. భక్తులకు అందుబాటులో వసతికోసం సుమారుగా 7వేల వరకు గదులు కేటాయింపు జరుగుతోంది. గదిని పొందిన భక్తులు 24గంటల్లో ఖాళీచేయాలనే ఆదేశాలు స్పష్టంగా అమలుకావలసి వుంది. అయితే కొందరు భక్తులు రెండవరోజు కూడా గదిని పొడిగించుకుని తిరుమలలోనే బసచేసేవారు కొందరైతే ,ఏకంగా మొదటిరోజు బసచేసిన భక్తులు దర్శనానంతరం వెళ్ళిపోతే అదే గదుల్లో వేరక భక్తబృందానికి (ఎక్స్‌టెన్షన్)కేటాయిస్తుండటంకూడా అరుదుగా జరుగుతోందని టిటిడి వర్గాలు గుర్తించాయి. ఇలాంటి వాటివల్ల గదుల ఖాళీ వివరాలను గుర్తించడంలో టిటిడి వసతి కల్పన విభాగం విఫలమైందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. దీనివల్ల భక్తులకు గదులు సకాలంలో కేటాయించడం ఆలస్యమవుతోందనేది టిటిడి సిబ్బంది వాదన. మరీ 24గంటల తరువాత భక్తులు ఎందుకు గదిని ఖాళీ చేయలేదనే కోణంలో ఎందుకు ఆరా తీయడం లేదనే విషయం గుప్పుమంటోంది. గదుల ఎక్స్‌టెన్షన్ పేరుతో రొటేషన్ జరుగుతోందని విమర్శలు ఇప్పుడు సంచలనం కలిగిస్తోంది. తిరుమలలో భక్తుల సంఖ్య విపరీతంగా పెరగడం, సాధారణ రోజుల్లో కూడా సరాసరి 80వేలమంది భక్తులు తగ్గకుండా ఉండటం విశేషం. ఈ నేపధ్యంలో తిరుమలకు వస్తే గదుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సివస్తోందని ఏకంగా పలువురు భక్తులు విషయాన్ని ఇఓ ఏవి ధర్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రత్యేకంగా ఇఓ దృష్టి సారించారు. గదుల కోసం పేర్లు నమోదు చేసుకున్న సామాన్యభక్తులకు అర్ధగంట,గంటలోపు గదుల కేటాయింపు జరగకపోవడం వెనుక ఆంతర్యమేమిటనే ఆరా తీస్తున్నారు. ఈ విషయంగా గత రెండు రోజులుగా ఇఓ ధర్మారెడ్డి స్వయంగా వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఓలు, సూపరింటెండెంట్‌లు, మేనేజర్లతో ప్రత్యేక సమావేశం నికర్వహించారు. తిరుమలకు వచ్చిన భక్తులకు సకాలంగా గదులు పారదర్శకంగా కేటాయించేలా చూడాలని , గదుల కేటాయింపులో జరుగుతున్న లోపాలను గుర్తించారు. వసతి గదుల దళారులను ఏరివేయడానికి పోలీసు, నిఘాభద్రత విభాగంతో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటుచేసి ,ఈ బృందాలు గదుల్లో దిగిన భక్తుల కదలికలపై, 24గంటల తరువాత గదిని ఖాళీ చేయకపోవడం వెనుక ఉన్న వాస్తవాలను గుర్తించనున్నారు. ఎక్కడైనా గదులు ఎక్స్‌టెన్షన్ జరిగితే ముందురోజు దిగిన భక్తులే వున్నారా లేక మరొక భక్తులకు కేటాయించారా అనే కోణంలో ఆరా తీయనున్నారు. దీంతో కొంతవరకు దళారులకు చెక్‌పెట్టవచ్చని అధికారుల వాదన. మొత్తంమీద సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లోపు గదుల కేటాయింపు విషయంలో కూడా ఇఓ ధర్మారెడ్డి తనదైన శైలిలో మార్క్ అమలుచేయనున్నారు.

# కాటేజీల పథకాన్ని అమలుచేస్తున్నాం భాగస్వాములు కండి!

## - ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మెన్‌కు విన్నపం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం వ్యక్తిగత కాటేజీల పథకాన్ని రూపొందించి అమలు చేస్తుంది. భక్తుల సౌకర్యార్థం విన్నూత్న ప్రణాళికల్ని రూపొందించి అమలుచేస్తుంది.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మెన్



శ్రీకాంత్ మాధవ్ వైద్య కుటుంబసమేతంగా వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి ఆలయం తరపున దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో వారికి స్వాగత సత్కారాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారికి ఇక్కడి ఆలయంలో అమలుచేస్తున్న పలు పథకాలకు సంబంధించి వివరించారు. ఇందులో ప్రధానంగా దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కాలసర్పదోష పూజలకు దేశ విదేశాల నుంచి భక్తులు వస్తున్నారు. రోజు రోజుకు రద్దీ పెరుగుతుందని ఇక్కడకు వచ్చే భక్తులకు తిరుమల తరహాలో కాటేజీల స్కీంను రూపకల్పన చేసామని శ్రీకాంత్‌మాధవ్‌కు వివరించారు. ఇక్కడకు వచ్చే భక్తులకు బస సదుపాయాలకు తిప్పలు పడుతున్నారని ఈ నేపధ్యంలో వ్యక్తిగత కాటేజీల పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఆహ్లాదకరవాతవరణంలో కైలాసగిరి పర్వత పంక్తుల్లో భక్తి భావం ఉట్టిపడేలా చేపట్టనున్నట్లు వివరించారు.ఈ పథకంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ద్వారా ఓ గదిని నిర్మించాలని కోరారు.దీనికి రూ.కోటి అవుతుందని ప్రాధమిక అంచనాలు వేసినట్లు తెలిపారు. చైర్మెన్ శ్రీనివాసులు అభ్యర్థనపై ఇండియన్ అయిల్ కార్పొరేషన్ చైర్మెన్ శ్రీకాంత్ సానుకూలంగా స్పదించారు. కాటేజీలకు కేటాయించేస్థలం,కొలతలు,నమూనాలు తయారుచేసి తనకు పంపాలని త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అలాగే సబ్సీడీల ద్వారా దేవస్థానంకు ఇండియన్‌గ్యాస్‌ను అందజేస్తామని మరో హామీ ఇచ్చారు. ఆయనతో పాటు ఇడి ఆర్‌ఎస్‌ఎస్‌రావు, ఇడిబి అనిల్,స్థానిక ఐఓసిఎల్ డీలర్ వి.మునిమహేష్‌బాబు, దేవస్థానం పాలకమండలి సభ్యులు,ఆలయాధికారులు పాల్గొన్నారు.

# విఖనసాచార్యుల సన్నిధికి మలయప్ప

**తిరుమల,ఆగస్టు 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసంలో పౌర్ణమికి రెండవరోజు తిరుమలలో ఆనందనిలయంలోంచి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామి శనివారం సాయంత్రం ఆలయ ఉత్తరమాఢవీధిలోని విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపుచేశారు. శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా నిత్య కైంకర్యాలు, సేవలు, ఉత్సవాలు జరుగుతాయి. ఈ వైఖానస ఆగమశాస్త్రాన్ని విఖనస మహర్షి రచించారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ నుంచి ఉత్సవమూర్తులు విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపుచేయడంతో ఆస్థానం నిర్వహించి నివేదన చేపట్టారు. ఈ కార్యక్రమంలో విఖనస దివ్యసిద్దాంత వివర్ధినీ సభ కార్యదర్శి ప్రభాకర్ ఆచార్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# బారాషహీద్ దర్గాలో ముగిసిన రొట్టెల పండుగ

**నెల్లూరుటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని బారాషహీద్ దర్గా ఆవరణంలో నిర్వహించే రొట్టెల పండుగ శనివారంతో ముగిసింది.5రోజుల పాటు పండును నిర్వహించారు.దక్షిత భారత దేశంలోని తెలంగాణ,కర్ణాటక,తమిళనాడు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రొట్టెల పండుగకు తరలిరాగా అందుకు తగ్గట్టు ప్రభుత్వం ఏర్పాటు చేసి విజయంతంగా రొట్టెల పండుగను నిర్వహించారు. గతంలో బారా షహీద్ దర్గాలో ఒక్కరోజు మాత్రమే రొట్టెల పండుగను నిర్వహించేవారు. కాల క్రమేణ ఉత్సవాలు మూడు రోజులకు మారాయి. భక్తుల రాక ఎక్కువ కావడంతో ఐదు రోజుల పాటు పండుగను నిర్వహిస్తున్నారు. షాహాద్‌మాలి(12 సమాధులను శుభ్రం చేసి గంధం పూయడం)గంధమహోత్సవం నిర్వ హించారు. తహలీల్ పాతేషా, సంప్రదాయ సంగీత కచేరితో ముగింపు కార్యక్రమం జరిగింది. నెల్లూరు నగరంలో 1930వ సంవత్సరం నుంచి రొట్టెల పండుగ నిర్వహించడం సాంప్రదాయంగా వస్తోంది. నెల్లూరు రొట్టెల పండుగకు వచ్చిన భక్తులు స్వర్ణాల చెరువులో రొట్టెలను మార్పు చేసుకోవడం జరిగింది.ఎక్కువగా ఉద్యోగ రొట్టె,వివాహ రొట్టెలకు జనం పోటీ పడ్డారు.నిరుద్యోగ యువత ప్రభుత్వం ఉద్యోగం లభించాలని రొట్టెను వదిలారు.అలాగే వయస్సు వచ్చిన యువకులు వివాహ కావాలని వివాహ రొట్టెను తల్లిదండ్రుల సమక్షంలో అందుకున్నారు. విద్యారొట్టె, సౌభాగ్యరొట్టె, సంతాన రొట్టె, వీసారొట్టె, అభివృద్ధి రొట్టె, వ్యాపారరొట్టె, ఆరోగ్యరొట్టె, గృహరొట్టెలను స్వర్ణాల చెరువులో ఒకరినొకరు మార్పు చేసుకున్నారు. ఆగస్టు 9వ తేది నుంచి 13వ తేది వరకు రొట్టెల పండుగ విజయంతంగా ముగి యడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నెల్లూరు కార్పోరేషన్, పోలీసుశాఖ,రెవెన్యూ, నీటిపారుదలశాఖ, వక్ఫ్‌బోర్డు అధికారులు కృషి చేశారు.నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకుని పండుగను విజయంతం చేశారు.



రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు



# రాష్ట్ర స్థాయి జూడో పోటీలు ప్రారంభం

**తిరుపతి (క్రీడ), ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రాస్థాయి జూడో పోటీలను దివాకర్ రెడ్డి, రాజేష్, వేణుగోపాల్, భానుప్రకాష్ రెడ్డి ఏపి జూడోఅషోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో ఏపిఓయె అండ్ సాప్‌ల పర్యవేక్షణలో శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు ప్రారంభించారు. డాలర్స్ గ్రూప్ దివాకర్ రెడ్డి, జూడో గౌరవాధ్యక్షులు రాజేష్, ఉపాధ్యాయులు భాను ప్రకాష్ రెడ్డి, స్టేట్ మీడ్ నుంచి 80 మంది పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో విజేతలు గోల్డ్ మెడల్స్ బాలురు హరీంద్ర చిత్తూరు జిల్లా, దేవేంద్ర, ప్రతాప్ నాయుడు, రఘు, సంతోష్, సుబ్రమణ్యంలు అనంతపురం జిల్లా, ఇమ్రాన్ కర్నూలు జిల్లా, గోల్డ్ మెడల్స్ బాలికలు నేత్ర నెల్లూరు జిల్లా, శాలిని కడప జిల్లా, మధుమతి గుంటూరు జిల్లా, కాసింబి గంగోత్రి, కె. అస్విని, కౌషర్ బానులు అనంతపురం జిల్లా నుంచి ఎంపికైయ్యారు. ఈ రాష్ట్ర జట్లు ఈ నెల 16నుంచి 20 వరకు లక్నో, ఉత్తర ప్రదేశ్‌లో జరుగు జాతీయ సీనియర్ జూడో చాంపియన్ షిప్ 2022 - 23లో పాల్గొంటుందన్నారు.

# పాలన అంతా తాకట్టులే

## పిసిసి అధ్యక్షులు డా॥శైలజానాథ్

**కళ్యాణదుర్గం, అగస్టు 13 ప్రభాతవార్త** అజాదికా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న వేళ 75 సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి చెందిన భారత దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెట్టి, ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేని పాలనను కేంద్రంలోని నరేంద్రమోడి, రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని అంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ మండిపడ్డారు. శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం వచ్చిన డా॥శైలజానాథ్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దోచుకో, దాచుకో, పీక్కోవడం, లాక్కోవడం వంటి కార్యక్రమాలు చేస్తున్న వైసిపి నాయకుల అగడాలను కల్లుండి కబోదిలా చూస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. వరదలు వస్తే వారం దాటిన తరువాత వెళ్లే ముఖ్యమంత్రిని ఇపుడే చూస్తున్నామని, రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని ఎద్దేవా చేసారు. రాయలసీమలో కరువు వస్తే ఏమి మాట్లాడకుండా నిస్సిగ్గుగా నరేంద్రమోడీకి తాబేదారుగా మారిన జగన్మోహన్‌రెడ్డిని భవిష్యత్తులో కూడా రాష్ట్రానికి ఏమి చేయరని గుర్తుకు చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో నాయకులను పోగొట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు ప్రాణత్యాగం చేసారన్నారు. 15శాతం ఉన్న అక్షరాస్యతను వంద శాతానికి పెంచిన ఘనత, శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశాన్ని ప్రపంచదేశాలకు ధీటుగా తీర్చిదిద్దిన ఘనత కూడా కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందన్నారు. నేటి ప్రభుత్వాలు ప్రభుత్వ,ప్రజల అస్తులు రైల్వేలు, పోర్టులు, రోడ్లు, భూములు, ఉక్కుకర్మాగారాలు సైతం కార్పొరేట్ శక్తులకు విక్రయించే పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఏనాడూ పోరాటం చేయని భారతీయ జనతా పార్టీ నేడు అజాదికా అమృత్ మహోత్సవ్ అంటూ తామే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చినట్లు ఫోజులిస్తున్నారని ఎద్దేవా చేసారు. తిరంగ జండా గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదన్నారు. బిజెపి పార్టీలో స్వాతంత్ర్య కోసం పోరాటం చేసిన వారెవరో గుర్తుకు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మహాత్మాగాంధీ, నెహ్రూ, శాస్త్రి, మౌలానా అజాద్, వంటి మహనీయులు దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అదరించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో దేశాన్ని దోచుకునేవారికి, ప్రభుత్వ అస్తులను అమ్మేవారికి రానున్న రోజుల్లో ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. సెప్టెంబర్ మాసంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర సాగుతుందని, దేశవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రజల బాధలు కళ్ళారా చూసి, అదర్శపాలన అందించేందు దేశ ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని అయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాల నరేంద్రకుమార్, రాయపాటి అశోక్, జియావుద్దీన్, బోయ నాగరాజు, తిమ్మప్ప, ఉద్దీప్‌సింగ్, ఇస్మయిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన చంద్రబాబు

## ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రగతికి సంబంధించి ఎలాంటి సమాచారం ఇచ్చినా, తెలుగుదేశం పార్టీ దానికి వక్రభాష్యం చెబుతుంది. ఆ అభివృద్ధి చంద్రబాబు నాయుడు హయాంలో పడిన పునాదుల వల్లే సాధ్యమైందని బుకాయిస్తుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాలేజీల్లో చేరిన వారి సంఖ్య 2018-19తో పోల్చితే 2019-20లో 8.64 శాతం పెరిగిందని ఇటీవల జగనన్న విద్యాదీవెన నిధులు లబ్ధిదారుల ఖాతాల్లోకి విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పష్టంచేశారని వివరించారు. దీనిపై టీడీపీ రంగంలోకి దిగి ఉమ్మడి ఏపీలో 2000 సంవత్సరంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన ఒక విద్యా పథకం వల్లే ఇది సాధ్యమైందని ప్రకటించిందని, కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య జగన్ పాలనలో పెరగలేదన్నట్లు బెకాయించే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర సీఎంగా జగన్ తన ముందు కాలంలో జరిగిన ప్రగతి లేదా వెనుకబాటుతనం వివరించి, విశ్లేషించే అధికారం, బాధ్యత ఉన్నాయన్నారు. ఏపీ ముఖ్యమ ంత్రి బాపట్లలో గురువారం చెప్పిన ఈ శుభవార్తపై వెకిలిగా స్పందించి తెలుగుదేశం పార్టీ, ఇలాంటి బుకాయింపులు, ముఖ్యమంత్రి మాటలకు వక్రభాష్యాలు చెప్పడం దేశంలోని విపక్షాల్లో ఒక్క టీడీపీకి మాత్రమే సాధ్యమని పదే పదే నిరూపించుకుంటున్నారు. ఈ ధోరణి తెలుగు ప్రజలకు హానికరమేగాక ఆవాంఛనీయమన్నారు. బాబు హయాంలో ఉత్తీర్ణతా శాతాలు ముందే నిర్ణయించారు.

# శివయ్య సేవలో రాజస్థాన్ సిఎం కుమారుడు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 13 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి దేశ విదేశాల నుంచి అతిథుల తాకిడి పెరుగుతుంది. శనివారం సాయంత్రం రాజస్థాన్ ముఖ్యమంత్రి కుమారుడు వైభవ్ గేహ్లాట్ కుటుంబసభ్యులతో వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చారు. వారికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు. వారిని ఆలయ పరిపాలనా భవనం వద్ద స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాయం దర్శనాలను ఏర్పాటు చేసారు.దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణం అద్భుతం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు రెండు గంటలు గడిపిన గేహ్లాట్ ఆలయ నిర్మాణానికి సంబంధించి చరిత్రకు సంబందించి ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష పూజలకు సంబంధించి ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.ఈ ఆలయ ఖ్యాతి గురించి తమ రాష్ట్ర పర్యాటక శాఖలో పొందుపరుస్తామని వివరించారు. ఇలాంటి ఆలయం తాను ఎక్కడ చూడలేదని అభివర్ణించారు. 11 వందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయం నేటికి కొత్తగానే ఉందంటే ఇక్కడ నిర్వహణ భేష్ అంటూ అభినందించారు.ఇక ఇటీవల కాలంలో ఆలయాభివృద్ధికి సంబంధించి ఎంఎల్‌ఏ వివరించారు. బంగారు తాపడాలు, విజయస్థంభంపై తాను సొంతంగా ఏర్పాటు చేసిన బ ంగారు నంది విగ్రహానికి సంబంధించి ఈ నంది దర్శనం ప్రాధాన్యత గురించి అడిగి తెలుసుకున్నారు. దర్శనం అనంతరం గేహ్లాట్‌కు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ప్రత్యేకంగా వేదపండితులతో ఆశీర్వచనాలు అందించారు.వారికి ఎంఎల్‌ఏ, ఇఓ సాగర్‌బాబులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి ప్రత్యేకంగా దుశ్శాలువతో సత్కరించి దారు శిల్పాన్ని బహూకరించారు.ఎంఎల్‌ఏతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు సుమతి, మున్నారాయల్ పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో బంగారం పట్టివేత

**శంషాబాద్ ఆగస్టు13,ప్రభాతవార్త :** రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో రూ.8లక్షల విలువ చేసే బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.దుబాయ్ నుండి 6ఈ 025 విమానంలో వచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని కస్టమ్స్ అధికారులు నిందితుని వద్ద 154.72 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.బంగారం పిల్లలు అడుకునే బొమ్మల చక్రాలలో అమర్చుకుని వచ్చిన వ్యక్తిని గుర్తించిన కస్టమ్స్ అధికారులు నిందితుని అదుపులోకి తిసుకొని బంగారం స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన బంగారం విలువ మార్కెట్లో 8.4లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు వెల్లడించారు..



# ప్రపంచదేశాల్లో భారత్ ప్రతిష్టను పెంచారు

## కామన్వెల్త్ విజేతలతో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత క్రీడల్లో స్వర్ణయుగం మొదలయిందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు.కామన్వెల్త్‌గేమ్స్‌లో మెడల్స్‌తో మెరిసిన భారత క్రీడాకారులతోప్రధాని తన నివాసంలో శనివారం సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఒకరిద్దరమినహా మొత్తం విజేతలంతా పాల్గొన్నారు. ప్రధానిమోదీ అథ్లెట్ల విజయపరంపరను ప్రశంసించారు. వారుసాధించిన అపూర్వవిజయాలుచూసి యావద్దేశం గర్విస్తోందని చెప్పారు. మీసెల్ఫీలనువల్లో కొంత సమయాన్ని కేటాయించి నా నివాసానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. అందరూ భారతీయుల్లో మీగురించి మాట్లాడటం నాకుకూడా గర్వంగా ఉందన్నారు. భారతక్రీడల్లో స్వర్ణయుగం ప్రారంభం అయిందని, ఇది కేవలం యువశక్తివల్లే సాధ్యమయిందన్నారు. గడచిన రెండు వారాల్లో రెండుమెగా ఈవెంట్లుజరిగాయని, ఒకవైపు కామన్వెల్త్‌గేమ్స్ జరుగుతుంటే మరోవైపు తొలిసారి చెస్ ఒలింపియాడ్‌కు ఆతిథ్యం వచ్చామని, ఈమెగా ఈవెంట్స్‌లో విజయం సాధించిన అందరికీ నా శుభాభినందనలు అనిమోదీవిజేతలను అభినందించారు. పతిష్టాత్మక క్రీడావేదికపై త్రివర్ణపతాకం రెపరెపలాడినప్పుడు గర్వంతో గుండె ఉప్పొంగిందని, ప్రధాని అనాన్నారు. కామన్వెల్త్‌లో సిల్వర్ మెడల్‌సాధించిన భారత మహిళాక్రికెట్ జట్టుగురించి ప్రధానిమోదీ ప్రత్యేకప్రస్తావన చేసారు. హర్మన్‌ప్రీత్‌కౌర్ బృందాన్ని ప్రశంసల్లో ముంచెత్తిన ఆయన స్వర్ణపతక విజేత బాక్సర్ నీతూ ఘంఘస్, బ్యాడ్మింటన్ స్టార్ గోల్డ్ మెడలిస్టు పివిసింధు, క్రికెటర్ రేణుకాసింగ్‌తోపాటు రెజ్లర్ పూజాగెహ్లోత్‌పేర్లను ప్రస్తావిస్తూ ప్రత్యేకించి అభినందించారు. (బర్మింగ్‌హామ్‌కు బయలుదేరేముందు కూడా క్రీడాకారులతోప్రధాని భేటీ అయిన సంగతి తెలిసిందే. దేశాన్ని గర్వపడేలాచేస్తామని అప్పుడు తనకు ఇచ్చినమాటను నిలబెట్టుకున్నారంటూ మోడీ వారిని కొనియాడారు. ఇంగ్లండ్ బర్మింగ్‌హామ్ వేదికగ ఆజరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో భారత్ 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్యపతకాలతోమొత్తం 61 పతకాలు సాధించి నాలుగోస్థానంలో నిలిచింది. ఒక్క కుస్తీపోటీల్లోనే మనకు ఆరుస్వర్ణాలతో మొత్తం 12పతకాలు వచ్చాయి.



శ్రీశైలం డ్యాంనుంచి 10 గేట్ల ద్వారా నీటివిడుదల చేస్తున్న దృశ్యం

# జలసిరులతో గంగమ్మ పరవళ్లు

## 10 గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు13,ప్రభాతవార్త:** జలసిరుల సోయగాలతో గంగమ్మ శ్రీశైలం కొండల నడుమ నాట్యం చేస్తు ముందుకు సాగిపోతు ఉది.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జలశయాలు పొంగిపోర్లడంతో వడివడిగా సాగుతూ శ్రీశైలం మల్లన్న చెంతకు చేరుకుంది.అదే విధంగా వచ్చిచేరుతున్న అత్యధిక క్యూసెక్కుల నీటిని అవలింపు చేసుకొని డ్యాం గరిష్టస్థాయి నీటికి చేరుకొని తొణికిసలాడింది.ఈ నేపధ్యంలోనే గంగమ్మ ఉధృతిని పసిగట్టిన జలశయం ఇంజనీర్లు వచ్చిచేరుతున్న నీటిని అంచన వేసుకుంటూ శ్రీశైలం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుంది.శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద నీరు మరింత పోటెత్తడంతో10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒక్కోటి 15 అడుగుల ఎత్తు మేరకు తెరచి 3,76,170 స్పిల్‌వే ద్వారా విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా వరద ప్రవాహవేగంతో జలసవ్వడిని సంతరించుకుంటూ సందర్శకులను పలకరిస్తుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద ప్రవాహవేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో జలశయం అధికారులు అప్రమత్తమయ్యారు.అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూసేందుకు సందర్శకుల తాకిడి పెరిగింది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్న జూరాల గేట్లను తేరచి స్పిల్ వే ద్వారా 2,41,748 క్యూసెక్కుల, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 26,361 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 90,942 క్యూసెక్కుల నీరు, మొత్తం 3,59,051 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్ శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.30 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 211.4759 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,252 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం రెండు జలవిధుత్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని జెన్‌కో అదికారులు కొనసాగిస్తున్నారు.

# రెట్టింపు రాబడి

≫ యాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు.మల్బరీ(పట్టుసాగు)ని సాగుచేస్తున్న రైతులకు ఉన్న సమస్యలను పరిష్కారించాలన్నారు. ఏపీసమాచాం ,పౌరస ంబంధాల శాఖ (ఐఅండ్‌పీఆర్) ద్వారా అభించిన సమాచారాన్నివ్యవసాయం,అనుసంధాన ఉద్యాన సాగు,మై క్రో ఇరిగేషన్,పట్టుసాగు, అగ్రి ఇన్‌ఫ్రాలపై పూర్తి స్ధాయిలో దృష్టిని కేంద్రీకరించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.,ఎంత పుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.పుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.పుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు.పంటలు అమ్ముడు పోవడం లేదని,వచ్చే తొమ్మిది నెలలు కాలంలో రైతులు ఆందోళన పడకూడదన్నారు.వీటన్నింటికి సంబం ధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయినుంచి ఎక్కడెక్కడ పుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు. ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు.తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్దామన్నారు. ప్రాథమిక స్థాయిలో పుడ్ ప్రాసెసింగ్,మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచ నాలు తయారు చేయాలన్నారు.టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని,మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయ న్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ, టమోటా, బత్తాయి, నిమ్మ ఇతరపంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలినచోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్, స్పింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.సూక్ష్మసేద్యం సదుపాయాలను రివర్స్ టెండరింగ్ ద్వారా కొనుగోలు చేయడం ద్వారా రేటు తగ్గుతుందన్నారు.దీని వలన ఎక్కువ మంది రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం రాయితీలను పరిగణలోకి తీసుకుని లెక్కిస్తే,ఎంత రేటులో డ్రిప్,స్పింక్లరు వ్యవస్థలు అందుబాటులోకి వస్తాయన్న దానిపై ఒక అవగాహన వస్తుందన్నారు.ప్రతి ఆర్బీకె లోను సేంద్రీయ,సహజ వ్యవసాయ పద్ధతులను పెంపొందించే దిశలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు.అందుకు అనుగుణంగా వ్యవసాయ పరికరాలను ప్రతి కస్టమ్ హైరింగ్ సెంటరు(సీహెచ్‌సీ)లో ఉంచాలన్నారు.

# రంగు మారిన ఇసుక

≫పోయే ఇసుక ఇప్పుడు మసిబొగ్గు రంగులో నల్లగా కనిపిస్తోంది. కోస్టల్ బ్యాటరీ నుంచి వుడా పార్క్ మధ్య సముద్ర తీరం నల్లగా మారడంతో విశాఖ వాసులు ఏం జరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇసుక నల్లగా మారడాన్ని చూసి సందర్శకులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సముద్రంలో ఏంజరిగిందో, ఇసుక ఎందుకు నల్లగా మారిందో అర్థం కాక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక సముద్ర తీరం వైపు వెళ్లడానికి భయపడుతున్నారు. తాము ఇసుక నల్లగా మారడాన్ని ఇప్పటివరకూ చూడలేదని, ఇదేమైనా ప్రమాదానికి సంకేతమా అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లటి ఇసుక సముద్ర తీరానికి కొట్టుకు రావడం వెనుక సముద్రగర్భంలో ఏదైనా అసాధారణ ఘటన సంభవించిందా అన్న అనుమానాలు సైతం ఉన్నాయి.

# అల్పపీడనం

≫దని వాతావరణశాఖ అధికారులు స్పష్టం చేశారు. అల్పపీడన ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కొన్ని ప్రదేశాల్లో కురుస్తాయని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు చెప్పారు. దక్షిణ కోస్తా, రాయలసీమలో కూడా మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది.

# కరోనా వైరస్

≫ తగ్గాయి. గడచిన 24 గంటల్లో 15,815 మందికి వైరస్ సోకి వారిలో 68 మంది చనిపోయారు. గత 24 గంటల్లో 20,018 మంది రికవరీ కాగా క్రియాశీలకేసులుకూడా 4271మంది తగ్గి క్రియాశీలకేసులు 1,19,264కి చేరాయి. రికవరీలు కూడా 4,35,93,112కి చేరుకోగా మరణాలు 68తో కలిపి మొత్తం 5,26,996కి చేరాయి. రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 1975కేసులునమోదయి ఐదుగురుచనిపోయారు. కేరళలో 1120మందికి సోకి 24 మంది చనిపోయారు. కర్ణాటకలో 2032 కేసులునమోదయి ఐదుగురు మృతిచెందారు. తమిళనాడులో 824మందికి సోకితే ఉత్తరప్రదేశ్‌లో 993, పశ్చిమబెంగాల్‌లో 472, ఢిల్లీలో 2136 మందికి సోకి 10 మంది చనిపోయినట్లు కేంద్రం వెల్లడించింది.

# జెండాల పంపిణి

≫బెంజ్ సర్కిల్ నుంచి పోలీస్ కంట్రోల్ రూమ్ వరకు మూడు కిలో మీటర్లు జాతీయ పతాక ర్యాలీనికి నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా278 మంది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించడంతో పాటుగా 399 చెరువులను ఆధునీకరించి అమృత్ సరోవర్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.త్యాగధనుల స్ఫూర్తిని చాటేలా చారిత్రక సంపద,వారసత్వ కట్టడాలను సుందరంగా తీర్చిదిద్దామన్నారు.అన్ని వర్గాల జెండా పండుగలో మమేకం చేయడానికి మూడు లఘు చిత్రాలను రూపొందించి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం తమ ఇంటిపై విధిగా జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. విజయవాడ పోలీసుకమిషనరేట్ పరిధిలోని నందిగామలో కాకతీయ, అపోలో విద్యాసంస్థల విద్యార్థులు, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు ఆధ్వర్యంలో వేలాదిమంది తిరంగర్యాలీని నిర్వహించారు.

# ఐఏఎస్‌ల బదలీ

≫బదిలీ చేసారు.ఆయనకు ఆప్కో విసి, ఎండితో పాటుగా ఎపి ఖాదీ,గ్రామీణ పరిశ్రమల బోర్డు సిఇఒగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిం చారు. చదలవాడ నాగరాణిని ఈ అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ చేసారు. ఇక బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మికి సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మిషన్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కమీషనర్‌గా ఉన్న కాటంనేని భాస్కర్‌ను పాఠశాల విద్యాశాఖ పరిధిలోని పాఠశా లల మౌలిక వసతుల కమీషనర్‌గా బదిలీచేసారు. తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు కాటంనేని భాస్కర్‌ను మిషన్ క్లీన్‌కృష్ణా, గోదావరి కెనాల్స్ కమిషనర్‌గా పూర్తి అదనపుబాధ్యతలు నిర్వర్తిస్తారు. బి.శ్రీనివాస రావును సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ బదిలీ చేసారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు శ్రీనివాసరావుకు రైతు బజార్ల సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు.

# రష్దీ ఆరోగ్యం విషమం

≫ గార్డ్ సానుభూతిపరుడుగా పోలీసులు గుర్తించారు. మతార్‌కు ఎలాంటి ఉగ్రవాద ముఠాలతో సంబంధాలు లేనప్పటికీ రష్దీ అంటే తీవ్రమైన ద్వేషం వుందని అమెరికా పోలీసులు గుర్తించారు. మతార్ సెల్‌ఫోన్‌లో 2020లో హత్యకు గురైన ఇరాన్ కమాండర్ ఖాసెమ్ సోలేమని ఫోటోలను పోలీసులు గుర్తించారు. న్యూజెర్సీలో ఒంటిరిగా వుంటున్న మతార్ పుట్టుపూర్వోత్తరాల గురించి పోలీసులు ఆరా తీయసాగారు. అతడు అమెరికాకు వలస వ చ్చినట్లు అనుమానిస్తున్నారు. రష్దీపై దాడి జరిగిన ప్రాంతంలో పలు ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. 1947లో ముంబాయిలో జన్మించిన రష్దీ కొన్నాళ్ల తరువాత బ్రిటన్‌కు వలసవెళ్లాడు. రష్దీ రచించిన మిడ్‌నైట్ చిల్డ్రన్ నవలకు 1981లో ప్రతిష్టాత్మక బుకర్ ప్రైజ్ రావడంతో ఆయన పేరు తొలిసారిగా ప్రపం చ వ్యాప్తంగా మారుమోగింది. అయితే 1980లో రష్దీ రచించిన ది శాటనిక్ వర్సెస్ నవల వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ నవల ఇస్లాం మతాన్ని కించ పరిచే విధంగా వుందని ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. అప్పట్లో రష్దీకి వ్యతిరేకంగా భారత్ సహా అనేక దేశాల్లో నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఇరాన్ సహా అనేక దేశాల్లో ఈ నవలను నిషేధించారు. ఈ నవల తరువాత రష్దీని అంతం చేస్తామని ఉగ్రవాద సంస్థల నుంచి బెదిరింపులు రాసాగాయి.

**అమెరికా ఖండన**

కాగా సాల్మన్ రష్దీపై జరిగిన దాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. అమెరికా అధ్యక్ష భవనం ప్రతినిధి ఈ మేరకు శనివారం నాడు ప్రకటన విడుదల చేశారు. ఈ దాడి అత్యంత భయానక మైనది. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో వుంది. రష్దీ వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని అధ్యక్ష భవనం పేర్కొంది. రష్దీని కాపాడేందుకు ప్రయత్నించిన వారికి కృతజ్ఞతలు తెలిపింది.

# తొలగింపు

≫ కాశ్మీర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త ముహీత్ అహ్మద్‌భట్, అసిస్టెంట్‌ప్రొఫెసర్ మాజీద్ హుస్సేన్ ఖాద్రీ, జమ్ముకాశ్మీర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలమెంట్ ఇన్‌స్టిట్యూట్ జెకెడి సంస్థ ఐటిమేనేజర్ సయ్యద్ అబ్దుల్‌ముయీద్‌లను రాజ్యాంగంలోని 311వ అధికరణం కింద విశేష అధికారాలతో వీరిని తొలగిస్తూ గవర్నర్ ప్రకటించారు. అస్మా అర్జుమంద్‌కు తీవ్రవాద సంస్థలు, పాకిస్థానీ గూఢచార సంస్థ ఐఎస్ఐతో లోతైన సంబంధాలున్న వేర్పాటువాదిఅని కేంద్రపాలితప్రాంతం అధికార యంత్రాగం దర్యాప్తులో తేలింది. ఉగ్రవాది బిట్టాకరాటే విచారణసమయంలో అస్మా వెలుగులోకి వచ్చింది. 2003లో ఆమె షేర్ ఇకశ్మీర్ అగ్రికల్చర్ అండ్ సైన్స్ టెక్నాలజీ యూనివర్సిటీలో ఉద్యోగిగా చేరారు. ఒక వ్యక్తిద్వారా ఆమె దొడ్డిదారిన ఉద్యోగం పొందినట్లు నియామకంపై ఆరోపణలు వెల్లువెత్తాయి 2003-2007 మధ్య కొన్ని నెలలపాటు విధులకు హాజరుకాకపోయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చివరకు 2007 ఆగస్టులో తొలగించారు.విధులకు గైర్హాజరయిన సమయంలో జర్మనీ, యుకె, ఫిన్లాండ్, శ్రీలంక, థాయిలాండ్ పర్యటనలకువెళ్లారు. జెకెఎల్ఎఫ్‌కు అస్మా కొరియర్‌గా పనిచేసినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. చాలావరకూ పర్యటనల్లో వివిధ ఎయిర్‌పోర్టుల నుంచి విమానాల్లో వెళ్లిన ఆమె భారత్‌కు తిరిగొచ్చినపుడు నేపాల్ లేదా బంగ్లాదేశ్‌లనుంచి రోడ్డు మార్గంలో వచ్చారని అధికారులు వివరించారు. 2011లో జమ్ముకాశ్మీరన అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌కు ఎంపికైన కొద్దినెలల్లోనే బిట్టా కరాటేను వివాహం చేసుకుంది. శాస్త్రవేత్తగాపనిచేస్తున్న ముహీద్ అహ్మద్‌భట్ 2017నుంచి 2019వరకూ కాశ్మీర్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ సభ్యుడిగాను, అధ్యక్షుడిగాను ఉన్నారు. విద్యార్థుల ఆందోళనలు వీధిపోరాటాల్లో కీలకంగాపనిచేసినట్లు గుర్తించారు. లష్కరే తాయిబా ఉగ్రవాదులకు 2018జనవరిలో భట్‌నిధులు అందించినట్లు అధికారులు గుర్తించారు. మాజీద్ హుస్సేన్ కరుడుగట్టిన లష్కరే ఉగ్రవాది. కాశ్మీర్ వర్సిటీనుంచి 2001లో ఎంబిఎ పూర్తిచేసి ఖాద్రి అదే ఏడాది ఆగస్టులో లష్కరే ఉగ్రవాదులను కలిసారు. వర్సిటీలో ఉగ్రవాద సంస్థకు ప్రతినిధిగా పనిచేస్తూ యువతను నియమించాడు. 2002లో ఉగ్రవాదులకు ఆయుధాలుచేరవేసే బాధ్యతలు, 2003లో లష్కరే అధికారప్రతినిధిగా కొనసాగి 2004లో అరెస్టు అయ్యాడు. రెండేళ్లు జైలులో ఉండి విడుదలయిన తర్వాత 2007లో కశ్మీర్ వర్సిటీలో కాంట్రాక్టు లెక్చరర్‌గాచేరాడు. అయితే ఈసమయంలో ఆతడిప్రవర్తనకు సంబంధించి సిఐడి వెరిఫికేషన్‌కు వర్సిటీపంపలేదు. తర్వాత 2010లో మేనేజ్‌మెంట్ స్టడీస్‌విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరాడు. హిజ్బుల్‌కు సుప్రీం కమాండర్‌గా చెప్పుకునే సయ్యద్ సలావుద్దీన్‌కొడుకు సయ్యద్ అబ్దుల్ ముయీద్, జెకేడీలో ఐటిమేనేజర్‌గా ఉన్నాడు. 2012లో కాంట్రాక్టు ఐటి కన్సలెంట్‌గా చేరిన ఆతడిని తర్వాతశాశ్వత ఉద్యోగిగా మార్చారు ముగ్గురుసభ్యుల ఎంపిక కమిటీలోని అధికారులు ఉగ్రవాదులకు సానుభూతిపరులుగా మారారు. సిఐడి వెరిఫికేషన్‌కు పంపించకుండానే నియామకం ఖరారుచేసారు. సలావుద్దీన్ మిగిలిన ఇద్దరు కొడుకులు అహ్మద్ షకీల్, షాహిద్ యూసఫ్‌ల అక్రమంగా ప్రభుత్వ ఉద్యోగాల్లోచేరారు. తరువాత నిజాలు బయటపడటంతో తొలగించి అరెస్ట్‌చేసారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:13/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 447562
2nd Prize Rs.7000/- 32277
3rd Prize Rs.3500/-
10822 12504 46931 47530 52045
63242 72503 87184 99645 99783
4th Prize Rs.200/-
0007 1371 2570 3592 3789 5723 7203
7375 8906 9483
5th Prize Rs.100/-
0449 4135 4897 7568 7655 7952 8096
8552 8883 9811
6th Prize Rs.50/-
0082 1419 3427 4777 6317 7871 9487
0094 1603 3509 4795 6322 8099 9509
0235 1660 3599 4892 6465 8122 9553
0327 1735 3734 5181 6603 8184 9678
0382 1797 4032 5264 6668 8216 9687
0517 2261 4052 5290 6841 8293 9723
0753 2336 4168 5292 6929 8593 9759
0803 2350 4253 5384 7020 8758 9896
0890 2416 4277 5475 7330 8881 9919
1026 2498 4353 5546 7437 8951 9928
1092 2572 4365 5852 7472 9084
1135 2620 4435 5915 7539 9156
1138 3013 4438 6158 7561 9188
1304 3348 4579 6213 7617 9247
1340 3381 4745 6225 7727 9270

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 589216
2nd Prize Rs.7000/- 38703
3rd Prize Rs.3500/-
21346 22678 24889 34244 40615
59823 69437 73608 76576 85926
4th Prize Rs.200/-
0610 1128 2362 2411 4170 5158 6030
7540 8895 9928
5th Prize Rs.100/-
0874 1064 1288 2584 2841 5029 5476
7351 9173 9432
6th Prize Rs.50/-
0072 1745 3556 4718 6150 7601 9354
0129 1826 3572 4939 6188 7652 9475
0222 1845 3626 4995 6320 7782 9498
0450 1879 3717 5151 6440 7914 9514
0497 2020 3793 5164 6475 8102 9627
0790 2075 3967 5258 6695 8134 9658
0797 2163 4033 5301 6795 8149 9665
0836 2272 4041 5335 6876 8187 9878
0887 2426 4094 5477 7003 8614 9886
0939 2497 4210 5514 7427 8634 9902
0994 2751 4251 5656 7517 8697
1018 3202 4257 5816 7528 8714
1130 3362 4352 5825 7559 8848
1254 3399 4425 5976 7567 8995
1481 3486 4709 6014 7583 9352

## ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:13/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 362138
2nd Prize Rs.7000/- 70539
3rd Prize Rs.3500/-
04664 19137 20302 51949 60233
67572 71391 71565 82664 85836
4th Prize Rs.200/-
0103 1175 1495 2937 4131 4307 8001
8030 8502 8817
5th Prize Rs.100/-
0651 1432 1699 2252 6547 7058 7121
7596 8654 8758
6th Prize Rs.50/-
0126 1729 3417 3996 6263 7835 9402
0204 1804 3461 4310 6314 7892 9405
0430 1886 3468 4419 6324 8051 9416
0431 2055 3492 4464 6451 8148 9471
0547 2082 3506 4565 6480 8245 9498
0604 2387 3517 4667 6517 8288 9568
0623 2416 3526 4683 6728 8315 9634
0743 2562 3616 4989 6862 8503 9760
0847 2661 3676 5023 7064 8578 9802
1081 2681 3685 5234 7089 8773 9851
1126 2853 3693 5442 7274 8785
1325 3134 3876 5747 7376 9073
1462 3164 3887 5963 7664 9197
1504 3201 3979 5972 7733 9311
1613 3363 3983 5993 7805 9374

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 782245
2nd Prize Rs.7000/- 38395
3rd Prize Rs.3500/-
01168 15206 58405 60327 67282
70502 72799 73616 78064 82498
4th Prize Rs.200/-
1133 1279 2547 2724 3004 3613 3869
3965 4895 9865
5th Prize Rs.100/-
0022 2770 3228 4239 5134 6735 6953
7803 8871 9823
6th Prize Rs.50/-
0032 1594 2946 4396 6484 8025 9245
0165 1651 3025 5053 6548 8160 9318
0202 1674 3089 5119 6656 8274 9462
0279 1735 3408 5196 6662 8330 9547
0564 1829 3461 5274 6666 8355 9582
0617 1845 3493 5347 6739 8373 9614
0669 1876 3707 5383 7064 8374 9732
0707 1895 3781 5727 7184 8483 9817
0908 1921 3787 5872 7276 8542 9862
1217 2170 3929 6013 7338 8685 9948
1330 2639 3958 6089 7400 8848
1390 2723 3993 6216 7544 8903
1465 2740 4079 6293 7628 8973
1507 2891 4205 6335 7645 8988
1592 2914 4320 6420 7909 9093

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:13/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 461753
2nd Prize Rs.7000/- 17268
3rd Prize Rs.3500/-
03542 07924 26279 39334 43486
61786 69613 72306 77769 99128
4th Prize Rs.200/-
0072 0378 0875 2668 3163 3840 6085
7588 7992 8844
5th Prize Rs.100/-
0243 1515 2193 5686 6938 7746 8128
8216 8757 9456
6th Prize Rs.50/-
0006 1755 3338 5089 6347 7941 9029
0098 1828 3344 5150 6415 7975 9045
0164 2197 3356 5223 6553 8164 9216
0254 2243 3397 5295 6766 8207 9267
0283 2352 3597 5585 6784 8296 9386
0367 2362 3759 5593 6805 8365 9415
0881 2579 4210 5629 6830 8372 9679
1015 2659 4289 5968 7099 8405 9683
1027 2734 4456 6122 7448 8416 9750
1078 2770 4632 6171 7449 8465 9788
1189 2771 4710 6216 7575 8609
1426 2935 4888 6251 7596 8711
1485 3043 4938 6276 7653 8819
1584 3049 4988 6283 7756 8889
1709 3209 5009 6308 7912 8998

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 643879
2nd Prize Rs.7000/- 02463
3rd Prize Rs.3500/-
00931 05498 06750 20017 28784
32780 68521 72403 86548 87707
4th Prize Rs.200/-
0256 0761 2091 6025 6261 6965 7313
7870 9016 9404
5th Prize Rs.100/-
1441 1687 2067 2506 3360 6386 6690
8305 8362 9758
6th Prize Rs.50/-
0037 1293 2688 3800 4810 6498 8562
0039 1297 2692 3827 4812 6925 8826
0102 1307 2823 3929 5007 6944 8865
0220 1365 2864 3938 5285 6983 8959
0486 1543 2988 4008 5313 7026 9241
0558 1586 3134 4093 5342 7155 9436
0643 1656 3136 4237 5483 7278 9445
0830 1789 3172 4359 5561 7280 9866
0904 1799 3202 4422 5565 7389 9950
0990 2068 3241 4454 5773 7396 9982
0991 2137 3306 4463 5914 7687
0992 2170 3431 4558 6069 7738
1052 2221 3449 4565 6242 7919
1094 2459 3597 4690 6286 8186
1208 2553 3704 4796 6494 8218

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:13/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 618743
2nd Prize Rs.7000/- 10901
3rd Prize Rs.3500/-
27492 30601 48435 49175 58025
63186 64382 64416 67013 92596
4th Prize Rs.200/-
1451 2719 3307 3372 4037 4454 5751
5824 8458 9228
5th Prize Rs.100/-
0716 0874 1994 3135 3730 3759 4273
5296 5402 6281
6th Prize Rs.50/-
0029 1977 2794 4278 5323 7040 8281
0122 2026 2852 4303 5519 7193 8431
0235 2038 2886 4344 5712 7282 8819
0339 2106 2995 4435 5766 7370 8925
0466 2109 3170 4505 6135 7387 9069
0700 2179 3474 4608 6155 7627 9285
0913 2243 3489 4619 6223 7638 9321
1055 2290 3568 5014 6340 7679 9758
1265 2295 3584 5101 6405 7709 9787
1283 2320 3613 5115 6450 7715 9933
1430 2469 3895 5129 6524 7846
1502 2649 3987 5178 6774 7913
1574 2667 4028 5222 6888 7945
1742 2709 4121 5230 6910 7996
1931 2731 4189 5295 6987 8163

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 639803
2nd Prize Rs.7000/- 99923
3rd Prize Rs.3500/-
13036 14255 27173 30829 39937
40542 56719 67049 77346 80018
4th Prize Rs.200/-
0080 0462 1838 2756 3735 6091 6646
6904 7271 7413
5th Prize Rs.100/-
1124 1398 1426 1548 3824 4407 5788
6096 6910 9294
6th Prize Rs.50/-
0075 1974 3729 5451 6600 8346 9419
0166 1980 3949 5460 6954 8371 9441
0263 2101 4020 5493 7114 8436 9602
0710 2153 4025 5558 7115 8653 9617
0745 2411 4181 5645 7181 8678 9674
0758 2554 4190 5793 7811 8705 9712
0803 2995 4236 6020 7826 8755 9794
1004 3059 4397 6034 7866 8802 9899
1039 3321 4579 6041 7873 8814 9914
1126 3336 4637 6157 7956 8875 9973
1274 3350 4688 6159 8080 8986
1365 3440 4954 6234 8144 9016
1633 3452 5039 6325 8196 9248
1684 3622 5090 6329 8262 9290
1903 3710 5158 6581 8321 9398

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:13/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 252956
2nd Prize Rs.7000/- 45609
3rd Prize Rs.3500/-
06520 19320 19678 22003 44566
50595 56154 58018 68025 68095
4th Prize Rs.200/-
1540 2553 2972 3703 5666 7395 8534
9225 9564 9750
5th Prize Rs.100/-
0249 2198 3146 3218 4314 6242 6624
7696 8542 9594
6th Prize Rs.50/-
0007 2182 2925 4280 6160 7274 8864
0101 2269 2935 4538 6321 7425 8909
0317 2296 2989 4550 6359 8154 9163
0333 2314 3242 4592 6376 8168 9261
0467 2339 3288 4682 6593 8275 9403
0874 2416 3358 4840 6611 8304 9426
1057 2463 3455 4925 6616 8326 9613
1075 2464 3607 5119 6667 8422 9625
1145 2572 3627 5226 6723 8470 9810
1205 2649 3648 5312 6727 8543 9927
1286 2663 3728 5617 6764 8546
1446 2703 3900 5817 6924 8609
1499 2720 3976 5835 7061 8621
1857 2872 4049 5906 7134 8655
2005 2923 4165 5987 7154 8758

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 862699
2nd Prize Rs.7000/- 37671
3rd Prize Rs.3500/-
01777 07642 15346 19188 27017
30652 33123 64452 72880 77793
4th Prize Rs.200/-
0373 0495 3017 4063 5193 5755 5795
6580 8192 9882
5th Prize Rs.100/-
1368 1392 1959 2475 3652 4661 5820
6467 7720 9303
6th Prize Rs.50/-
0113 1143 3088 4279 5671 6902 8876
0119 1177 3103 4376 5676 6908 8966
0277 1332 3132 4418 5697 7095 9018
0302 1460 3331 4519 6024 7255 9137
0330 1597 3471 4568 6025 7316 9210
0334 1599 3620 4800 6039 7433 9274
0467 1828 3621 4852 6130 7453 9339
0492 2055 3648 4915 6305 7467 9535
0548 2064 3773 5158 6336 8140 9773
0570 2073 3877 5172 6414 8163 9945
0606 2219 3902 5239 6570 8167
0892 2394 3929 5283 6714 8254
1028 2441 4212 5495 6746 8316
1055 2505 4224 5539 6817 8549
1088 3013 4265 5569 6863 8852

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:13/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 952416
2nd Prize Rs.7000/- 39914
3rd Prize Rs.3500/-
17732 28204 28826 39428 41547
52944 63642 74719 85373 96255
4th Prize Rs.200/-
0784 1099 2411 4072 4791 5523 7855
8220 8342 9274
5th Prize Rs.100/-
0507 0714 2772 2937 4088 4253 5790
5973 7826 7949
6th Prize Rs.50/-
0282 2050 3344 5294 6772 7973 8939
0300 2118 3374 5314 6831 7994 9451
0381 2174 3446 5711 6952 8056 9464
0388 2230 3520 5720 7096 8091 9512
0490 2298 3599 5748 7147 8177 9573
0635 2331 3681 5828 7179 8183 9684
0718 2487 3697 5879 7224 8340 9725
0979 2568 3943 5984 7308 8444 9771
1221 2581 4136 6080 7480 8475 9957
1358 2736 4689 6173 7542 8545 9965
1536 2805 4734 6303 7710 8663
1545 2876 4763 6434 7810 8758
1819 2884 4808 6556 7850 8832
1917 2928 4875 6709 7856 8857
1966 3238 5001 6740 7957 8901

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 527240
2nd Prize Rs.7000/- 51549
3rd Prize Rs.3500/-
16402 27946 38584 49510 49748
51153 62376 73705 84284 95992
4th Prize Rs.200/-
3359 3965 4741 4937 5500 6965 7187
7955 9043 9775
5th Prize Rs.100/-
0180 2073 4162 4280 4327 4449 6347
7853 8509 8837
6th Prize Rs.50/-
0052 1497 3111 4380 6531 7871 9312
0091 1572 3178 4389 6575 7907 9330
0191 1592 3258 4403 6622 8186 9397
0314 1709 3324 4462 6736 8249 9444
0379 1759 3331 4802 6741 8672 9552
0573 1893 3383 5041 6744 8750 9567
0712 1923 3653 5060 6819 8784 9602
0829 1997 3781 5320 6829 8792 9707
1068 2284 3858 5660 6868 8847 9809
1099 2297 3928 5669 7225 8985 9898
1109 2360 4179 5872 7437 9024
1125 2479 4231 6058 7477 9037
1149 2544 4232 6378 7519 9047
1157 2748 4348 6462 7605 9179
1369 2820 4375 6508 7713 9249

## వారం - వర్జ్యం

14-8-2022 ఆదివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం

శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష

తదియ రా.12-40; పూర్వాభాద్ర రా.1-48

వర్జ్యం ఉ.8-47 ల 10-19

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**వృషభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**కన్య:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.

**వృశ్చికం:** వృధా కాలక్షేపం చేస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** అనుకున్న పనులు కొంత ఆలస్యంగా పూర్తవుతాయి. గృహ ప్రాప్తి.

**కుంభం:** కుటుంబ ఖర్చులు అధికం. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఓర్పుతో ఉండండి. నూతన గృహ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఆట

# ఆసియాకప్‌లో పాక్‌పై టీమిండియాదే విజయం

## ఆసీస్ మాజీ కెప్టెన్ రికీపాంటింగ్




**సిడ్నీ:** ఆసియాకప్‌లో భాగంగా దాయాదిదేశాలు భారత్, పాకిస్థాన్‌లు తమతొలిమ్యాచ్‌లోనే తలపడుతున్నాయి. ఇరుదేశాలమధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక సీరిస్‌లు కూడా కొన్నేళ్లుగా లేవు. ఐసిసి టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి. ఇరుదేశాల అభిమానులే కాకుండా యావత్‌క్రికెట్‌ప్రపంచం ఈ హై ఓల్టేజి మ్యాచ్‌కోసం ఎదురుచూస్తోంది. ఈ క్రేజ్‌ను ఐసిసితోపాటు బ్రాడ్‌కాస్టింగ్ ఛానెల్స్ సొమ్ముచేసుకుంటున్నాయి ఈక్రమంలోనే ప్రతి టోర్నీలో ఇరుజట్లు తలపడేలా షెడ్యూలు రూపొందిస్తున్నాయి. ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌కూడా ఫార్ములానే ఫాలో అయింది. ఆగస్టు 28న ఇరుజట్లమధ్య మ్యాచ్‌జరిగేటట్లు షెడ్యూల్‌చేసింది.

ఈక్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీపాంటింగ్ తన జోస్యంచెపుతూ పాక్‌పై భారత్‌గెలిచి తీరుతుందన్నాడు. మరో 15 నుంచి 20 ఏళ్లు గడచినాసరే భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గదు. క్రికెట్‌చరిత్రలో ఈ ఇరుజట్లు ఎప్పటికీ చిరకాల ప్రత్యర్థులుగానే ఉంటారని ఒక క్రికెట్ లవర్‌గా నేను చెప్పేది ఏంటంటే ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌లను చిరకాలప్రత్యర్థులుగానే చూసినప్పటికీఅది యాషెస్ లాంటి టెస్టుసిరీస్‌కు మాత్రమే పరిమితం అయింది. కానీ భారత్ పాక్‌లమధ్య ఉన్న ఆధిపత్య ధోరణి అలా ఉండదని, వన్డే, టెస్టు, టి20 ఇలా ఏదైనా చిరకాలప్రత్యర్థులు గానే ఉంటారని ఇరుదేశాల అభిమానులు ఎంతో ఉత్కంఠతతో వీక్షిస్తారన్నారు. ఆసియాకప్‌లో విజేత ఎవరన్నది చెప్పడం కష్టమే. అయితే ప్రపంచకప్‌వంటి మేజర్ టోర్నీలో పాకిస్థాన్‌పై భారత్ ఆధిపత్యం ఎక్కువ ఉంటే ఆసియాకప్‌లో మాత్రం ఇరుజట్లు పోటాపోటీగా ఉన్నాయి.

ఇప్పటివరకూ ఆసియాకప్‌లో 13సార్లు తలపడితే భారత్ ఏడుగెలిస్తే పాక్ ఐదు గెలిచింది. ఒకమ్యాచ్ ఫలితం రాలేదు. కానీ నా అంచనాప్రకారం టీమిండియాయే గెలుస్తుందని చెప్పాడు. 28వ తేదీమ్యాచ్‌కు టీమిండియా ఫేవరేట్‌గా ఉందని, మధ్యకాలంలో పాకిస్థాన్ మంచి ఆటను కనబరిచినప్పటికీ ఒత్తిడిలో చిత్తవుతుందేమోననిపిస్తోంది. ఆసియాకప్‌కు ఎంపికచేసిన భారత్‌జట్టు సమతుల్యంగా ఉందని, ఈ క్యాలెండర్ ఇయర్‌లో హెవీ రొటేషన్‌లోనూ భారత్ 21మ్యాచ్‌ల్లో 17 మ్యాచ్‌లు గెలిచింది. కెప్టెన్లు మారినా, టీమిండియా సక్సెస్ ఎక్కడా ఆగలేదని, బుమ్రాలాంటి ప్రపంచక్లాస్ బౌలర్ దూరంఅయినా బౌలింగ్‌టీమ్‌పటిష్టంగా ఉందని, రానున్న టి20 ప్రపంచకప్‌దృష్టిలో పెట్టుకునిచూస్తే ఆసియాకప్ టీమిండియాకు మంచి ప్రాక్టీస్‌గా ఉపకరిస్తుందని పాంటింగ్ వెల్లడించాడు.




## ఒకరోజు ముందే ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్

**జెనీవా:** ప్రతిష్టాత్మకమైన ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ఒకరోజు ముందుగానే అభిమానులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా సాకర్ అభిమానులు ఎదురుచూసే ఈ టోర్నీని ఈ ఏడాది నవంబరు 21కి బదులు 20వ తేదీనే ప్రారంభిస్తున్నట్లు ఫిఫా ప్రకటించింది. తొలిరోజు ఆదివారం సాయంత్రం ఆతిథ్య ఖతార్ తొలిమ్యాచ్ ఆడేటట్లు నిర్ణయించారు. ఆరోజే ఈక్వెడార్ జట్టుతో తలపడుతుంది. దీనితో టోర్నీ సాగే రోజులు 28 నుంచి 29కి పెరిగింది. ఫిఫాఅధ్యక్షుడు జియాని ఇన్‌ఫాంటినోతోపాటు ఆరు ఖండాంతర సాకర్ సమాఖ్యల అధ్యక్షులతో కూడిన కమిటీ ఈ అనూహ్యనిర్ణయాన్ని తీసుకుంది. ఈ మార్పువల్ల తలెత్తే సమస్యలను ఓ క్రమపద్ధతిలో పరిష్కరిస్తామని ఫిఫా తెలిపింది. తొలిరోజు ఆరంభ వేడుకల తర్వాత ఖతార్‌మ్యాచ్‌ప్రారంభం అవుతుందని, ముందుగా ప్రకటించిన డ్రాప్రకారం ఈమ్యాచ్ 21న ప్రారంభం కావాలి అయితే 20వ తేదీనే ప్రారంభిస్తారు. తొలిమ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో సెనెగల్, రెండో మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో ఇరాన్ తలపడాల్సింది. ఖతార్ ఈక్వెడార్‌మధ్య మూడోమ్యాచ్‌కు ముందే ఆరంభ వేడుకలు నిర్వహించాలనిభావించారు. ఇపుడు ఒకరోజుముందే ఖతార్‌మ్యాచ్‌జరుగుతుంది. సోమవారం నెదర్లాండ్స్, సెనెగల్, ఇంగ్లాండ్ ఇరాన్ మ్యాచ్‌లుంటాయి. ఈమార్పుతో స్పాన్సర్లకు ఇబ్బందులుంటాయని మాజీ ఎగ్జిక్యూటివ్ టికార్డో ఫోర్ట్ తెలిపాడు. టికెట్లు, హోటళ్లు బుక్‌చేసారని అన్ని ఏర్పాట్లుచేసుకున్న తర్వాత మార్చడం అంటే ఎంతో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నాడు. అయితేమొదటిమ్యాచ్ ఆతిథ్య జట్టుతోనే ఉండాలన్న సాంప్రదాయం కొనసాగించేందుకే ఫిఫా ఈ ఏర్పాట్లుచేసిందని ఆయన తెలిపాడు.

## ద్రవిడ్‌కు రెస్ట్, కోచ్‌గా లక్ష్మణ్



**ముంబై:** మూడు వన్డేలకోసం జింబాబ్వే పర్యటనకువెళుతున్న భారత జట్టు కెప్టెన్‌ను మార్చిన 24 గంటల్లోనే కోచ్‌ను కూడామార్చారు. రెగ్యులర్ హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కు విశ్రాంతినిస్తూ ఎన్‌సిఎ చీఫ్ వివిఎస్ లక్ష్మణ్‌కు మరోసారి తాత్కాలిక కోచ్ బాధ్యతలు ఇచ్చారు. జింబాబ్వేతో ఈనెల 18,20,22 తేదీల్లో మూడు వన్డేసిరీస్ ఆడుతున్న భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తాడని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించాడు. ప్రధానకోచ్ ద్రవిడ్‌కు విశ్రాంతి ఏమీ తీసుకోట్లేదు. నెలాఖరులో మొదలయ్యే ఆసియాకప్‌కోసం ఆతడు జట్టుతోకలిసి 23నే యుఎఇకి చేరుకోవాలి. దీనితో జింబాబ్వే పర్యటనకువెళ్లనున్న మరో జట్టుకు లక్ష్మణ్ కోచ్‌గా ఉంటాడని ఆసియా కప్‌జట్టులో ఉన్న ఆటగాళ్లలో కెఎల్‌రాహుల్, దీపక్‌హుడామాత్రమే జింబాబ్వేకు వెళతారని అన్నాడు. వారిద్దరిపర్యటనముగిసాక నేరుగా అక్కడినుంచి యుఎఇకి చేరుకుంటారని షా చెప్పాడు. లక్ష్మణ్ ఇంతకుముందు ఐర్లాండ్ టి20 సిరీస్ ఆడిన జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. గాయం కరోనా కారణంగా అంతర్జాతీయ సిరీస్‌లకు దూరంగా ఉన్న టీమిండియా వైస్‌కెప్టెన్ కెఎల్‌రాహుల్‌పూర్తిగాకోలుకొని ఫిట్‌నెస్‌టెస్ట్‌పాస్ అయ్యాడు. ఆతడిని జింబాబ్వేపర్యటనకు ఎంపికచేసి సారథ్యబాధ్యతలు అప్పగించారు. ముందుగా శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌గాప్రకటించినప్పటికీ రాహుల్ అందుబాటులోకి రావడంతో కెప్టెన్‌గా వెల్లడించారు.రాహుల్ డిప్యూటీగా ధావన్‌పేరు చెప్పారు. ఐపిఎల్ 2022 తర్వాత గాయాలు, ఆపరేషన్; ఫిట్‌నెస్; కరోనా తదితరకారణాలతో వరుసగా టీమిండియా ఆడిన పలుసిరీస్‌లకు రాహుల్‌దూరం అయ్యాడు. ఆసియాకప్ ఆడటం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశ్యంతో ఆతడిని జింబాబ్వే పర్యటనకు ఎంపికచేసారు. కావాల్సిన రిథమ్ అందుకోవాలని, మ్యాచ్ ప్రాక్టీస్ లభిస్తుందనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జైషా చెప్పాడు.

## ప్రపంచ ఛాంపియన్ టోర్నీకి సింధు దూరం



**న్యూఢిల్లీ:** బర్మింగ్‌హామ్ కామన్వెల్త్‌బ్యాడ్మింటన్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించిన తెలుగుతేజం పివి సింధు ప్రపంచ ఛాంపియన్ షిప్‌నకు దూరం అయింది. గాయం కారణంగా ఆమె వైదొలిగినట్లు పలు నివేదికలు వచ్చాయి. చీలమండ గాయంతో బాధపడుతున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వర్గాలు తెలిపాయి. కామన్వెల్త్‌గేమ్స్ సింగిల్స్ ఫైనల్‌లోనూ సింధు గాయంతోనే ఆడినట్లు పేర్కొన్నాయి. ఆగస్టు 21నుంచి వరల్డ్‌ఛాంపియన్‌షిప్ ప్రారంభం అవుతోంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పివిసింధుకు మంచి రికార్డు ఉంది. 2019 సీజన్‌లో స్వర్ణంతోపాటు అంతకుముందు రెండు కాంస్యపతకాలను సాధించింది. వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఈసారి జపాన్‌రాజధాని టోక్యో ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

## భారతజట్టు బ్యాటింగ్‌కోచ్‌గా హృషికేష్



**న్యూఢిల్లీ:** మూడు వన్డేల సిరీస్‌కోసం జింబాబ్వేలో పర్యటించే భారత జట్టుకు బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ దూరం అయ్యాడు. దీంతో ఆతడిస్థానంలో భారత్ అండర్19 కోచ్ హృషికేష్ కనిత్కర్‌ను తాత్కాలిక కోచ్‌గా పంపిస్తున్నారు. గత ఏడాది కనిత్కర్ నేతృత్వంలోని అండర్19 ప్రపంచకప్‌ను భారత్ గెలిచిన సంగతి తెలిసిందే. హృషీకేష్‌కు భారత సీనియర్‌జట్టుతో ఇదే తొలి ప్రయాణం టీమిండియా మాజీ ఆటగాడు వివిఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వెళుతున్నాడు. బౌలింగ్‌కోచ్ పరాస్ మాంబ్రే కూడా దూరం అవుతున్నాడు. ఈ ముగ్గురూ తిరిగి ఆసియాకప్‌కు భారత జట్టుతో చేరనున్నారు. బిసిసిఐ సీనియర్ అధికారి మాట్లాడుతూ కనిత్కర్ భారత్ అండర్19జట్టును శక్తివంతంగా నడిపించాడని, ఆతడిని జింబాబ్వే పర్యటనలో బ్యాటింగ్‌కోచ్‌గా ఎంపికచేసామని, ఎన్‌సిఎ అకాడమీలో కనిత్కర్‌తోకలిసి చాలామంది పనిచేసారన్నాడు. ఆగస్టు 18న మొదలవుతున్న ఈసిరీస్‌కు కెఎల్‌రాహుల్ సారధిగా వ్యవహరిస్తాడు.

## వాణిజ్యం

## లోన్ రికవరీ ఏజెంట్లకు ఆర్‌బిఐ హెచ్చరిక

**ముంబై, ఆగస్టు 14:** కేసులైనా, అరెస్టులైనా డోంట్ కేర్..వారి ఆగడాలు లేదు. పోలీసులు ఎంతకఠినంగా వ్యవహరించినా తీరుమార్చుకోవడం లేదు. వేధింపులు, దాడులకు పాల్పడుతూ బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. చచ్చిపోయినా సరే డబ్బు మాత్రం కట్టాల్సిందేనంటూ యమకింకరుల కంటే దారుణంగా ప్రవర్తిస్తుంటారు. సామాన్యులే కాదు, అమాత్యులను కూడా లోన్ రికవరీ ఏజెంట్లు ప్రవర్తిస్తుంటారు. వారెంత కరుడుగట్టిన రాక్షసులో అర్థమవుతోంది. మినిస్టర్లకే ధమ్కీ ఇస్తుంటే, ఇక సామాన్యులో లెక్కనా. మధ్య తరగతి జీవి పరువు మీద కొట్టి, వేలల్లో ఇచ్చి లక్షల్లో గుంజుడు వీరి పద్ధతి. అయితే ఇలాంటి వారికి కొంతలో కొంత చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తోంది దేశంలోని అతి పెద్ద ప్రభుత్వ బ్యాంకు అయిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా. అన్ని బ్యాంకులను లోన్ రికవరీ ఏజెంట్లతో తమ ప్రవర్తనను మెరుగుపరచుకోవాలనికోరింది. బ్యాంకు రుణాలు తీసుకునే ఖాతాదారుల వ్యక్తిగత డేటాతో బెదిరించడం, వేధించడం, దుర్వినియోగం చేయడం వంటి సమఘటనలను నిరోధించేందు కు ప్రయత్నం చేసింది ఆర్‌బిఐ. ఈ మేరకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆర్‌బిఐ కొత్త సర్క్యులర్‌ను కూడా జారీచేసింది. ప్రజలను వేధించకండి, రుణం తీసుకున్న వారి బంధువులు, పరిచయస్తులను వేధించే సంఘటనలను కూడా ఆపండని ఏజెంట్లకు ఆర్‌బిఐ ఆదేశించింది. ఈ సర్క్యులర్ అన్ని వాణిజ్య బ్యాంకులు,అన్ని బ్యాంకేతర ఆర్థిక కంపెనీలు, ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీలు, ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌లు, అన్ని ప్రాథమిక పట్టణ సహకార సంస్థల కోసం అని ఆర్‌బిఐ ప్రత్యేకంగా గుర్తు చేసింది. అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులకు కూడా ఇది వర్తిస్తుంది. బ్యాంకులు, ఇతర సంస్థలు సోషల్ మీడియాలో పరువు తీయడం, అభ్యంతరకరమైన సందేశాలు పంపే సంఘటనలను కూడా ఆపాలని ఆర్‌బిఐ ఆదేశించింది. గత కొద్ది నెలలుగా లోన్ యాప్‌ల కేసుల్లో రికవరీ ఏజెంట్లు ఏకపక్షంగా వ్యవహరించిన తీరుపై ఆర్‌బిఐ స్పందించింది. నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటలకు ముందు, సాయంత్రం 7 గంటల తర్వాత రికవరీ కోసం కస్టమర్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా కాల్ చేయవద్దని, ఎంటిటీలు రికవరీ ఏజెంట్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది ఆర్‌బిఐ. ఆర్‌బిఐ సర్క్యులర్ ప్రకారం, బ్యాంకులు లేదా సంస్థలు, వారి ఏజెంట్లు సాధారణ ప్రజల నుంచి ఎలాంటి బెదిరింపులు లేదా వేధింపులకు దిగవద్దని ఆదేశించింది. వారి రుణాలను రికవరీ చేసే ప్రయత్నాలలో ఏ వ్యక్తికి వ్యతిరేకంగా మాట్లాడడం కానీ లేదా శారీరక, మానసిక దాడులకు ప్రయత్నించవద్దని సూచించింది.


## భారత్‌లోనే మహిళా పైలట్లు ఎక్కువ !

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ప్రపంచంలోని అగ్రదేశాలతో పోలిస్తే మన దేశంలో మహిళా పైలట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. సంఖ్యాపరంగానే కాదు, పనితీరు, ప్రతిభ విషయంలోనూ ఇతర దేశాలకు స్ఫూర్తి ఇస్తున్నారు. వైమానికరంగంలోకి నివేదిక భాసిన్ పైలట్‌గా అడుగు పెట్టినప్పుడు ఆమె ప్రయాణం అంత సజావుగా సాగలేదు. అడుగడుగునా అహంకార పూరిత అనుమానాలు ఎదురయ్యాయి. అయితే అవేమీ తన ప్రయాణానికి అడ్డుకాలేకపోయాయి. మహిళలు విమానం నడపడం ఏమిటి అనే అకారణ భయం, ఆందోళన ప్రయాణికులలో కనిపించేంది. అయితే ఇప్పుడు ఆ దృశ్యం పూర్తిగా మారిపోయింది. 'వైమానిక రంగంలో మహిళలు' అనే అంశం ముందుకు వచ్చినప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు మన దేశంవైపే చూస్తున్నాయి. మన దేశంలోని స్ఫూర్తిదాయకమైన మహిళా పైలట్‌ల గురించి ప్రస్తావిస్తున్నాయి. 'ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఉమెన్ ఎయిర్‌లైన్స్ పైలట్' గణాంకాల ప్రకారం ప్రపంచంలోని ఎన్నో దేశాలతో పోలిస్తే మన దేశంలో మహిళా పైలట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. యుఎస్‌లో 5.5శాతం, యూకేలో 4.7శాతం, ఇండియాలో 12.4శాతంగా మహిళా పైలట్లు ఉన్నారు. 1948లో ఏర్పాటైన యూత్ ప్రొగ్రామ్ నేషనల్ క్యాడెట్స్ కాప్స్ ఎయిర్ వింగ్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను నడపడంలో శిక్షణ ఇచ్చేది. మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపించేవారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, హోం మోటార్ లాంటి సంస్థలు శిక్షణ తీసుకునే వారికి ఆర్థిక సహాయం చేసేవి. ఇండిగో లాంటి విమాన సంస్థలు మహిళా పైలట్‌లకు సంబంధించిన సదుపాయాలు, సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయి. ప్రత్యేక సందర్భాలలో వెసులుబాటు ఇస్తున్నాయి. పికప్, డ్రాప్ కోసం గార్డ్‌తో కూడిన వాహన సౌకర్యం కలిగిస్తున్నాయి.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఆగస్టు 13:** దేశంలో మహిళలు పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు, పండుగ సీజన్‌లో అయితే ఇక ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బంగారం షాపులు కస్టమర్లతో కిటకిటలాడుతుంటాయి. ఇక తాజాగా ఆగస్టు 13 శనివారం దేశంలో బంగారం ధరలు పెరిగిపోయాయి. 10 గ్రాముల బంగారం ధరపై రూ.440 వరకు పెరిగింది. ఇక వెండి ధరలు మాత్రం స్వల్పంగా దిగివచ్చాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా కొనసాగుతోంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.48,900గా ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.53,340గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.47,750గా ఉంది. 24 క్యారెట్ల ధర రూ.52,090గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47,900గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,240గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,090గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,800గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 51,150 వద్ద కొనసాగుతోంది. ఒకవైపు బంగారం పెరిగితే, మరోవైపు వెండి ధర తగ్గుముఖం పట్టింది. కిలో వెండిపై స్వల్పంగా అంటే రూ.400 వరకు తగ్గింది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.64,400 ఉండగా, విజయవాడ, విశాఖపట్నంలో ఇదే ధర కొనసాగుతోంది. ఇక చెన్నైలో కిలో వెండి ధర రూ.64,400గా ఉండగా, ముంబైలో రూ.58,500 ఉంది. ఢిల్లీ, కోల్‌కతాలో ఇదే ధర కొనసాగుతోంది. బెంగళూరులో కిలో వెండి రూ.64,400గా ఉండగా, కేరళలో కూడా ఇదే ధర ఉంది.




## ఇంటి అద్దెకు జిఎస్‌టిపై కేంద్రం క్లారిటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఇల్లు అద్దెకి తీసుకునేవారు ఇకపై రూమ్ రెంట్‌తో పాటు 18 శాతం గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ జిఎస్‌టి చెల్లించాలనే ప్రచారం వాస్తవం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నివాస గృహాల అద్దెపై ఎలాంటి టాక్స్ లేదని పేర్కొంది. దీనిపై మీడియాలో వస్తున్న వ్యాఖ్యలు నిజం కావని వెల్లడించింది. కేంద్రం తాజాగా విడుదల చేసిన ప్రకటన ప్రకారం రూమ్‌ను రెంటుకు తీసుకొని నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ జిఎస్‌టి చెల్లించాల్సిన అవసరం లేదు. జిఎస్‌టి నమోదిత వ్యక్తులు కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్రం వివరణ ఇచ్చింది. వ్యక్తిగత అవసరాల నిమిత్తం అద్దెకు ఉండే వారెవరూ జిఎస్‌టి పరిధిలోకి రారని తెలిపింది. వ్యాపారులు, ఏదైనా సంస్థలో భాగస్వాములుగా ఉన్న వారు కుటుంబ అవసరాల కోసం ఇళ్లు అద్దెకు తీసుకుంటే, వారు ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదు. జిఎస్‌టిలో రిజిస్టర్ అయిన వ్యక్తులు వాణిజ్య అవసరాల కోసం ఏదైనా ప్రాపర్టీని అద్దెకు తీసుకున్న సందర్భంలో మాత్రమే పన్ను చెల్లించాల్సి ఉంటుందని, ఆస్తి యజమానిపై జిఎస్‌టి చెల్లించాల్సిన బాధ్యత లేదని కేంద్రం స్పష్టం చేసింది. రూమ్ రెంట్‌పై 18శాతం జిఎస్‌టి విధించారంటూ మీడియాలో వస్తున్న ప్రచారానికి తాజా నోటిఫికేషన్ చెక్ పెట్టింది.

## చిన్న కార్లకు తగ్గుతున్న డిమాండ్

**ముంబై, ఆగస్టు 13:** సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) విడుదల చేసిన జులై వాహన విక్రయాల డేటా ప్రకారం భారతదేశంలో ఎస్‌యువిలు లేదా యుటిలిటీ వాహనాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. భారతదేశంలోని అన్ని ప్రధాన ఆటోమేకర్‌లకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఏజెన్సీ, గత నెలలో భారతదేశంలో విక్రయించిన ప్రతి రెండు కార్లలో దాదాపు ఒకటి ఎస్‌యువి అని, దాదాపు 47శాతం మార్కెట్ వాటాను కలిగి ఉందని తెలిపింది. జులైలో భారతదేశంలో దాదాపు 2.94 లక్షల ప్యాసింజర్ ఫోర్ వీలర్లు విక్రయించబడ్డాయి. వాటిలో 1.37 లక్షల ఎస్‌యువిలు మాత్ర మే ఉన్నాయి. మారుతీసుజుకి, హుండాయ్, టాటా మోటార్స్, మహీంద్రా వంటి ప్రధాన కార్ల తయారీదారులు యుటిలిటీ వెహికల్ సెగ్మెంట్ వైపు తమ దృష్టిని వేగంగా పెంచు తున్నారు. ఇటీవల కాలంలో అన్ని కార్ల తయారీదారులు ఎస్‌యువి సెగ్మెంట్‌లో అనేక ఒత్త మోడల్‌లను విడుదల చేయడం లేదా భారతీయ మార్కెట్ కోసం ఉత్పత్తి చేయడంతో ఎదగాలనేదే తమ కోరికని వ్యక్తం చేశారు. చిన్న సియామ్ భాగస్వామ్యం చేసిన జులై విక్రయాల డేటా కూడా భారతదేశంలో హ్యాచ్‌బ్యాక్ మార్కెట్ వాటాను తగ్గించడాన్ని సూచిస్తుంది. ఒకప్పుడు నాలుగు చక్రాల వాహనాల పరిశ్రమకు వెన్నెముకగా ఉన్న ఈ విభాగం ఇప్పుడు 40 శాతానికి దిగజారింది. హ్యాచ్‌బ్యాక్‌లు భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ యొక్క ప్రధాన విభాగాన్ని ఏర్పరచాయి. గత ఆర్థిక సంవత్సరంలో చిన్న కార్ల విక్రయాలు ఐదు శాతం పడిపోయాయి. 2018-19తో పోలిస్తే మారుతిసుజుకీ హ్యాచ్‌బ్యాక్ అమ్మకాలు 29శాతం క్షీణతను నమోదు చేశాయి. హ్యాచ్‌బ్యాక్‌ల అమ్మకాల తగ్గుదల మారుతి సుజుకీ యొక్క పెద్ద ఎస్‌యువి పోర్ట్‌ఫోలియోకు పుష్‌ఇచ్చింది. మరోవైపు ఎస్‌యువి రంగం వృద్ధిని కొనసాగిస్తోందని మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ చైర్మన్ ఆర్‌సి భార్గవ తెలిపారు. ఈ సెగ్మెంట్‌లో ప్రభావవంతంగా పోటీపడేందుకు మా వద్ద తగినంత మోడల్‌లు లేవు. అయితే ఇప్పుడు పునర్నించిన బ్రెజ్జా, గ్రాండ్ విటారా గ్లోబల్ లాంచ్‌తో పరిస్థితి మెరుగ్గా మారింది. భారతదేశంలో హ్యాచ్‌బ్యాక్‌లకు ఇప్పటికీ డిమాండ్ ఉంది.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
| --- | --- | --- |
| ఫామ్‌గేట్ | (Farmgate) | 117 |
| డ్రెస్డ్ | (Dressed) | 139 |
| విత్ స్కిన్ | (with skin) | 202 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 229 |

## సెమీకండక్టర్ రాకతో మార్కెట్లోకి మరిన్ని మొబైల్ చిప్స్

**ముంబై, ఆగస్టు 13:** ఆటోమొబైల్ పరిశ్రమలను వేధిస్తున్న సెమీకండక్టర్ కొరత తగ్గడంతో ఆటోమొబైల్ కంపెనీలు రానున్న నెలల్లో రికార్డు స్థాయిలో కొత్త ఉత్పత్తుల లాంచ్‌లకు సిద్ధమవుతున్నాయి. చిప్‌ల సరఫరా గొలుసు సమస్యల కారణంగా కొంతకాలంగా ఆటోమేకర్ కంపెనీలు తమ ఉత్పత్తులను చాలా వరకు తగ్గించాయి.కరోనా మహమ్మారికాలంలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌లు, కార్లు మొదలగు రంగాలకు సెమీకండక్టర్ అతి ముఖ్యమైన అంశం. ఆటో పరిశ్రమలో కొత్త మోడళ్లను సాధారణంగా 38 నుంచి 46 నెలల ముందుగానే ప్లాన్ చేస్తారు. కొవిడ్ లాక్‌డౌన్ వలన కొత్త మోడళ్ల అభివృద్ధిపై కొంత మేరకు ప్రభావం చూపింది. కానీ ఆటో తయారీ కంపెనీలు వేగవంతమైన ప్రాతిపదికన అభివృద్ధి పనులను పునఃప్రారంభించాయి. ఇది బహుశా ప్రస్తుత సంవత్సరంలో లాంచ్‌ల సంఖ్యను వివరిస్తుంది అని మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశాంక్ శ్రీవాస్తవ అన్నారు. రానున్నది పండుగల సీజన్ కావడంతో అమ్మకాలలో వృద్ధి కనబడుతుందని, చాలా మంది తయారీదారులు కొత్త లాంచ్‌లతో ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంచ్ పండుగ సీజన్‌లో విద్యుత్ వాహానాల లాంచ్‌లపై పెద్ద ఎత్తున దృష్టిపెట్టింది. అదేవిధంగా క్యూవన్, ఎఫ్‌వై23లో 1.3 లక్షలకుపైగా వాహానాల రికార్డు విక్రయాలను చూసిన టాటా మోటార్స్, పండుగ సీజన్‌లో కూడా మరిన్ని విక్రయాలను నమోదు చేయాలని చూస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14